# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 05-03-2024 | సంపుటి: 16 సంచిక: 349 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## మేడిగడ్డపై హైకోర్టు విచారణ

**జ్యుడిషయల్ విచారణ కోరిన ప్రభుత్వం**



హైదరాబాద్,మార్చి4:మేడిగడ్డ బ్యారేజ్ వ్యవహారంపై హైకోర్ట్ లో సోమవారం విచారణ జరిగింది. మేడిగడ్డ బ్యారేజ్ కుంగడంపై ప్రభుత్వం జుడిషియల్ విచారణ కోరిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు లేదా హైకోర్టు రిటైర్

మిగతా 2లో..

## క్యాన్సర్ బారిన పడ్డ ఇస్రో చైర్మన్

**స్వయంగా వెల్లడించిన సోమానాథ్**



బెంగలూరు,మార్చి4: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ చీఫ్ సోమనాథ్ క్యాన్సర్ బారినపడ్డారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా వెల్లడించారు. సూర్యుడిని అధ్యయనం చేసేందుకు రూపొందించిన 'ఆదిత్య ఎల్ 1

మిగతా 2లో..


Government of India

మోడీ సర్కార్‌కి గ్యారెంటీ

అంటే ఉగ్రవాదం నిర్మూలనకు హామీ



హమారా సంకల్ప్ వికసిత భారత్

మరింత సమాచారం కోసం స్కాన్ చేయండి

రక్షక దళాల కోసం ఆధునిక ఆయుధాలు, శక్తివంతమైన మౌలిక సదుపాయాల కల్పన

cbc 22201/13/0328/2324


**లంచ కేసులపై సుప్రీంకోర్టు చారిత్రక తీర్పు ఇచ్చింది. ఇలాంటి కేసుల్లో ఎంపీ, ఎమ్మెల్యేల లాంటి ప్రజాప్రతినిధులకు మినహాయింపులేదని స్పష్టం చేసింది.పార్లమెంట్, అసెంబ్లీ సమావేశాల్లో ప్రశ్నలు అడిగేందుకు, మాట్లాడేందుకు , ఓట్లు వేసేందుకు లంచం తీసుకుంటే అలాంటి ప్రజాప్రతినిధులకు ఆ కేసు నుంచి రక్షణ కల్పించలేమని తేల్చిచెప్పింది. పార్లమెంట్ , అసెంబ్లీల్లో సభ్యులు అవినీతి చేస్తే ఆ ప్రజాప్రతినిధులను విచారణ చేయడంపై ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం కీలక తీర్పు ఇచ్చింది. అదే సమయంలో ఈ వ్యవహారంపై 1998లో ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు ధర్మాసనం కొట్టేసింది.**

## లంచాలు తీసుకోవడం నేరమే

**లంచం కేసుల్లో ఎంపిలు, ఎమ్మెల్యేలకు షాక్**

ఎవరు అవినీతికి పాల్పడ్డా విచారణకు అర్హులే

వారికి ఎలాంటి మినహాయింపు లేదు

సంచలన తీర్పు వెలువరించిన సుప్రీం ధర్మాసనం

వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెరుగుతుందన్న మోడీ

ఎక్స్ వేదికగా తీర్పును స్వాగతించిన ప్రధాని



న్యూఢిల్లీ,మార్చి4: సుప్రీంకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. లంచం కేసుల్లో ఎంపీ, ఎమ్మెల్యేలకు రాజ్యాంగ రక్షణ, మినహాయింపు లేదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం ఏకగ్రీవంగా తీర్పు ఇచ్చింది. పార్లమెంటు, శాసనసభల్లో ఎవరైనా సభ్యులు అవినీతికి పాల్పడితే వారిని విచారించే విషయంపై భారత సర్వోన్నత న్యాయస్థానం

మిగతా 12లో..



# సహకారం అందిస్తాం

**తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం**

### అన్నివిధాలా సహకారం అందిస్తాం

వికసిత్ భారత్‌కు మీమద్దతు కావాలి

అభివృద్ధిలో మీ భాగస్వామ్యం ఎంతో ముఖ్యం

కాళేశ్వరం అవినీతిలో విచారణపై అనుమానాలు

ఆదిలాబాద్ విజయసంకల్ప సభలో ప్రధాని మోడీ

ఆదిలాబాద్ కేంద్రంగా 6వేల కోట్ల పనులకు శ్రీకారం

విద్యుత్, రైల్వే ప్రాజెక్ట్ పనులు ప్రారంభించిన ప్రధాని మోడీ

తెలంగాణకు పెద్దన్నలా సహకరించాలన్న సిఎం రేవంత్

రాష్ట్రాభివృద్ధిలో రాజీలేదు.. ఘర్షణాత్మక వైఖరి సరికాదు

కేంద్రంతో సయోధ్యనే కోరుకుంటున్నాం

ఆదిలాబాద్ సభలో సిఎం రేవంత్ రెడ్డి

ఆదిలాబాద్ పర్యటనలో ప్రధానికి ఘన స్వాగతం





ఆదిలాబాద్,మార్చి4: కేంద్రంలోని భాజపా ప్రభుత్వం దేశాభివృద్ధికి కృషి చేస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ఆదిలాబాద్‌లో రూ.7వేల కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులను ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. రామగుండం ఎన్టీపీసీలో 800 మెగావాట్ల విద్యుత్ కేంద్రాన్ని జాతికి అంకితం చేశారు. దీంతో పాటు రైల్వే అభివృద్ధి పనులను ప్రారంభించారు. దేశంలోని అనేక రాష్ట్రాలు అభివృద్ధిలో దూసు కెళ్తున్నాయి. తెలంగాణ ఏర్పడి పదేళ్లు అయింది. ఈ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సహకరిస్తుందని అన్నారు. పేదలు, దళితులు, ఆదివాసీల అభివృద్ధికి కృషి చేస్తుంది. గత పదేళ్లలో పేదరికం నుంచి 25 కోట్ల మంది బయటపడ్డారని మోదీ అన్నారు. ఆదిలాబాద్‌లో వర్చువల్ విధానంలో రూ.6 వేల కోట్ల ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన ఆయన.. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. 'రాష్ట్రాభివృద్ధికి సీఎం రేవంత్‌కు సంపూర్ణంగా సహకరిస్తాం. తెలంగాణలో గడిచిన పదేళ్లలో రూ.56 వేల కోట్లకుపైగా పనులు ప్రారంభించాం. అభివృద్ధిలో కొత్త అధ్యయనాన్ని లిఖించాం అని అన్నారు. అంబారీ - ఆదిలాబాద్ - పింపాలకుట్టీ రైల్వే విద్యుద్దీకరణను జాతికి అంకితం చేశారు. మంచిర్యాల జిల్లా రామగుండం లోని ఎన్టీపీసీ రెండో థర్మల్ పవర్ యూనిట్‌ని ప్రారంభించారు. దేశంలో నేడు జరుగుతున్న అభివృద్ధికి ఆదిలాబాద్ ఓ దాహరణగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభివర్ణించారు. రామగుండం ఎన్టీపీసీ స్టేజ్ వన్ పవర్ ప్లాంట్‌ను

మిగతా 2లో..

## మెట్రో రెండో దశకు ముహూర్తం ఖరారు

**ఎంజీబీఎస్ నుంచి ఫలక్‌నుమా వరకు 5.5.కిలోమీటర్ల మెట్రో**

**8న శంకుస్థాపన చేయనున్న సీఎం రేవంత్**

హైదరాబాద్,మార్చి4: మెట్రో రైలు రెండో దశ నిర్మాణానికి ముహూర్తం ఖరారైంది. ఈ నెల 8న పాతబస్తీలో రెండో దశకు

మిగతా 12లో..

## ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**11న భద్రాద్రిలో ఇందిరమ్మ ఇళ్ల పథకం సిఎం రేవంత్ చేతుల మీదుగా ప్రారంభం**

ఖమ్మం,మార్చి4: పేదవాడికి తోడు నీడగా ఉండాలనేదే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని అన్నారు. త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సీఎం రేవంత్‌రెడ్డి

మిగతా 12లో..



### సక్రమ మార్గంలో పెట్టే బాధ్యత

# టీచర్లదే

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి

సమాజం గౌరవించేలా చేయండి

గంజాయిలాంటి మత్తుపదార్థాలకు దూరంచేయండి

ఉద్యోగాలకోసం కాదు.. సమాజం కోసం పనిచేయండి

**పనిచేస్తున్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి**

**నేనుకూడా ప్రభుత్వ స్కూల్‌నుంచే వచ్చాను**

**ఎల్బీ స్టేడియంలో టీచర్లకు ఉద్యోగ నియామక పత్రాలు**

**నియామక పత్రాలను అందచేసిన సిఎం రేవంత్ రెడ్డి**

హైదరాబాద్,మార్చి4: విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దే క్రమంలో టీచర్లు వారికి మంచి సుగుణాలు అలవడేలా తీర్చిదిద్దాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. గురుకుల టీచర్లుగా నియామకాలు అందుకున్న వారు తమ ఉద్యోగం కోసం అని కాకుండా సామాజిక బాధ్యతగా పౌరులను తీర్చిదిద్దే పని చేపట్టాలన్నారు. తెలంగాణ తులసివనంలో ఒక్క గంజాయివనం కూడా ఉండరాదని కఠినంగా నిర్ణయించామని, విద్యార్థులు గంజాయి మత్తులకు అలవాటు పడకుండా

మిగతా స్టేట్ రౌండప్ లో

## వేగంగా వచ్చి చెట్టును ఢీకొన్న కారు

**ముగ్గురు చిన్నారులతో పాటు ఐదుగురు మృతి**

వనపర్తి,మార్చి4: రోడ్డు ప్రమాదాలు ఎన్నో కుటుంబాలను శోకసంద్రంలో ముంచుతున్నాయి. ప్రమాదాల్లో అభం శుభం తెలియని చిన్నారులు కూడా

మిగతా 12లో..



## భువనగిరి అడిషనల్ కలెక్టర్‌పై వేటు

భువనగిరి,మార్చి4: యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) భాస్కరరావుపై సస్పెన్షన్ వేటు పడింది. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో ఆయనను సస్పెండ్ చేస్తూ తెలంగాణ రెవెన్యూ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. భువనగిరి పార్లమెంట్ పరిధిలోని నల్గొండ, జనగామ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో నాలుగేళ్ల నుంచి విధులు నిర్వహిస్తూ.. ఇంకా మూడేళ్లు పూర్తి కాలేదని తప్పుడు నివేదిక ఇవ్వడంతో విచారణ జరిపిన ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకుంది.

## నాలుగు స్థానాలకు బిఆర్ఎస్ అభ్యర్థుల ప్రకటన

కరీంనగర్‌కు వినోద్ కుమార్,

ఖమ్మంలో నామా

మహబూబాబాద్ దక్కించుకున్న మాలోత్ కవిత

పెద్దపల్లికి మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్



హైదరాబాద్,మార్చి4: త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల కోసం బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు అభ్యర్థులను ప్రకటించారు. తొలి జాబితాలో నాలుగు పార్లమెంట్ నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు చేశారు. కరీంనగర్‌కు

మిగతా 2లో..

## ఎల్ఆర్ఎస్ ఉచితంగా అమలుచేయాలి

ప్రభుత్వం నిర్ణయంపై 6న హైదరాబాద్‌లో ధర్నాలు

7న కలెక్టర్, ఆర్డీవోలను కలిసి వినతిపత్రాలు సమర్పణ

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడి



హైదరాబాద్,మార్చి4: ఎల్ఆర్ఎస్‌పై తెలంగాణ సర్కార్ తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ పోరుబాటకు దిగింది. 6న అన్ని నియోజకవర్గాల్లో, హైదరాబాద్‌లో జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ కార్యాలయాల వద్ద రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలకు పిలుపునిచ్చింది. 7న జిల్లా కలెక్టర్, ఆర్డీవోలను కలిసి వినతి పత్రాలు సమర్పించాలని నిర్ణయించింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలపై ఆర్థిక భారం మోపడానికి కాంగ్రెస్ ప్రభుత్వం రంగం సిద్ధం చేసిందన్నారు. తాము తెచ్చిన పథకాలకు ఆనాడు అడ్డు చెప్పి ఇప్పుడు అవే పనులు కాంగ్రెస్ ప్రభుత్వం

మిగతా 12లో..

# సంపాదకీయం

## ఎన్నికలే లక్ష్యంగా బిజెపి ఎత్తులు !

సార్వత్రిక ఎన్నికలకు ముందు జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటి తనకు తిరుగులేదన్న సంకేతాలు ఇచ్చింది. ఈ ఫలితాలు సార్వత్రిక ఎన్నికలపై పెద్దా ప్రభావం చూపవని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే లాంటి వారు కొట్టి పారేసినా.. ప్రజల్లో నాటుకున్న భావనలను మాత్రం తోసిపుచ్చలేం. తాజా పరిస్థితులు, బిజెపి వేస్తున్న అడుగులు మరోమారు విజయంపై ధీమాలో కమలనాథులు ఉన్నారు. బీజేపీకి జాతీయ స్థాయిలో మరింత బలాన్ని ఇచ్చింది. అలాగే రేపు జరగగబోయే వివిధ రాష్ట్రాల ఎన్నికలతో పాటు, సార్వత్రిక ఎన్నికలు కూడా బూస్ట్ కానుంది. తెలంగాణ లాంటి రాష్ట్రాల్లో ముమ్ముందు మేలు చేస్తుందనే భావన ఉంది. ఈశాన్య రాష్ట్రాల ఫలితాలు దేశ రాజకీయాలను ప్రభావితం చేయలేక పోయినా.. దేశంలో అంతటా బిజెపికి బలం ఉందని చెప్పుకోవడానికి పనికి వస్తుంది. చిన్న రాష్ట్రాలనైనా గుప్పిట పెట్టుకోవాల్సిందే అన్నది బిజెపి రాజకీయం. దేశ రాజకీయాలు ప్రధానంగా ఉత్తర భారతదేశం చుట్టూనే తిరుగుతూ ఉంటాయి. కాబట్టే ఇటు ఈశాన్య రాష్ట్రాలను జాతీయ పార్టీలు పెద్దగా పట్టించుకోలేదు. అక్కడ లోక్‌సభ స్థానాలు కూడా చాలా తక్కువ కావడం అందుకు మరో కారణం. కానీ బిజెపి వచ్చాక ఈ చిన్న రాష్ట్రాల్లో కూడా పాగా వేయాలన్న లక్ష్యంతో పనిచేసింది. ఈ క్రమంలోనే తెలంగాణలో కూడా పాగా వేయాలన్న పట్టుదలతో పనిచేసి 8 అసెంబ్లీ సీట్లను సాధించింది. అందుకే తెలంగాణపై వచ్చే ఎంపి ఎన్నికల కోసం ప్రత్యేక దృష్టి సారించింది. ప్రధాని మోడీ ఇక్కడ అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిం చడంలో ఔచిత్యం కూడా ఇదే. ఎపిలోనూ పాగా వేయకున్నా బలపడాలన్న పట్టుదలతో ఉంది. ఇక లిక్కర్ స్కామ్‌లో దూకుడు వెనక ఎమ్మెల్సీ కవితను కూడా ఇరుకున పెట్టే ప్రయత్నాలు సాగుతున్నాయి. అటు ఎపిలోనూ ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయుడిని చేర్చడం ద్వారా అక్కడా రాజకీయ లబ్ది పొందే ప్రయత్నాల్లో బిజెపి ఉంది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో సౌత్ గ్రూప్‌నకు డిప్యూటి సీఎం మనీష్ సిసోడియా సహకరించారని, సౌత్ గ్రూపులో కవిత కూడా ఉందని ఈడీ, సీబీఐలు చార్జ్ షీట్స్ కూడా దాఖలు చేశాయి. సిసోడియా ఆఫీసులోనే కొత్త మద్యం పాలసీ డ్రాఫ్ట్ తయారైందని సీబీఐకి పక్కా ఎవిడెన్స్ దొరికినట్లు ప్రచారం జరుగుతోంది. ఒకట్రెండు రోజుల్లో కవిత అరెస్ట్ తప్పదని బీజేపీ వర్గాలు బలంగా వాదిస్తున్నాయి. తెలంగాణలో బీఆర్ఎస్ పొత్తు తప్పకపోవచ్చన్న సంకేతాల కారణంగా దానిని నిర్వీర్యం చేయడం ద్వారా కాంగ్రెస్‌తో తలపడాలిన బీజేపీ యోచిస్తోంది. . కవిత అరెస్ట్ అయితే రాష్ట్రంలో బీజేపీ పుంజుకుంటుందా... బీఆర్ఎస్ అడ్వాంటేజ్ తీసుకుంటుందా, కాంగ్రెస్-బీఆర్ఎస్ కలిస్తే బీజేపీకి ఛాన్స్ ఉంటుందా... అన్నది వేరు విషయం. అయితే ప్రస్తుత సమీకరణాలను మాత్రం బిజెపి బాగా అధ్యయనం చేయడం ద్వారా రానున్న ఎన్నికల నాటికి బలోపేతం కావాలన్న లక్ష్యంతో పనిచేస్తోంది. వీటన్నింటిపై చర్చించేందుకే అమిత్ షా బీజేపీ రాష్ట్ర స్థాయిలో ఉన్న అగ్ర నాయకత్వాన్ని ఢిల్లీ పిలిపించి మాట్లాడినట్లు తెలుస్తోంది. అమిత్ షా రాష్ట్ర రాజకీయాల్లో తరచూ జోక్యం చేసుకుని ఎలా ముందుకు వెళ్లాలో సూచిస్తున్నారు. విచిత్రమేమంటే ఏడు దశాబ్దాల పాలనలో కాంగ్రెస్ అనుసరించిన సంస్కృతిని ప్రధానమంత్రి నరేంద్రమోద, అమిత్ షాలు అమలు చేస్తున్నారు. దర్యాప్తు సంస్థలను గుప్పిట్లో పెట్టుకోవడం, పార్టీల్లో సీనియర్లను పక్కన పెట్టడం, ముఖ్యమంత్రులను మార్చడం తదితర నిర్ణయాలన్నీ గతంలో కాంగ్రెస్ చేసిచూపింది. బిజెపి రాజకీయాల తీరు కాంగ్రెస్ సంస్కృతికి ఏ మాత్రం భిన్నంగా లేవనడానికి అనేక నిర్ణయాలు ఉదాహరణగా నిలుస్తాయి. ఈ మొత్తం వ్యవహారంలో అధికారమే లక్ష్యంగా మోడీ ద్వయం అడుగులు వేస్తోంది. మన్మోహన్ సింగ్‌ను కీలుబొమ్మ ప్రధానమంత్రిగా అభివర్ణించిన వారే మోడీ హయాంలో ఇప్పుడంతా కీలుబొమ్మలుగా మారారు. మోదీ హయాంలో బిజెపి కూడా కాంగ్రెస్ మాదిరే అధిష్ఠానవర్గాన్ని అత్యంత బలోపేతంగా మార్చి ప్రజలు, వారు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధుల అభిప్రాయానికి విలువలేకుండా నిర్ణయాలు తీసుకుంటున్నది. మోదీ హవా కూడా ఆయన ఆకర్షణ ఓట్లు తేగలిగినంత కాలమే సాగుతుంది. స్థానికంగా బలహీనులైన, కీలుబొమ్మలైన నేతలను ప్రోత్సహిస్తే కేంద్రం బలహీనపడ్డప్పుడు తదనుగుణంగా రాష్ట్రాల స్థాయిలో కూడా బిజెపి కుప్పకూలిపోతుంది. అయితే ఇకముందు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారన్న దానిపైనే భవిష్యత్ రాజకీయం ఆధారపడి ఉంటుంది. ఇకపోతే ఇటీవలి వరుస ఎన్నికల్లో బిజెపి మరింత బలపడుతుందే తప్ప బలహీనం కావడం లేదు. విపక్షాల్లో అనైక్యతే బిజెపి బలంగా మారింది. ఇండియా కూటమి బలహీనతపైనే జాతీయ రాజకీయాల్లో ఇప్పుడు ఇదే చర్చ సాగుతోంది. జాతీయ స్థాయిలో బీజేపీకి వ్యతిరేకంగా కూటమి ఏర్పాటు ప్రయత్నాలు బలపడడం లేదు. అంతా కాంగ్రెస్ చుట్టే తిరుగుతున్నాయి. బీజేపీకి వ్యతిరేకంగా గళం వినిపిస్తున్న పార్టీలు ఒక్క తాటిపైకి రావడానికి కసరత్తు కూడా పెద్దగా జరగడం లేదు. బిజెపిని వ్యతిరేకిస్తున్న పార్టీలన్నీ కూడా అవకాశం కోసం చూస్తున్నాయి. బిజెపిని నిలువరించాలని అనుకుంటున్న శక్తులను కూడగట్టాలని కాంగ్రెస్ నేత రాహుల్ చూస్తున్నారు. అన్ని ప్రాంతీయ పార్టీలు జట్టుగా బీజేపీపై రాజకీయ పోరాటం కోసం ఎజెండా సిద్ధం చేసే కసరత్తు చేస్తే తప్ప ఫలితం ఉండదు. బిజెపిని వ్యతిరేకిస్తున్న ప్రాంతీయ పార్టీలు లెక్కలు వేస్తున్నాయి. ప్రాంతీయ పార్టీల కూటమి ఏర్పాటుపై మరింత వేగం పెంచే అవకాశం కోసం చూస్తున్నాయి.

## మార్చి 12 తర్వాత విచారణకు హాజరవుతా

### ఈడీకి వెల్లడించిన సిఎం కేజ్రీవాల్

న్యూఢిల్లీ,మార్చి4: ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఎట్టికేలకు ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఈడీ ఎదుట హాజరయ్యేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. కానీ ఈరోజు మాత్రం ఈడీ విచారణకు డుమ్మా కొట్టారు. ఇటీవల ఈడీ అధికారులు ఢిల్లీ ముఖ్యమంత్రికి విచారణకు రావాలని 8వ సారి నోటీసులు ఇచ్చారు. మార్చి 4న విచారణకు రావాలని కోరారు. ఈసారి కూడా కేజ్రీవాల్ ఈడీ ఎదుట హాజరుకాలేదు. కానీ ఈడీ అధికారులకు మాత్రం నోటీసులకు సమాధానం పంపించారు. ఈడీ తనకు చట్ట విరుద్ధంగా నోటీసులు ఇచ్చిందని మండిపడ్డారు. కానీ ఈడీ ప్రశ్నలకు సమాధానం చెప్పడానికి సిద్ధమేనని స్పష్టం చేశారు. విచారణకు నేరుగా హాజరుకాలేని ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఈడీకి తెలియజేశారు. మార్చి 12 తర్వాత విచారణకు అందుబాటులో ఉంటానని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు హాజరవుతానని షరతు పెట్టారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు ఈడీ 2023 నవంబర్ 2న తొలిసారిగా నోటీసులు ఇచ్చింది. కానీ ఆయన విచారణకు హాజరుకాలేదు. ఆ తర్వాత వరుసగా సమన్లు జారీ చేసింది. ఇలా మొత్తం 8 సార్లు కేజ్రీవాల్ కు ఈడీ నోటీసులు పంపింది. కానీ తొలి ఏడు నోటీసులకు హాజరుకావడానికి విముఖత చూపించారు. ఈడీ సమన్లకు సమాధానం కూడా ఇవ్వలేదు.ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ విచారణకు రాకపోవడంతో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ కోర్టులో పిటిషన్ కూడా వేసింది. ఈ పిటిషన్ పై కోర్టు నోటీసులు ఇవ్వడంతో కేజ్రీవాల్ వీడియో కాన్ఫెరన్స్ ద్వారా విచారణకు హాజరయ్యారు. ఆయన విజ్ఞప్తితో తుదిపరి విచారణ మార్చి 16కి వాయిదా పడింది. ఆ రోజు ఢిల్లీ సీఎం స్వయంగా కోర్టుకు హాజరుకానున్నారు.

## కోర్టులో లొంగిపోయిన సీనియర్ నటి జయప్రద

రాంపూర్,మార్చి4: ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు సంబంధించిన రెండు కేసుల్లో పరారీలో ఉన్న బీజేపీ మాజీ ఎంపీ, సినీ నటి జయప్రద రాంపూర్ కోర్టులో లొంగిపోయారు. పలుమార్లు నోటీసులు, నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేసినప్పటికీ జయప్రద కోర్టు విచారణకు హాజరుకాలేదు. పలుమార్లు నాన్ బెయిలబుల్ వారెంట్ (ఎన్బీడబ్ల్యూ) జారీ చేసినప్పటికీ ఫిబ్రవరి 27న ఆమె హాజరుకాలేదు. దీంతో రాంపూర్లోని ఎంపీ/ ఎమ్మెల్యే కోర్టు సీఆర్పీసీ ఆర్డర్ 82 జారీ చేసింది. దీనిపై సీనియర్ ప్రాసిక్యూషన్ అధికారి అమర్నాథ్ తివారీ మాట్లాడుతూ జయప్రదపై 2019 ఎన్నికల కోడ్ కేసు రాంపూర్లోని ప్రత్యేక ఎంపీ/ ఎమ్మెల్యే కోర్టు, కెమ్రీ పోలీస్ స్టేషన్, స్వర్ పోలీస్ స్టేషన్లో నమోదైందని తెలిపారు. 2019 లోక్ సభ ఎన్నికల తర్వాత జయప్రదపై రెండు కేసులు నమోదు అయ్యాయి.

ఎన్నికల సమయంలో రాంపూర్ లో బీజేపీ తరుపున ప్రచారం చేస్తున్న జయప్రద ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు సంబంధించినవే. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో ఆమె రోడ్డును ప్రారంభించడంతో స్వార్ పోలీస్ స్టేషన్లో ఆమెపై కేసు నమోదైంది. ఈ కేసుల్లో రాంపూర్ జిల్లా కోర్టు ఆమెకు పలుమార్లు సమన్లు జారీ చేసినప్పటికీ ఆమె కోర్టుకు హాజరుకాలేదు. దీంతో ఆమెపై ఇటీవలే నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది ట్రయల్ కోర్టు. అయినా ఆమె విచారణకు హాజరుకాకపోవడంతో ఉత్తరప్రదేశ్‌లోని రాంపూర్‌లోని ప్రత్యేక కోర్టు ఆమెను పరారీలో ఉన్నట్లు ప్రకటించింది. అయితే ఈ వారెంటును సవాలు చేస్తూ జయప్రద దాఖలు చేసిన పిటిషన్ ను ధర్మాసనం కొట్టివేసింది. అనేక నాటకీయాల మధ్య చివరకు ఆమె కోర్టులో లొంగిపోయారు. 1974లో సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టింది. 1976లో వచ్చిన భూమి కోసం లో ఒక పాట ద్వారా ఆమె తెలుగు తెరకు పరిచయమైంది.

# సహకారం అందిస్తాం

మొదటిపేజీ తరువాయి..

జాతికి అంకితం చేసిన ప్రధాన మంత్రి వర్చువల్‌గా పలు శంకుస్థాపనలు చేశారు. ములుగు, బేలాలో రెండు జాతీయ రహదారులకు, ఆరు ప్రాజెక్టులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడిన ప్రధాని తెలంగాణ ప్రజల కలల సాకారానికి కేంద్రం ఎప్పుడూ ముందే ఉంటుందని తెలియజేశారు. తెలంగాణ ఏర్పడి పదేళ్లు పూర్తవుతుందని... అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి చెందాలని తాము ఆకాంక్షిస్తున్నట్టు పేర్కొన్నారు.అందుకే హైవేల నుంచి అన్ని విభాగాల్లో సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. అందులో భాగంగా 56 వేల కోట్ల అభివృద్ధి పనులు చేపట్టామని తెలియజేశారు. ఆర్థిక వ్యవస్థ బలోపేతం అయితేనే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని దాని ద్వారా దేశం బలపడుతోందని వివరించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వచ్చిన మోదీకి ఘన స్వాగతం పలికినట్టు రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. వివిధ ప్రాజెక్టులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేసే వేదికపై మాట్లాడిన రేవంత్... మోదీని పెద్దన్నగా అభివర్ణించారు.. గత ప్రభుత్వ నిర్ణయాలతో విద్యుత్ సహా చాలా రంగాల్లో వెనుకబడ్డామని తెలిపారు. కేంద్రంతో ఘర్షణపూరిత వైఖరితో ఉంటే రాష్ట్రం అభివృద్ధిలో వెనుబడుతుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రానికి పెద్దన్నగా భావించి పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను త్వరితగతిన అనుమతులు ఇవ్వాలని వేడుకున్నారు. పాలన విషయంలో, తెలంగాణ ప్రజల బాగోగుల విషయంలో తమకు ఎలాంటి భేషజాలు లేవని రేవంత్ అన్నారు. గుజరాత్‌లా అభివృద్ధి సాధించాలంటే తెలంగాణకు ప్రధానమంత్రి మోదీ సాయం కావాలని విజ్ఞప్తి చేశారు ప్రధానమంత్రి తమకు పెద్దన్న లాంటి వ్యక్తి అని విభజన చట్టంలోని చాలా విషయాలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. అలాంటి వాటిలో

విద్యుత్ ఒకటని పేర్కొన్నారు. నాలుగువేల మెగావాట్లకు బందులు కేవలం 1600 మెగావాట్ల విద్యుత్ మాత్రమే సాధించామని పేర్కొన్నారు. మిగిలిన వాటిని త్వరగా క్లియర్ చేయాలని విజ్ఞప్తి చేశారు. వికసిత్ భారత్ కోసం తమ పార్టీ కృషి చేస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఇందుకోసం అనేక కార్యక్రమాలతో ముందుకు పోతున్నామని అన్నారు. ఈ పదిహేను రోజుల్లోనే చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రధాని మోడీ ఈ సందర్భంగా వివరించారు. అభివృద్ధికి తాము ఎంతగా కట్టుబడి ఉన్నామో తెలిపారు. ప్రజలంతా తమ వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగం కావాలని పిలుపుని÷-చారు. ఆదిలాబాద్‌లో భాజపా ఆధ్వర్యంలో నిర్వహించిన 'విజయ సంకల్ప సభ'లో ఆయన మాట్లాడారు. ఇది ఎన్నికల సభ కాదని.. అభివృద్ధి ఉత్సవమని చెప్పారు. 15 రోజుల్లో 5 ఎయిమ్స్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. ఆదివాసీ మహిళను రాష్ట్రపతిని చేశామన్నారు. త్వరలో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో భాజపా 400 సీట్లు గెలవాలన్నారు. కాంగ్రెస్, భారాసపై ఈ సందర్భంగా మోదీ పలు విమర్శలు చేశారు.'భారాస ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం కుంగింది. ఈ విషయంలో ఆ పార్టీతో కాంగ్రెస్ కుమ్మక్క వుతోంది. గతంలో మీరు తిన్నారు.. ఇప్పుడు మేం తింటాం అన్నట్లు కాంగ్రెస్ పరిస్థితి ఉందని విమర్శలు చేశారు. ఈ అవినీతిపై విచారణలో కాంగ్రెస్ చిత్తశుద్ధితో ముందుకు సాగడం లేదన్నరు. భారాస పోయి కాంగ్రెస్ వచ్చినా పాలనలో ఎలాంటి మార్పు రాలేదు. రాష్ట్రంలో సమ్మక్క-సారక్క పేరుతో గిరిజన విశ్వవిద్యాలయాన్ని స్థాపించాం. 140 కోట్ల మంది ప్రజలే నా కుటుంబం. ప్రజల కలల సాకారం కోసం నేను పనిచేస్తా. మోదీ గ్యారంటీ అంటే.. కచ్చితంగా అమలయ్యే గ్యారంటీ. దేశంలో 7 మెగా టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు చేయబోతున్నాం. అందులో ఒకటి తెలంగాణలో పెడతాం అని మోదీ అన్నారు. ఈ సందర్భంగా మోదీ కాంగ్రెస్ ప్రభుత్వం, బీఆర్ఎస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణ తన ప్రసంగాన్ని ప్రారంభించిన ప్రధానమంత్రి మోదీ... పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో కూడా వచ్చే మార్పు ఏమీ ఉండబోదని పెదవి విరించారు. రెండు పార్టీల విధానం ఒక్కటేనని విమర్శించారు. కుటుంబ పాలనలో ఒకటి దోచుకోవడం రెండు అబద్ధాలు వ్యాప్తి చేయడమే వారి విధానాలు అని విమర్శలు చేశారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని విమర్శలు చేసిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏం చేస్తోందని ప్రశ్నించారు మోదీ. కుటుంబ పాలనలో ఉన్న పార్టీలన్నీ ఒక్కటవుతాయని వారిని నమ్మొద్దని ప్రజలకు మోదీ సూచించారు. బీజేపీ మాత్రమే దేశాభివృద్ధి లక్ష్యంతో పాలన చేస్తుందని తెలిపారు. ప్రస్తుతం తాను చేస్తున్న పర్యటనలు ఎన్నికలకు సంబంధం లేదన్న మోదీ... తాను వికసిత్ భారత్‌లో భాగమవ్వాలని ప్రజలను కోరేందుకే వస్తున్నట్టు ప్రకటించారు. పదేళ్ల బీజేపీ పాలనలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. వాటిలో చాలా ప్రాజెక్టులు తెలంగాణకు కేటాయించినట్టు వివరించారు మోదీ. రెండు ఐఐటీలు, ఓ ట్రిపుల్ ఐటీ, ఒక ఐఐఎం, ఎయిమ్స్ ఇవాళ ప్రారంభంచిన మరికొన్ని ప్రాజెక్టులు అన్నింటిని కూడా ప్రజలకు తెలిపారు. ఆదిలాబాద్‌కు చాలా చరిత్ర ఉందని ఎందరో స్ఫూర్తినిచ్చే నేతలు ఉన్నారని అన్నారు మోదీ. ఇలాంటి ప్రాంతం నుంచే ముర్ము అనే మహిళ రాష్ట్రపతి అయ్యారని తెలిపారు. తెలంగాణలోని గిరిజన నేతల్లో కూడా పేరున్న వాళ్లు ఉన్నారని వివరించారు. రాంజీ గోండు పేరుతో హైదరాబాద్‌లో మ్యూజియం ఏర్పాటు చేస్తున్నామని... సమ్మక్క సారలమ్మ ట్రైబల్ యూనివర్సిటీ, పసుపు బోర్డు ఇలా చాలా విషయాల్లో తెలంగాణకు తోడ్పాటు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఎంపిలు సోయం బాపూరావు, బండి సంజయ్, అర్వింద్, ఈటెల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



భారత్ ఐదు ట్రిలియన్ ఎకానమిని సాధించేందుకు తెలంగాణ ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి కంటోన్మెంట్‌లో రక్షణ శాఖ భూములు బదలాయించడం అభివృద్ధిలో మరో అడుగుగా అభివర్ణించారు. స్కైవేల నిర్మాణానికి ఎంతో సహకారిస్తుందన్నారు. అంతకు ముందు మాట్లాడిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి...తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి కేంద్రం అనేక విధాలుగా సాయం చేస్తుందని తెలిపారు. భవిష్యత్‌లో కూడా అలాంటి సాయం అందుతుందని భరోసా ఇచ్చారు. అన్ని విధాలా తెలంగాణ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్న ప్రధానమంత్రికి ప్రజల తరుపున కిషన్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. రామగుండంలో యూరియా కంపెనీని మోదీ ప్రారంభించారని తెలిపారు. వరంగల్‌లో వ్యాగన్ తయారీ కంపెనీకి శంకుస్థాపన చేశారన్నారు. రాష్ట్రంలో రూ.30 వేల కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు, తెలంగాణ నుంచి మూడు వందేభారత్ రైళ్లు ప్రారంభించారన్నారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్రం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు.రెండు రోజుల పర్యటన నిమితం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణ చేరుకున్నారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలు పాల్గొనేందుకు ఆదిలాబాద్ వచ్చిన ప్రధానమంత్రికి తెలంగాణ గవర్నర్ తమిళిసై, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఇతర నేతలు స్వాగతం పలికారు. సోమవారం ఉదయం జిల్లాకు చేరుకున్న ప్రధానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో నిర్వహించిన సభలో మోదీ పాల్గొన్నారు. పర్యటనలో భాగంగా మోదీ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. రామగుండం ఎన్‌టీపీసీ పవర్ ప్లాంట్‌ను ప్రధాన మంత్రి జాతికి అంకితం చేశారు. ఒక ప్రధాన మంత్రి ఆదిలాబాద్‌కు రావడం 41 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి. ప్రధాని మోదీ రాకను నాలుగు కోట్ల మంది ప్రజలు స్వాగతిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సత్సంభందాలు కలిగి ఉండాలని తెలిపారు. ఘర్షణ వాతావరణం వస్తే ప్రజలకు మంచిది కాదని చెప్పారు. ఎన్నికలప్పుడే రాజకీయాలని, తరవాత అభివృద్ధి ఎజెండా కావాలన్నారు. పదేపదే ఘర్షణాత్మక వైఖరి వల్ల నష్టపోయేది రాష్ట్రాల ప్రజలేనని అన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత అనేక విషయాలను ప్రధాని దృష్టికి తీసుకని వెళ్లామన్నారు. రోణభూములు సహా అనేక విషయాలను పరిష్కరించారని అన్నారు. అదిలాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అభివృద్ధిలో రాష్ట్రానికికి మోదీ పెద్దన్నలాగా ఉన్నారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి రక్షణ శాఖ భూములు ఇచ్చినందుకు సిఎం రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. తమ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం సహకారం మరింత కావాలని కోరారు. రాష్ట్రాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి అవసరమైన కార్యాచరణ తీసుకున్నామని అందుకు సహకరించాలని కోరారు. ఎన్టీపీసీకి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని చెప్పారు. 'మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటిసారి తెలంగాణకు వచ్చిన ప్రధానికి స్వాగతం.. గత ప్రభుత్వ నిర్ణయాలతో విద్యుత్ ఉత్పత్తిలో వెనకబడ్డాం.. విభజన చట్టంలో 4 వేల మెగావాట్లకు బదులు 1600 మెగావాట్ల విద్యుత్ మాత్రమే సాధించాం.. మిగిలిన 2,400 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి కేంద్రం సహకరించాలి' అని రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వంతో ఘర్షణ వైఖరి ఉంటే రాష్ట్రాభివృద్ధికి ఆటంకమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదిలాబాద్‌లో వివిధ అభివృద్ధి పనులను సోమవారం ప్రధాని మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధానితో పాటు గవర్నర్ తమిళిసై, సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రంతో కలిసి ముందుకెళ్తామన్నారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలన్నారు. ఎన్టీపీసీకి కాంగ్రెస్ ప్రభుత్వం సహకరిస్తుందని చెప్పారు. కంటోన్మెంట్ స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేసినందుకు ప్రధానికి సీఎం కృతజ్ఞతలు తెలిపారు. పెద్దన్నలా మోదీ సహకారం అందించాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ అభివృద్ధిలో సహకరిస్తున్న ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ప్రజల తరపున ప్రధాని మోదీకి కృతజ్ఞతలు. ప్రాజెక్ట్‌లో మిగిలిన వాటికి అన్ని విధాలుగా సహకరిస్తాం. మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటిసారి తెలంగాణకు వచ్చిన ప్రధానికి సాదర స్వాగతం. గత ప్రభుత్వ నిర్ణయాలతో విద్యుత్ ఉత్పత్తిలో వెనుకబడ్డాం. కేంద్రంతో పదేపదే ఘర్షణాత్మకమైన వైఖరితో ఉంటే రాష్ట్ర అభివృద్ధి వెనుకబడు తుంది. రాష్ట్రాభివృద్ధి కార్యాచరణతో ముందుకెళ్తాం. మావైపు నుంచి ఎలాంటి భేషజాలు లేవు. గుజరాత్‌లా తెలంగాణ అభివృద్ధి చెందేందుకు మీ సహకారం కావాలి. ప్రధానమంత్రి అంటే మాకు పెద్దన్నలాంటివారు. విభజన చట్టంలో నాలుగువేల మెగావాట్లకు బదులు కేవలం 1600 మెగావాట్ల విద్యుత్ మాత్రమే సాధించాం. దేశంలో ఐదు ట్రిలియన్ ఎకానమీ సాధనకు తెలంగాణ సహకరిస్తుంది. కంటోన్మెంట్ రక్షణ శాఖ భూములను రాష్ట్రానికి బదలాయించారు. ఇది తెలంగాణ అభివృద్ధిలో కీలకమైన స్కైవేల నిర్మాణానికి ఇది ఉపయోగ పడుతుంది. ఆదిలాబాద్‌కు నీళ్లు ఇవ్వాలంటే తుమ్మిడిహట్టి నిర్మించాలి. దీని కోసం భూసేకరణకు కావాల్సిన పరిహారాన్ని తెలంగాణ ప్రభుత్వం చెల్లిస్తుంది. రాష్ట్ర అభివృద్ధికి సహకరించండని కోరారు.

## నాలుగు స్థానాలకు బిఆర్ఎస్ అభ్యర్థుల ప్రకటన

మొదటిపేజీ తరువాయి..

మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, పెద్దపల్లికి మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్, ఖమ్మంకు ప్రస్తుత నామా నాగేశ్వరరావు, మహబూబాబాద్ స్థానానికి ఎంపి మాలోత్ కవిత పేర్లను ప్రకటించారు. ఆది, సోమవారాల్లో నాలుగు పార్లమెంట్ నియోజకవర్గాలకు చెందిన నేతలతో బీఆర్ఎస్ అధినేత వరుస సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా లోక్‌సభ ఎన్నికలపై నేతలతో చర్చించి.. అభ్యర్థుల ఎంపికపై అభిప్రాయాలను సేకరించారు. ఈ క్రమంలో ముఖ్యనేతల అభిప్రాయం మేరకు.. సమష్టి నిర్ణయంతో తొలి విడుదతలో నలుగురు అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికల బరిలో నిలువబోతున్న అభ్యర్థులకు కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. తొలుత మానుకోటకు సంబంధించి పలు పేర్లను పరిశీలించారు. చివరకు కవిత పేరునే ఖరారు చేశారు. ఈ సమావేశంలో పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, హరీశ్‌రావు, ఎంపీలు కేశవరావు, నామా నాగేశ్వరరావు, కవిత పాల్గొన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు సమావేశానికి హాజరు కాకపోవడం చర్చనీయాంశమైంది. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో రెండు రోజులుగా ఆయా పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ముఖ్యనేతలతో కేసీఆర్ కీలక అంశాలపై చర్చించారు. అభ్యర్థులను ప్రకటించిన అనంతరం కేసీఆర్ మీడియాతో మాట్లాడారు. కరీంనగర్ తర్వాత ఖమ్మంలో కూడా సభ పెడతాం. త్వరలోనే ఖమ్మంలో భారీ బహిరంగ సభ ఉంటుంది. జిల్లాలో పార్టీ ఓడిపోయిందని ఎవరూ అధైర్యపడొద్దు. పార్టీ వీడి వెళ్లే నేతలతో బీఆర్ఎస్‌కు ఎలాంటి నష్టం లేదు. రాబోయే కాలం మనదే. నేతలు కలిసికట్టుగా పనిచేసి ఎంపీ అభ్యర్థులను గెలిపించుకోవాలి. ఒక్కో నియోజకవర్గానికి ముగ్గురు సమన్వయకర్తలను నియమిస్తాం. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ లాంటి నేతకు రాజకీయాల్లో ఒడిదుడుకులు తప్పలేదు. మనమెంత మనకూ గెలుపు, ఓటమిలు వస్తాయి. కాంగ్రెస్ పార్టీపై అప్పుడే ప్రజల్లో వ్యతిరేకత మొదలయింది. కాంగ్రెస్ వ్యతిరేకతను మనం సద్వినియోగం చేసుకోవాలి. కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలనపై అవగాహన రావడం లేదని కేసీఆర్ పేర్కొన్నారు.



### క్యాన్సర్ బారిన పడ్డ

# ఇస్రో చైర్మన్

మొదటిపేజీ తరువాయి..

ప్రయోగం చేపట్టిన రోజే వ్యాధి నిర్ధరణ అయినట్లు తెలిపారు. ఓ మలయాళం వెబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన.. ప్రస్తుతం పూర్తిగా కోలుకున్నట్లు చెప్పారు. 'చంద్రయాన్-3 ప్రయోగం సమయంలోనే ఆరోగ్య సమస్యలు వచ్చాయి. ఆ సమయంలో దాని గురించి నాకు స్పష్టమైన అవగాహన లేదు. కానీ, ఆదిత్య-ఎల్1 మిషన్ ప్రయోగించిన ఉదయమే వైద్య పరీక్షలు చేయించుకున్నా. కొద్ది సమస్య ఉన్నట్లు గుర్తించారు. ప్రయోగం ముగిసిన తర్వాత చెన్నై వెళ్లి మరిన్ని



స్కాన్‌లు చేయించాను. అప్పుడే నాకు అర్థమైంది. నా కడుపులో కణితి పెరిగిందని. మరో రెండు, మూడు రోజుల తర్వాత నిర్ధరణ అయ్యింది. అది వంశపారంపర్యంగా వచ్చే వ్యాధి' అని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ వెల్లడించారు. ఈ విషయం తెలిసిన వెంటనే కుటుంబసభ్యులతో పాటు సహోద్యోగులు షాక్‌కు గురయ్యారన్నారు. 'సెప్టెంబర్ 2, 2023న ఆదిత్య ఎల్1 ప్రయోగం చేపట్టిన తర్వాత ఆపరేషన్ చేయించుకోవాలని వైద్యులు సూచించారు. అనంతరం శస్త్రచికిత్సతోపాటు కీమోథెరపీ కూడా చేయించుకున్నా. అలా అవన్నీ భరించాల్సి వచ్చింది. అయితే, మొత్తంగా నాలుగు రోజులే ఆసుపత్రిలో ఉన్నా. ఐదోరోజు నుంచి ఇస్రోలో రోజూవారీ బాధ్యతల్లో నిమగ్నమయ్యా. తొలుత కాస్త కంగారు పడినప్పటికీ క్యాన్సర్‌కు పూర్తి పరిష్కారంగా చికిత్స ఉందన్న విషయంపై ఇప్పుడు పూర్తి అవగాహన వచ్చింది' అని ఇస్రో చీఫ్ పేర్కొన్నారు.

### మేడిగడ్డపై

# హైకోర్టు విచారణ

మొదటిపేజీ తరువాయి..

జడ్జ్ తో విచారణ జరిపించాలని ప్రభుత్వం కోరింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇప్పటికే విజిలెన్స్ ఎంక్వయిరీకి ఆదేశించినట్టు ప్రభుత్వం తెలిపింది. విజిలెన్స్ రిపోర్ట్ తర్వాత ఇంజనీర్లను విధుల నుండి తొలగించినట్లు కోర్టుకు ప్రభుత్వం తెలిపింది. మేడిగడ్డ బ్యారేజ్ కుంగడానికి కారణమైన అధికారులపై ÷నైల్ రిపోర్ట్ వచ్చాక చర్యలు తీసుకుంటున్నామని వివరించింది. ఈ ఘటనపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం నేషనల్ డ్యామ్స్ సేఫ్టీ అథారిటీకి లేఖ రాసింది. డ్యాం సేఫ్టీ అథారిటీ ఆరుగురు సభ్యుల తో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. సెంట్రల్ వాటర్ కమిషన్ ను ఇంప్లీడ్



చేయాలని పిటిషనర్ కు హై కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ 4 వారాలకు తెలంగాణ హైకోర్టు వాయిదా వేసింది.కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల డిజైన్ల నిర్మాణాన్ని పరిశీలించేందుకు నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నిపుణుల కమిటీని ఆదివారం (మార్చి 3) నియమించింది. కేంద్ర జల సంఘం మాజీ ఛైర్మన్ జె.చంద్రశేఖర్ అయ్యర్ సారథ్యంలో అయిదుగురు సభ్యులతో కమిటీని నియమించింది. ఇందులో యూసీ విద్యార్థి, ఆర్.పాటిల్, శివకుమార్ శర్మ, రాహుల్ కుమార్ సింగ్ సభ్యులుగా ఉన్నారు. ఎన్డీఎస్ఏ డైరెక్టర్ (టెక్నికల్) అమితాబ్ మీనా ఈ కమిటీకి మెంబర్ సెక్రెటరీగా వ్యవహరిస్తారు. మేడిగడ్డ బ్యారేజీలోని ఫియర్లు కుంగిపోవటంతో అప్రమత్తమైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం. సుందిళ్ల బ్యారేజీలపై సమగ్రంగా విచారణ జరపాలని ఫిబ్రవరి 13న నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీకి లేఖ రాసింది. మూడు బ్యారేజీల డిజైన్లతో పాటు నిర్మాణాలను నిపుణుల అధ్వర్యంలో అన్ని కోణాల్లో పరిశీలించాలని ఎన్డీఎస్ఏ విజ్ఞప్తి చేసింది. స్పందించిన నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఈ మూడు బ్యారేజీలపై కమిటీని నియమిస్తూ మార్చి 2వ తేదీ శనివారం రోజున ఉత్తర్వులు జారీ చేసింది. బ్యారేజీలను పరిశీలించి, కుంగుబాటుకు, పగుళ్లకు కారణాలను విశ్లేషించాలని, ఇప్పుడున్న పరిస్థితుల్లో చేపట్టాల్సిన ప్రత్యామ్నాయాలను సిఫారసు చేయాలని ఈ కమిటీకి సూచించింది. నాలుగు నెలల్లోపు తమ రిపోర్టును అందజేయాలని కమిటీకి నిర్ణీత గడువును విధించింది.

## మైలార్‌దేవ్‌పల్లిలో దారుణం

రంగారెడ్డి,మార్చి4: మైలార్‌దేవ్‌పల్లిలో దారుణం చోటు చేసుకుంది. బండరాయి తలపై మోది భార్యను దారుణంగా ఓ కసాయి భర్త హతమార్చాడు. అమృత్ సాహు, కవిత దంపతులు గత కొంతకాలంగా మైలార్‌దేవ్‌పల్లిలో జీవిస్తున్నారు. భార్య కవితపై అనుమానం పెంచుకున్న అమృత్ సాహు.. ఆమె నిద్రిస్తుండగా... తలపై బండరాయితో కొట్టాడు. దీంతో కవిత అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది.

# మోడీ ప్రచారానికే సభ

ప్రధాని సభతో ప్రజలకు ఒరిగిందేమీ లేదు

జిల్లా అభివృద్ధి పనుల ఊసే లేదు

కాంగ్రెస్ పార్టీ బోథ్ ఇంచార్జ్ ఆడే గజేందర్



**నేరడిగొండ మార్చి 4 (ప్రజాజ్యోతి ):** సోమ వారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బోథ్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆడే గజేందర్, విలేకరులతో మాట్లాడుతూ నాలుగు దశాబ్దాల తర్వాత అదిలాబాద్ జిల్లాకు ప్రధాన మంత్రి రావడం జిల్లా ప్రజలు ఎన్నో ఆశలతో ఉన్నారు, జిల్లా ప్రజలు ఆశించిన స్థాయిలో ప్రధాని సభ జరగకపోవడం ఆశ్చర్యానికి గురి చేసిందని, ప్రజల అభివృద్ధి కంటే పార్టీ అభి వృద్ధికి ప్రాధాన్యత ఇచ్చాడని, రానున్న పార్ల మెంట్ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పార్టీ ప్రచారానికే ప్రాధాన్యత ఇచ్చాడు తప్ప ప్రజా సంక్షేమానికి కాదు, ఆదిలాబాద్ జిల్లాలో ఒక సిట్టింగ్ ఎంపీ నాలుగు అసెంబ్లీ స్థానాలు ఉండడంవల్ల పార్టీ ప్రచా రానికి ఎక్కువ ప్రాధా న్యత ఇచ్చాడు, అదిలాబాద్ ప్రజలకు న్యాయంగా దక్కవలసిన ఆదిలాబాద్ టు ఆర్మూర్ రైల్వే లైన్, జిల్లాలో అండర్ రైల్వే బ్రిడ్జిలు, ఫ్లై ఓవర్లు, గిరి జన విశ్వవిద్యాలయం, సీసీఐ సిమెంట్ ఫ్యాక్టరీ, ఎయిర్పోర్ట్ నిర్మాణం, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, మోదీ పర్యటనలో ప్రజలకు అందు బాటులోకి వస్తాయనుకుంటే మొండి చేయి చూపి ంచారని ఎద్దేవ చేశారు, ఇప్పటికైనా అదిలాబాద్ జిల్లా ప్రజలు బిజెపి నాయకుల కపట ప్రేమను గమనించి కాంగ్రెస్ పార్టీని వచ్చే ఎన్నికల్లో ఆద రించాలని జిల్లా అభివృద్ధిలో పాలుపంచుకునేలా పట్టం కట్టాలని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి,వైస్ చైర్మన్ ఆడే వసంతరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కిషన్ చౌహాన్, జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి ప్రఫుల్ చందర్ రెడ్డి, రాజు రెడ్డి,షేక్ అబ్దుల్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈనెల 10న మందకృష్ణ మాదిగ పర్యటన

**నేరడిగొండ మార్చి 4 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు సింగారపు స్వామి మాదిగ, ఆధ్వర్యంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు ఆరేల్లి మల్లేష్ మాదిగ, పాల్గొని మాట్లాడుతూ, ఈనెల 10న అదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమావేశానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జిల్లాకు వస్తున్నందున జిల్లాలోని ఎమ్మార్పీఎస్,ఎంఎస్ పి, అనుబంధ సంఘాల మాదిగ ఉప కులాలు సభ్యులందరూ పెద్ద ఎత్తున హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు, ఈ సమావేశంలో ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పసుల శ్రీకాంత్ మాదిగ, పాలెపు గణేష్ మాదిగ, కొత్తపల్లి రాజేశ్వర్ మాదిగ, ఉండ్రా ఓంకార్ మాదిగ, ఆయుష్ మాదిగ, గస్కంటి రవి మాదిగ, నరసయ్య మాదిగ, శ్రీకాంత్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్‌లో ముందస్తు అరెస్టులు

## ఖండించన నేతలు



**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 4, (ప్రజాజ్యోతి)**

అదిలాబాద్ జిల్లా కేంద్రంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర గవర్నర్ తమిళ సై సౌందర్యా రాజన్ లు అదిలాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే అధికారి క కా ర్యక్రమాలులో పాల్గొనేందుకు వస్తున్న సందర్భంగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పలు వురు నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. వేరువేరుగా అరెస్టు లు చేసి వి విధ పోలీస్ స్టేషన్ లకు తరలించారు. ఆదివాసి హక్కు ల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షు లు గొడం గణేష్ ను అరెస్టు చేసి మావల పోలీస్ స్టేషన్ కు తర లించారు. మావల పోలీస్టేషన్ పోలీసులు తెల్లవారు జామున సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఆదిలాబాద్ నుండి ఆర్మూర్ వరకు రైల్వే లైన్ సాధన కమిటీ చైర్మన్ సిర్ర దేవేందర్ ను ఇంటి వద్ద అరెస్ట్ చేశారు. సిపి ఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్, సీనియర్ నాయకులు బండి దత్తాత్రి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పూసం సచిన్ లతో పాటు సీసీఐ సాధన కమి టీ కో కన్వీనర్ అరవింద్ లను అరెస్టు చేసి స్థానిక పోలీసులు వేరువేరు పోలీస్ స్టేషన్ లకు తరలించారు.

### అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

ఆదిలాబాద్ లోని సమస్యలను పెద్దలకు వివరించేందుకు తాము సిద్ధం కాగా ముందస్తుగా తమను అరెస్టులు చేయడం సమంజసం కాదని నాయకులు తీవ్రంగా ఖండించారు. జిల్లాకు వస్తున్న ప్రదాని మోడీని జిల్లా ప్రజలు కోరుతున్న సీసీఐ పరిశ్ర మ పునర్ ప్రారంభం, ఆదిలా బాద్ నుండి ఆర్మూర్ వరకు రైల్వేలైన్ మంజూరు,విమానా శ్రయం నిర్మాణం ,గిరిజన సెంట్ర ల్ యూనివర్సిటీ, టెక్సటైల్ పా ర్క్ ఏర్పాటు, ప్రాజెక్టులను ప్రా రంభించకుండా, వేరే జిల్లాల్లో చేపట్టబోయే అభివృద్ధి పనుల ను ఆదిలాబాద్ లో ప్రారంభిస్తు న్నారని, ఓట్లు వేసి గెలిపించిన ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు మాత్రం ఎలాంటి అభివృద్ధి ప్రాజె క్టులు మంజూరు చేయక పోవ డం ఎంతవరకు సమంజ స మని ప్రశ్నించారు. మోడీ ప్రభు త్వం గత పదేండ్ల కాలంలో జి ల్లాకు ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేపట్టలేదని, అయి నప్పటికీ జిల్లా ప్రజలు ఎంపీ, ఎంఎల్ఏలను గెలిపించారని అన్నారు. జిల్లా ప్రజల రుణం తీర్చుకోవాలని డిమాండ్ చేశా రు. లేని యెడల వచ్చే పార్ల మెంట్ ఎన్నికల్లో బీజేపీ నీ ఓడి స్తామని హెచ్చరించారు. అరెస్టు లతో ఉద్యమాలు అపలేరని, అరచేత్తో సూర్య కిరణాలను ఆ ప లేరన్నారు. మోడీని కలిసి ఆదిలాబాద్ జిల్లా ఆదివాసీ జిల్లా, వెనకపడ్డ జిల్లా, జిల్లాలో గిరిజన యూనివర్సిటీ, ఆదిలా బాద్ నుండి ఆర్మూర్ వరకురైల్వే లైన్ ఏర్పాటు చేయాలని, ఆది లాబాద్ లో మూతపడ్డ సి మెం ట్ పరిశ్రమను పునరుద్ధరించాలని, ఆదిలాబాద్‌లో ఎయిర్ పోర్ట్ ఏర్పాటు చేయాలని, జిల్లాలో నవోదయ విద్యా సంస్థను ఏర్పాటు చేసి హైదరాబాద్ టు నాగ్ పూర్ ఇండస్ట్రీయల్ కారిడార్‌లో భాగంగా ఆదిలాబాద్ లో కొత్త ఇండస్ట్రీలు ఏ ర్పాటు చేసి ఆదిలాబాద్ జిల్లా యువతకు ఉపాధి అవ కాశాలు కల్పించి ఆదిలాబాద్ జిల్లా ను అభివృద్ధి చేయాలని తా ము మేమోరాండం ఇద్దామనుకుంటే అరెస్టులు చేయడం సిగ్గు చేటన్నారు. డిమాండ్లు నెరవేర్చ కుంటే రానున్న పార్లమెంట్ ఎ న్నికల్లో ఆదిలాబాద్ జిల్లాప్రజ లు బుద్ధి చెబుతారని హెచ్చరిం చారు. ఈ అక్రమ అరెస్టులను తెలంగాణ రాష్ట్రంలో ని అన్ని వర్గాల ప్రజలు, మేధావులు, ప్ర జాస్వామ్య వాదులు, బుద్ధి జీ వులు, కార్మిక, కర్షక వర్గాల ప్రజ లు, ఉద్యోగులు, విద్యార్థులు, నిరుద్యోగులు, అందరూ ఖం డించాలని కోరారు.

## శిక్షణను యువత సద్వినియోగం చేసుకోవాలి



**మందమర్రి , మార్చి 04(ప్రజాజ్యోతి) :** మందమర్రి ఏరియాలో నూతనంగా ప్రారంభించిన స్కిల్ డెవలప్ మెంట్ ట్రైనింగ్ సెంటర్ లో నిర్వహిస్తున్న శిక్షణను యువత సద్విని యోగం చేసుకోవాలని మందమర్రి ఏరియా జీఎం ఏ. మనోహర్ తెలిపారు. సోమవారం స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ అండర్ ఎస్సీసీఎల్ - సిఎస్ఆర్ మందమర్రి ఏరియా, రీజినల్ డైరెక్టరేట్ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ప్రెనర్షిప్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో జీఎం ఏ. మనోహర్, కే. శ్రీనివాసరావు ఐ ఎస్ డి ఎస్ రీజినల్ డైరెక్టర్ 24 మంది అభ్యర్థులతో గ్యాస్ అండ్ ఆర్క్ వెల్డింగ్ కోర్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ.. నేడు గ్యాస్ అండ్ ఆర్క్ వెల్డింగ్ కోర్సులను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ల సూచనల మేరకు స్థానికంగా ఉండే నిరుద్యోగ యువతకు లబ్ధి చేకూర్చే దిశగా సింగరేణి కాలరీస్ కార్పొరేట్



సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా ఒక సామాజిక బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఉందని అన్నారు. కావున స్థానికంగా ఉండేటువంటి నిరుద్యోగ యువత ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం రాజేశ్వర్ రెడ్డి, విద్యానంద్ ఐ ఎస్ డి ఎస్ జాయింట్ డైరెక్టర్ ఆర్ డి ఎస్ డి ఈ తెలంగాణ, పీకే చందేల్ ప్రమోద్, అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్ఎస్టిఐ ఆర్, బి నరసింహ ప్రసాద్ ట్రైనింగ్ ఆఫీసర్ ఎన్ఎస్టిఐ వి, హైదరాబాద్, సి గోపీనాథ్ ఐ ఎస్ డి ఎస్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్ఎస్టిఐ వి, హైదరాబాద్, శంకర్ జీఎంవిటిసి మేనేజర్, అశోక్ జీఎంవిటిసి అసిస్టెంట్ ట్రైనింగ్ మేనేజర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## సింగరేణిలో ఉద్యోగం పొందడం అదృష్టం



**మందమర్రి , మార్చి 04(ప్రజాజ్యోతి) :** సింగరేణి సంస్థలో ఉద్యోగం పొందడం అదృష్టమని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఏ. మనోహర్ అన్నారు. సోమవారం మందమర్రి ఏరియాలోని ఎంవిటిసి లో నూతనంగా ఉద్యోగంలో చేరబోయే 40 మంది జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగులకు ఇండక్షన్ ట్రైనింగ్ క్లాస్ జీఎం ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణిలో ఉద్యోగం పొందడం ఎంతో అదృష్టం అని అన్నారు. అదేవిధంగా నూతనంగా ఉద్యోగంలో చేరబోయే వారందరికీ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ ఇండక్షన్ ట్రైనింగ్ క్లాసులు ఐదు రోజులపాటు నిర్వహిస్తామని, నాలుగు రోజులు ఇంటర్నల్ ఫ్యాకల్టీ చే, ఒక రోజు ఎక్స్టర్నల్ ఫ్యాకల్టీచే నిర్వహించబడతాయని అన్నారు. ఈ ట్రైనింగ్ క్లాస్ లలో ఎలాంటి సందేహాలు ఉన్న నివృత్తి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం రాజేశ్వర్ రెడ్డి, శంకర్ ఎంవిటిసి మేనేజర్, అశోక్ ఎంవిటిసి అసిస్టెంట్ ట్రైనింగ్ మేనేజర్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్ర సర్కార్‌కు పూర్తి సహకారం

ప్రదాన మంత్రి నరేంద్ర మోడీ

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి సహకరించండి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

-రూ.56 వేల కోట్ల ప్రాజెక్టులకు శంకు స్థాపనలు, ప్రారంభోత్స వాలు





**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 4, (ప్రజా జ్యోతి)**

తెలంగాణ అభివృద్ధికి కేంద్ర స ర్కార్ అన్ని విధాలుగా సహ కరి స్తుందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. సోమవారం ఆది లాబాద్ లోని ఇందిరా ప్రియద ర్శిని స్టేడియంలో వర్చువల్ వి ధానం లో రూ.56 వేల కోట్ల ప్రా జెక్టులకు ప్రదాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభోత్సవాలు, శంకు స్థాపనలు చేసి జాతి కి అంకితం చేశారు. అనంతరం ఏర్పా టు చేసిన సభలో మోడీ మాట్లా డారు."రాష్ట్రాభివృద్ధికి , తెలం గాణ ప్రభుత్వంకు, సీఎం రేవం త్ రెడ్డికి సంపూర్ణంగా సహకరి స్తామని చెప్పారు. తెలంగాణ లో గడిచిన పదేళ్లలో వేల కోట్ల కుపైగా అభివృద్ధి పనులు ప్రా రంభించామన్నారు. ఎన్‌టీపీసీ రెండో యూనిట్ ప్రారం భించా మని చెప్పారు. దీంతో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ల బిస్తుందని వెల్లడించారు. పేద లు, దళితులు, ఆదివాసీల అ భివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. గత ప దేండ్లలో 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయట పడ్డార ని పేర్కొన్నారు. అంతకు ముం దు తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడా రు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మ ధ్య ఘర్షణవైఖరి ఉంటే రాష్ట్రా భివృద్ధికి ఆటంకం కలుగుతుం దని అన్నారు. కేంద్రంతో ఎలాం టి ఘర్షణ వాతావరణానికి వెళ్ల బోమని స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి ముందుకు వెళ్తామని చెప్పారు. ఎన్నికల సమయంలోనే రాజ కీయాలు అని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధికి సహకరించిన ప్రధా ని మోదీకి కృతజ్ఞతలు తెలిపా రు. ప్రధాని రాకను 4 కోట్ల మం ది ప్రజలు స్వాగతిస్తున్నారని అన్నారు.ఎన్టీపీసీకి రాష్ట్ర ప్రభు త్వం పూర్తిగా సహకరిస్తుందని చెప్పారు. ఎన్టీపీసీ పవర్ ప్రాజె క్టు 4 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాల్సి ఉంది. కానీ 1600 మెగావాట్ల కు మాత్రమే పరిమితిమైందని చెప్పారు. మిగతా 2,400 మెగావాట్ల ఉ త్పత్తికి ఎన్టిపిసికి పూర్తి సహా య సహకారాలు అందజేస్తామ ని చెప్పారు. రాష్ట్రాభివృద్ధికి పెద్దన్నలా ప్రధాని మోదీ సహక రించాలని కోరారు. హైదరాబా ద్ మెట్రోకు, సబర్మతి, మూసీ నదుల అభివృద్ధికి కేంద్రం సహ కరించాలని విజ్ఞప్తి చేశారు. హై దరాబాద్‌లో స్కైవేల నిర్మాణాని కి రక్షణ శాఖ భూములు 190 ఎకరాలు రాష్ట్ర ప్రభుత్వం కు అప్పగించినందు కు సిఎం కృత జ్ఞతలు తెలిపారు. అదిలాబాద్ వీరుల పోరాట యోధులు రాం జీ గోండు, కొమరం భీమ్ ల గడ్డ అని, అభివృద్ధి లో అదిలాబాద్ జిల్లా పూర్తిగా వెనుకబడి ఉంద ని దీనిని అభివృద్ధి పరిచేందుకు అనేక నిధులు అవసరం ఉంద ని కేంద్ర ప్రభుత్వం సహకరించా లని కోరారు. ఆదిలాబాద్ జిల్లాలో పత్తి రైతులు ఎక్కువగా ఉన్నా రని, పత్తిని పండించే రైతుల ను దృష్టిలో పెట్టుకొని ఒక టెక్స్టైల్ పార్క్ ఏర్పాటుకు అనుమతిని ఇచ్చారని దీనికి ప్ర భుత్వానికి కృతజ్ఞతలు తెలి పారు. ఈ ప్రాంతంలో వ్యవసా య అభివృద్ధికి తామ కట్టుబడి ఉన్నామని, త్వరలోనే తుమ్మిడి హెట్టి ప్రాజెక్టును 850 ఎకరా ల లో నిర్మించడానికి రాష్ట్ర ప్ర భుత్వం సిద్దంగా ఉందని, మ హారాష్ట్ర ప్రభుత్వాన్ని మెప్పించి అనుమతులు ఇప్పించాలని కోరారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం వల్ల ఎలాంటి ఇబ్బందులు లేవ ని, ఈ ప్రాజెక్టు ద్వారా లక్ష యా భై వేల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశముందని ఆ యన పే ర్కొన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి పూర్తి సహాయ స హకారాలు అందించాలని కోరా రు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, గవర్నర్ తమిళి సై సౌందర్య రాజన్, ఎంపీ సోయం బాపు రావు, ఎమ్మెల్యే పాయల శంకర్, ప్ర భుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తదితరులు పాల్గొ న్నారు.





## అభివృద్ధి పనులకు భూమిపూజ



**నేరడిగొండ మార్చ్ 4( ప్రజాజ్యోతి ):** నేరడిగొండ గ్రామంలో అంతర్గత సీసీ రోడ్ల అభివృద్ధికి 50లక్షల రూపాయలతో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో, నూతన సీసీ రోడ్డు సైడ్ డ్రైన్ నిర్మాణానికి ముఖ్య అతిథిగా హాజరైన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, భూమి పూజ చేశారు, అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఉన్నటువంటి మౌలిక సదుపాయాల కల్పన నా ముఖ్య ఉద్దేశమని కనీస అవసరాలైనా తాగునీరు, రోడ్లు నిర్మాణాలు చేపడుతామని అన్నారు,గ్రామాల అభివృద్ధికి పార్టీలకు అతీతంగా అందరం కలిసికట్టుగా పని చేసి బోథ్ నియోజకవర్గన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందాం అని అన్నారు,ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాథోడ్ సజన్, వైస్ ఎంపీపీ ఏలేటి మహేందర్ రెడ్డి, విడిసి చైర్మెన్ ఏలేటి రవీందర్ రెడ్డి, బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన సేవా కేంద్రం ఏర్పాటు



**నేరడిగొండ మార్చి 4 (ప్రజా జ్యోతి) :** జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సోమ వారం మండల కేంద్రంలో ప్రజా పాలన సేవా కేంద్రాన్ని ప్రారంభించడం జరి గిందని ఎంపీడీవో రాజ్ వీర్ పేర్కొన్నారు, ప్రజా పాలన సేవ కేంద్రంలో ముఖ్యంగా గృహ జ్యోతి,మహాలక్ష్మి, పథకాలకు సంబం ధించి మార్పులు చేర్పులు ఉంటే ఆరు గ్యారెంటీ ల ప్రభుత్వ పథకాలకు సంబం ధించి ఈ సేవ కేంద్రాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు.

## నామకరణ మహోత్సవ కార్యక్రమంలో హాజరైన గద్వాల పట్టణ రియల్ ఎస్టేట్ సభ్యులు



గద్వాల్ ( ప్రజాజ్యోతి)మార్చి 04:

గద్వాల జిల్లా కేంద్రంలోని హరిత హెూటల్ టూరిజంలో జరిగిన సైకిల్ షాప్ తిమ్మప్ప మనమరాలి నామకరణ మహెూత్సవ కార్యక్రమంలో. గద్వాల పట్టణ రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కొత్తపల్లి ఆంజనేయులు (అంజి) మరియు రియల్ ఎస్టేట్ సంఘం సభ్యులు ఎస్ వి ఆర్ రాజు యాదవ్,స్వామి నాయుడు,నెంబర్ నరసింహ, ప్రకాష్, నరేందర్,నరేష్,శంకర్ హాజరై చిన్నారికి మరియు తల్లిదండ్రులకు అక్షింతలు వేసి ఆశీర్వదించి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతోను వర్ధిల్లాలని దీవించడం జరిగింది.

## శక్తిపీఠంలో మహాశివరాత్రి ఉత్సవాలు



అలంపూర్ (ప్రజాజ్యోతి ప్రతినిధి) మార్చి 04 :

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ లోని అయిదవ శక్తిపీఠమైన జోగు లాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలలో సోమవారం నుంచి మహాశి వరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉదయం అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన, వస్త్రాలంకరణ తదితర పూజలు నిర్వహించారు. ఉత్స వాల్లో భాగంగా మహాశివరాత్రి రోజు మహా కుంబాభిషేకం పూజా కార్యక్ర మాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈ ఓ ఆర్.పురెందర్ కుమార్ తెలిపారు.

## మా భూమి సమస్య పరిష్కరిస్తారా?

### లేదా పురుగుల మందు తాగాలా? అంటూ ఓ మహిళ హల్‌చల్



అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మార్చి 04 :

జోగులాంబ జిల్లా అలంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండలం రామాపురం గ్రామానికి చెందిన గోకారం బి. మాట్లాడుతూ,రెవెన్యూ అధికారులు తన భూమిని, ప్రభుత్వ భూమిగా రికార్డులో ఎక్కించారని, దాని తొలగించాలని దాదాపు సంవత్సరం నుండి మండల ఆఫీసులకు, కలెక్టర్ ఆఫీసులకు ,తిరిగి తిరిగి విసుగు చెందడంతో తహసిల్దారు,కలెక్టర్, ఎవరు కూడా పరిష్కరించక పోవడంతో ఓ మహిళ పురుగుల మందు డబ్బాతో సోమవారం కలెక్టర్ కార్యాలయంలో హల్‌చచేసింది.మందు డబ్బా పట్టుకుని ఉండగా గమనించిన పోలీసులు ఆమెను అడ్డుకున్నారు.గోకారం బి. సర్వే నంబర్ 416 లో ఎకరం భూమి ఉంది. అయితే దానిని ఇంతకు ముందు ఉన్న ప్రభుత్వంలో నా భూమిని, ప్రభుత్వ భూమిగా రికార్డులోకి అధికారులు ఎక్కించారు.తన భూమిని అధికారులు తప్పుగా ప్రభుత్వ భూమిగా రాశారని, దానిని నా పేరు మీద మార్చాలని ఎన్నిసార్లు తహసిల్దార్, అదనపు కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరిగినా, పట్టించుకోవడంలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం తన భూమిని, తన పేరట ఎక్కించాలని , నాకు న్యాయం చేసే వరకు నేను ఇక్కడ నుండి వెళ్ళను అనడంతో, అదనపు కలెక్టర్ , రెవెన్యూ అధికారులు, నీకు త్వరలోనే న్యాయం చేస్తామని అధికారులు నచ్చ చెప్పారు.

## కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు?

### పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన డీఈసీ బృందం

గద్వాల/ మల్దకల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి) మార్చి 04 :

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని జిల్లా డీఈసీ కన్వీనర్ , డిఐఈఓ ఎం హృదయ రాజు , సభ్యులు పద్మావతి మేడం సందర్శించి ఏర్పాట్ల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. సోమవారం ఇంటర్మీడియట్ పరీక్షల్లో భాగంగా మొదటి సంవత్సరం పొలిటికల్ సైన్స్, మ్యాథమెటిక్స్ , బోటనీ పరీక్ష జరిగినట్లు ఈ పరీక్షలకు గాను మొత్తం 115 విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 111 మంది హాజరైనట్లు 4 గురు గైర్హాజరు అయినట్లు చీఫ్ సూపర్డెంట్ నరసింహులు, మరో డిపార్ట్మెంటల్ అధికారి సత్యనారాయణ తెలిపారు.

## ఆశా కార్యకర్తకు ఆసరాగా నిలిచిన మిత్ర ఫౌండేషన్ సభ్యులు

కల్వకుర్తి మార్చి4( ప్రజా జ్యోతి)



కల్వకుర్తి పట్టణానికి చెందిన ఎదురే ప్రశాంతి అని ఆశ కార్యకర్త గత కొన్ని రోజుల నుంచి అనారోగ్య సమస్యలతో బాధ పడుతుందని విషయం తెలుసుకున్న మిత్ర ఫౌండేషన్ సభ్యులు సోమవారం వారి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆ కుటుంబానికి మిత్ర ఫౌండేషన్ ద్వారా 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ సందర్భంగా మిత్ర ఫౌండేషన్ అధ్యక్షులు చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు అండగా నిలబడేందుకే మిత్ర ఫౌండేషన్ ఏర్పాటు చేశామని మా మిత్ర ఫౌండేషన్ అందరి సహకారంతో నిరుపేద కుటుంబాలకు చేయూతనిస్తున్నామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మిత్ర ఫౌండేషన్ సభ్యులు ఉన్నారు.

# మహాశివరాత్రి, మహా కుంభాభిషేకం మహోత్సవములలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మార్చి 04 :



మహా శివరాత్రి , మహాకుంబాభిషేకం మహెూత్స వములు 2024 ఘనం గా నిర్వహించేందుకు సంబంధిత శాఖ అధికారులు సమన్వయంతో పని చేసే విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ అధికారులకు ఆదేశించారు. సోమవారం ఐ.డి.ఓ.సి కాన్ఫరెన్స్ హాల్ నందు మహాశి వరాత్రి బ్రహ్మోత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాదాయ, మున్సిపల్, పోలీసు , విద్యుత్తు, వైద్య ఆరోగ్యశాఖ, రోడ్లు భవనాలు, తదితర శాఖల అధికారులతో ఏర్పాట్ల విషయమై జిల్లా కలెక్టర్ చర్చించారు. ఈ సంద ర్భంగా అయన మాట్లాడుతూ, మహాశివరాత్రిని పురస్కరించుకొని అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి దర్శనం కోసం వస్తారు కనుక అందుకు అనుగుణంగా ఆలయం లో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు ఆదేశిం చారు. 12 సం.లకు ఒకసారి వచ్చే మహా కుంబా భిషేకము కార్యక్రమములు ఈ నెల 4వ తేది నుండి 8వ తేది వరకు నిర్వహించే ఉత్సవాల సందర్భముగా 8వ తేది శుక్రవారము రోజు మహా శివరాత్రి మరియు మహా కుంబా భిషేకము మహేత్సవమును దర్శనార్థమై విచ్చే యు భక్తులకు ఎలాంటి అసౌ కర్యం కలుగకుండా క్యూలైన్లు ఏర్పాటు చేయాలని ,దర్శనం అయ్యి తిరిగి వెళ్ళే వరకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా త్రాగు నీరు , పార్కింగ్ , నిరంతర విద్యుత్ , వైద్య సదుపా యం ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహా శివరాత్రి మరియు మహా కుంబాభిషేకము మహే త్సవమును నాడు ఎలాంటి తోపులాట జరుగకుండా, తుంగభద్ర నది పుష్కర ఘాట్ నందు ఏలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరుగకుండా పకడ్బందీగా పోలీ సు బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఏమైనా సమస్యలు తలెత్తుతే అలంపూర్ ఎస్.ఐ 8712670285, సి.ఐ 8712670286 మరియు అత్యావసర సేవలకు దేవా దయ శాఖ ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నెంబర్ 0850 2241327కు భక్తులు సంప్ర దించాలని అన్నారు. ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 102, 108 వాహనలను దేవాలయం వద్ద ఏర్పాటు చేయలన్నారు. హెల్త్ క్యాంపు నందు ఓ.ఆర్.ఎస్ ప్యాకేట్స్, అవసరమైన మందులతో పాటు మెడికల్ ఆఫీసర్, ఆశ, ఎ.యెన్.ఎం లను 24 గంటలు అందుబాటులో ఉంచాలన్నారు. తుం గభద్ర నది పుష్కర ఘాట్ నం దు ప్రమాదాలు జరగ కుండా ముందస్తుగా గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయా లని మత్స్య శాఖ అధికారులకు ఆదేశించారు. అలంపూరు చౌరస్తా నుండి అలంపూరు వరకు 03 బస్సులను, మరి యు కర్నూలు నుండి అలంపూరు వరకు 07 అధనపు బస్సులను నడిపించాలని డిపో మనేజేర్ కు ఆదేశిం చారు. మున్సిపల్ శాఖ అద్వర్యంలో పరిశుద్యం తో పాటు విధి దీపాలు నిరంతరం వెలిగించాలని, ఆల య ము పరిసరాలలో చెత్త కనపడకుండా ఎప్పటికపుడు శుబ్రపరిచి, బ్లీచింగ్ పౌడర్ వేయాలని మున్సిపల్ సిబ్బం దిని ఆదేశించారు. ఫైర్ ఇంజన్ ఏర్పాటు చేయా లని అగ్నిమాపక సిబ్బందికి ఆదేశిం చారు. ప్రధాన రహదా రిపై రోడ్డుపై తీసిన గుంతలను మరమతులు చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశించారు.ఈ సమా వేశంలో ఈవో పురెందర్ డిఎంహెచ్ ఓ శశికళ , మిషన్ భగీరథ శ్రీధర్ రెడ్డి, డి.ఎస్.పి కే.సత్యనారాయణ, ఆర్.టి.సి డి.ఎం మంజుల,వివిధశాఖలఅధికారులు లు పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్‌లో బీజేపీ గెలుపు పక్కా డీకే అరుణ

- కార్యకర్తలే బీజేపీకి బలం.. బలగం
- అన్ని వర్గాలను గురించి ఆలోచిస్తున్న మోదీనీ మనం నిలబెట్టుకోవాలి
- కార్యకర్తలు ఐక్యమత్యంతో పనిచేస్తే విజయం ఖాయం

మహబూబ్ నగర్ మార్చి 4 ( ప్రజా జ్యోతి బ్యూరో )




కేంద్ర ప్రభత్వ పథకాల అమలు, అయోధ్య రామ మందుర నిర్మాణం, రామ రాజ్య స్థాపనకు ప్రధాని మోదీ చేస్తున్న కృషి బూత్ స్థాయిలోని ప్రజల్లోకి కార్యకర్తలే తీసుకెళ్లాలని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నా రు. సోమ వారం దేవరకద్ర నియోజకవర్గ సన్నాహక సమావేశంలో ఆమె మాట్లాడుతూ వచ్చేపార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా నాయకులు, ప్రతి కార్యకర్త పని చేయాలని పిలుపు నిచ్చారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపస్తున్న నేపథ్యంలో అసెంబ్లీ ప్రవాస్ యోజన, దేవరకద్ర నియోజకవర్గస్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని బూత్ స్థాయి కమిటీల నియామకాలు, పార్టీ క్షేత్రస్థాయిలో బలోపేతానికి కావాల్సిన సహాయ సహకారాలపై ప్రధానంగా చర్చించారు. పార్టీ ముఖ్య నేతలు బూత్ స్థాయిలో పార్టీ బలోపేతం చేసేలా ప్రణాళికబద్ధంగా పని చేయాలని సూచించారు. కరోనా పరిస్థితుల్లో మోదీ వాక్సిన్, రేషన్ ఇచ్చి ఆదుకున్న విషయాలను ప్రజలకు తెలియజేయా లన్నారు. మోదీ ఋణం తీర్చు కోవాల్సిన ఆవశ్యకతను వివరించి మన వైపు తిప్పుకోవాలనీ ప్రతి కార్యకర్త భవిష్యత్ లో కాలర్ ఎగరేసుకుని తలెత్తుకొని జీవించాలంటే కేంద్రంలో మన పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ తెలంగాణ జనరల్ సెక్రటరీ, క్లస్టర్ ఇంచార్జి బంగారు శృతి, మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే ఇంచార్జ్ ప్రశాంత్ రెడ్డి, అసెంబ్లీ కన్వినర్ రమేష్, పార్లమెంట్ ఫుల్ టైమర్ బుడ్డన్నతో పాటు పలువురు బీజేపీ ముఖ్యనేతలు పాల్గొన్నారు.

## పోలీసుల గౌరవం మరింత పెంచే విధంగా కృషిచేయాలి : జిల్లా ఎస్పీ హర్షవర్ధన్



మహబూబ్ నగర్ మార్చి 4 ( ప్రజా జ్యోతి బ్యూరో )

నాణ్యమైన పోలీసు వ్యవస్థను జిల్లా ప్రజలకు అందించి పోలిసుల గౌరవం మరింత పెంచే విధంగా కృషిచేయాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యలములో ప్రజా పిర్యాదులలో భాగంగా, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పిర్యాదుదారులు హాజరై సమస్యలను ఎస్పీకి తెలియజేసి అర్జిలను సమర్పించారు.వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి ఫిర్యదుదారులకు సత్వరమే న్యాయం చేయాలని ఆదేశించారు. సామాన్య ప్రజలకు పోలీసు అండగా ఉండాలని వారితో స్నేహబావంగా మేసులు కోవాలని తెలిపారు, శాంతి భద్రతలను విఘాతం కల్గించే వారిపట్ల కఠీనంగా చట్టరీత్యా చర్యలుంటాయని సూచించారు. పోలీసుల సహాయం కావాలనుకున్నవారు పోలీసు స్టేషన్ లో నిర్బయంగా ధరాఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. అనుమాస్పదన వ్యక్తులు కనబడినా, సంఘ వ్యతిరేక చర్యలు జరుగుతున్నాయని ద్రుష్టికి వస్తే వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేయాలని అన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రికు ఘనమైన స్వాగతం పలుకుదాం : ఎమ్మెల్యే యెన్నం

మహబూబ్ నగర్ జిల్లా (ప్రజాజ్యోతి) మార్చి 04 :




రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డికి ఘనమైన స్వాగతం పలుకుదాం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత తొలిసారిగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి ఈనెల ఆరవ తేది సాయంత్రం నాలుగు గంటలకి స్థానిక యంవియస్ కళాశాల మైదా నంలో జరిగే ప్రజాదీవెన సభలో పాల్గొంటున్నారని ఆయన తెలిపా రు.రాష్ట్ర ముఖ్యమంత్రిగా మన జిల్లా బిడ్డ ఉండడం ఈ జిల్లాకు ఎంతో గర్వకారణం అని ఆయన అన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ అభివృద్ధికి ఆయన కృత నిశ్చయంతో ఉన్నారని, అన్ని రంగాలలో మహబూబ్ నగర్ ను విశేషంగా అభివృద్ధి చేస్తారని ఆయన తెలిపారు. మహబూబ్ నగర్ అభివృద్ధిని కాంక్షించే మన బిడ్డ తొలిసారిగా జిల్లా కేంద్రానికి వస్తున్న సందర్భంగా ఉమ్మడి మహబూబ్ నగర్ వ్యాప్తంగా ఉన్న యువత, సంఘ సంకర్తలు, విద్యావంతులు, మహిళలు, రేవంత్ రెడ్డి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని మన ప్రియతమ ముఖ్య మంత్రి కి అపురూపమైన, ఘనమైన స్వాగతం పలకాలని, అందు కోసం బహిరంగ సభకు స్వచ్ఛందంగా తరలి రావాలని, నియోజక వర్గం ఎమ్మెల్యే గా కోరుతున్నాను అని ఆయన ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, ఐ ఎన్ టి యు సి రాములు యాదవ్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, సిజె బెనహర్, జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు అవేస్, సేవాదళ్ సభ్యులు వెంకట లక్ష్మి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ నేతకే మహబూబ్ నగర్ పార్లమెంట్ సీటు

### – ఆశాభావం వ్యక్తం చేసిన బండారి శాంతికుమార్

మహబూబ్ నగర్ మార్చి 4 ( ప్రజాజ్యోతి బ్యూరో )



బీజేపీ పార్లమెంట్ అభ్యర్థుల మొ దటి జాబితా విడుదల కాగా అందులో తెలంగాణకు 9 స్థానాల ను ప్రకటించారు. కానీ మహ బూబ్ నగర్ స్థానాన్ని ఇంకా ప్రకటించలేదని బీజేపీ రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్ తెలిపారు. 65% బీసీలు ఉన్న మహబూబ్ నగర్ పార్లమెంట్లో బీసీ అభ్యర్థికి టిక్కెట్ ఇస్తే గెలిచే అవకాశం ఎక్కువగా ఉంటుంది, ఉన్నాయని అందుకే ఈ అంశాన్ని అధిష్ఠానం పరిశీలిస్తోంది కాబట్టే మహబూబ్ నగర్ పార్లమెంట్ స్థానం విషయంలో వారి నిర్ణయాన్ని పెండింగులో ఉంచారని అన్నారు. ఈ నేపథ్యంలో బీసీ అభ్యర్థి అయిన నేను అనగా బండారి శాంతికుమార్ కే మహబూబ్ నగర్ సీట్ వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ అంటేనే సంక్షేమం ఎమ్మెల్యే యెన్నం

మహబూబ్ నగర్ మార్చి 4 ( ప్రజా జ్యోతి బ్యూరో )



కాంగ్రెస్ పార్టీ అంటేనే సంక్షేమం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పాలమూరు న్యాయ యాత్రలో భాగంగా ఈ రోజు పోతన్ పల్లి, మాచన్ పల్లి లో జరిగిన సమావేశంలో సి డబ్లు సి ప్రత్యేక ఆహ్వానితులు కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి చల్లా వంశీ చంధర్ రెడ్డి తో కలిసి ఆయన పాల్గొని ప్రసంగించారు. అంతకుముందు గ్రామంలోని అంబెద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, ఇచ్చిన మాట నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, వాగ్దానాలు ఇచ్చి వాటి సాకారం కోసం నిరంతరం పనిచేసే నాయకత్వం ఇప్పుడు రాష్ట్రంలో ఉంది అని నాడు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నలబై ఎనిమిది గంటలలోపే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం తో పాటు పేదల ఆరోగ్య పరిరక్షణ కోసం ఆరోగ్య శ్రీ 10 లక్షల వరకు కార్పోరేట్ వైద్యం ఉచితంగా అందించే మహత్తర కార్యక్రమం ప్రారంభించాం అని ఆయన చెప్పారు. గత పది సంవత్సరాల లో బిఆర్ఎస్ కేవలం 25 వేల ఉద్యోగాలు ఇస్తే, కేవలం మూడు నెలలో 35 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని ఈ రోజు ఐదు వేల ఉద్యోగాలను నిరుద్యోగులకు గౌరవ ముఖ్యమంత్రి ఉద్యోగ పత్రాలను అందిస్తున్నారని ఆయన చెప్పారు. పోతన్ పల్లిలో వచ్చే విద్యా సంవత్సరం పదవతరగతి కోసం వేరే గ్రామానికి ఈ గ్రామంలోని విద్యార్థులు వెళ్ళకుండా ఈ గ్రామంలో నే పదవతరగతి చదువుకొనేందుకు తరగతి గదులు నిర్మిస్తామని ఆయన హామి ఇచ్చారు. మహబూబ్ నగర్ అన్ని రంగాలలో అభివృద్ధిలో దూసుకుపోతుంది అని, అందులో భాగంగానే పాలమూరు యూనివర్సిటీకి వంద కోట్ల నిధులను కాంగ్రెస్ పార్టీ అధి కారంలోకి రాగానే తెచ్చి పాలమూరు యూనివర్సిటీ ని మన పిల్లల కోసం అభివృద్ధి చేస్తున్నాం అని, ఇక పెద్ద పెద్ద చదువులకోసం దూర ప్రాంతాలకు మన పిల్లలు వెళ్ళవల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. గొర్రెల కోసం కట్టిన డిడిలను వీలైనంత త్వరలో వారి అకౌంట్లలో వేస్తున్నారని ఆయన తెలిపారు.అనంతరం బిఆర్ఎస్ పార్టీ నుంచి పోతన్ పల్లిలో 50 మంది, మాచన్ పల్లిలో 60 మంది నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే సమ క్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కమీషన్ చైర్మెన్ ఒబేదుల్లా కొత్వాల్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, మహబూబ్ నగర్ మున్సిఫల్ చైర్మెన ఆనంద్ గౌడ్, యంపిటిసి మణెమ్మ, కాంగ్రెస్ నేతలు ఎన్ పి వెంకటేష్, మాజీ జిల్లా మహిళా అధ్యక్షురాలు బెక్కరి అనిత, మారేపల్లి సురేందర్ రెడ్డి, మల్లు నర్సింహా రెడ్డి, సిజె బెనహర్, లింగం నాయక్, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, భరత్ రెడ్డి, మాధవ రెడ్డి, గోవింద్ యాదవ్, శేఖర్ రెడ్డి, ఖాధర్, మహ్మద్ ఖాజా, మాచన్ పల్లి రాజు మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడి ఇంట్లో వెలుగులు నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



**గార్ల,మార్చి 04(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గృహ జ్యోతి కార్యక్రమాన్ని ఈరోజు గార్ల మండల కేంద్రంలో జడ్పిటిసి సభ్యులు శ్రీమతి జాటోత్ ఝాన్సీ లక్ష్మీ, ఎంపీపీ బట్టు నాగరాజు, ఎంపిటిసి సభ్యులు మాలోత్ వెంకట్ లాల్ ,గార్ల మండలం కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణ గౌడ్ ,విద్యుత్ శాఖ అధికారి మహేంద్ర బాబు తో కలిసి జీరో కరుంట్ బిల్లును లబ్ధిదారులకు అందజేశారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో భాగంగా ఈరోజు గృహ జ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని రాబోయే రోజుల్లో ఇచ్చిన హామీలన్నిటిని నెరవేర్చి పేద ప్రజల బతుకులు వెలుగులు నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని వారన్నారు, ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది మరియు లైన్ మెన్లు,అసిస్టెంట్ లైన్మెన్లు సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా చట్టాలపై

* అవగాహన సదస్సు..



**మరిపెడమార్చి04(ప్రజా జ్యోతి):** మహిళా హక్కులు చట్టాలపై ప్రతి మహిళకు అవగాహన కలిగి ఉండాలని అంగన్వాడి అబ్బాయి పాలెం సెక్టర్ సూపర్వైజర్ విజయ అన్నారు. సోమవారం మండలంలోని అబ్బాయి పాలెం గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళా సదస్సు నిర్వహించారు. మహిళలకు చట్టసభలలో 33 శాతం రిజర్వేషన్ కల్పించారనీ తెలిపారు. మహిళలపై వేధింపులు దాడులు దౌర్జన్యాలు జరిగినప్పుడు, షిటీం పోలీస్ శాఖకు ఫిర్యాదు చేయడంతోరక్షించ బడతారన్నారు.సమాజంలో పురుషులతో సమానంగా మహిళలకు అన్ని హక్కులు ఉన్నప్పటికీ వాటిని వినియోగించుకోలేక పోతున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కామెంట్ల విజయకాంత, అలవాల సరస్వతి, ధారావత్ లలిత, డ్వాక్రా సంఘాల మహిళలు తదితరులు ఉన్నారు.

## కోటగుళ్ళ కు రూ. 40 వేల విలువ గల వంట పాత్రల బహూకరణ



**భూపాల్ పల్లి టౌన్, ప్రజా జ్యోతి, మార్చి 4.** భూపాలపల్లికి పట్టణానికి చెందిన చెందిన సింగరేణి ఉద్యోగి తిప్పర్తి లత-భాస్కర్ రెడ్డి దంపతులు రూ.40 వేల విలువగల వంట పాత్రలను కాకతీయ కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళకు బహూకరించారు. ఈ సందర్భంగా లత - భాస్కర్ రెడ్డి దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అర్చకులు గంగాధర్ వారికి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయానికి వంట పాత్రలు బహూకరించిన దంపతులకు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీపీ రాణి భాయ్



**భూపాలపల్లి బ్యూరో మార్చి 4 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అరు గ్యారెంటిల సేవా కేంద్రాన్ని మండల పరిషత్ కార్యాయంలో సోమవారం ఎంపీపీ బి. రాణీ బాయి రిబ్బిన్ కట్ చేసి ప్రారంభిచారు. ఇందిరమ్మ రాజ్యం లో ప్రజాపాలన అరు గ్యరెంటిల అమలు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐ టీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు సేవా కేంద్రం ప్రారంభించామని ఎంపీపీ బి. రాణీబాయి అన్నారు. మహాదేవపూర్ మండల ప్రజలకు ఇందిరమ్మ పాలన, అరు గ్యారెంటీ లలోని సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వ అధికారులు ఎంపీటీసీ సభ్యులు స్వచ్ఛంద సంస్థలు కార్యకర్తలు కృషి చేస్తారని ప్రజాపాలన గ్రామ సభ రోజు గ్రామంలో లేని వారు వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు దరఖాస్తు చేసుకోవాలని ప్రజాపాలన దరఖాస్తు లో తప్పులను సరిచేసి నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు సేవా కేంద్రం ఏర్పాటు చేశామని ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎంపీపీ బి. రాణీబాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అకుతోట సుధాకర్, ఎంపిఓ ప్రసాద్, కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీధర్, సిబ్బంది అరుణ్ కుమార్, శ్రీహరి, శ్రీకాంత్, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి ఆర్డీఓ గా బాధ్యతలు స్వీకరించిన మంగిలాల్

**భూపాల్ పల్లి టౌన్, ప్రజా జ్యోతి ,ఫిబ్రవరి 4:** భూపా లపల్లి ఆర్డీఓ మంగిలాల్ సోమవారం విధుల్లో చేరా రు. లోక్ సభ ఎన్నికల బదిలీల్లో భాగంగా భద్రాచ లంలో పని చేస్తున్న ఆయన ఇటీవల భూపాల పల్లి జిల్లాకు నియమితు లయ్యారు. విధుల్లో చేరిన అనంతరం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాను మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందచేశారు.

# దర్జాగా దందా.. అధికారుల అండ

- వైన్స్ షాపు యాజమానుల సిండికేట్ వ్యాపారం
- ప్రభుత్వ ఆశయానికి తూట్లు
- మామూళ్ళ మత్తులో ఎక్సైజ్ అధికారులు
- మద్యం అంత బెల్ట్ షాపులకు తరలింపు
- సీసా పై ఇరువై రూపాయలు అదనంగా వసూలు



సీసాపై ౨౦రూపాయలు అదనంగా వసూలు...


మద్యం అంత బెల్ట్ షాపులకు...

**ఇనుగుర్తి మార్చి 04 (ప్రజా జ్యోతి):** మండలంలోని వైన్స్ షాపు యాజమానులు కొత్త దందాకు తెరలేపారు.ప్రభుత్వం బెల్ట్ షాపులు లేకుండా చేయాలని ఆశయంతో ఉంటే ఎక్సైజ్ అధికారులు,వైన్స్ షాపు యాజమానులు దానికి విడ్డూరంగా వ్యవహరిస్తున్నారు.మద్యం అంత బెల్ట్ షాపులకు తరలించి మందు బాబులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. గతంలో మద్యం సీసాలపై స్టికర్,స్టాంపులు వేసి బెల్ట్ షాపులకు తరలించేది.ప్రభుత్వం బెల్ట్ షాపులను నియంత్రించాలనే సంకల్పంతో స్టికర్ దందాకు చరమ గీతం పాడింది.కాని వైన్స్ షాపు యాజమానులు ఎక్సైజ్ అధికారులతో కుమ్మక్కై ప్రభుత్వ ఆశయానికి తూట్లు పొడుస్తూ మద్యం అంత బెల్ట్ షాపులకు తరలిస్తున్నారు.

వైన్స్ షాపు నిర్వాహకుల అగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది.అనే వివర్శలు వ్యక్తమవుతున్నాయి.బెల్ట్ షాపు నిర్వాహకుల నుండి ఒక సీసాపై 20 రూపాయలు అదనంగా వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.వైన్స్ లో లైట్ బీరు దొరకాలంటే పెద్ద అదృష్టంగా భావిస్తున్నారు

వైన్స్ షాపు యాజమానులు మందు ప్రియులకు కావలసిన మద్యం ఇవ్వకుండా బెల్ట్ షాపులకు తరలిస్తున్నారు.బెల్ట్ షాపులకు మందు అమ్మడానికి వెనుక గదిలో కౌంటర్ ఏర్పాటు చేసి తతంగం అంత నడిపిస్తున్నారు.దీంతో షాపులోని సిబ్బంది పై కస్టమర్లు గొడవలకు దిగిన పరిస్థితులు కూడా ఉన్నాయి

### బెల్ట్ షాపులపై రైడర్స్ ఎక్సైజ్ అధికారులా.. వైన్స్ షాపు నిర్వాహకుల..?

బెల్ట్ షాపులపై రైడింగ్,దాడులు ఎక్సైజ్ అధికారులు, పోలీసులు మాత్రమే నిర్వహిస్తారు.కాని దానికి విడ్డూరంగా వైన్స్ షాపు యాజమానులు ప్రత్యేక ప్రైవేటు టీం గా ఏర్పాటు చేసి బెల్ట్ షాపులపై దాడులు నిర్వహిస్తున్నారు.వేరే మండలం నుంచి మద్యం తెచ్చిన,అమ్మిన బెల్ట్ షాపుల నుంచి ప్రైవేటు టీం వైన్స్ షాపు కు మద్యం తరలిస్తున్నారు.ఎక్కువ మాట్లాడితే అదే ఎక్సైజ్ అధికారులతో కేసులు నమోదు చేస్తాం అంటూ బెల్ట్ షాపు నిర్వాహకులను బెదిరిస్తున్నారు.ఈ తతగం అంత ఎక్సైజ్ అధికారులకు తెలుసా,తెలువనట్లు నటిస్తున్నారో అర్థం కాని పరిస్థితి.ఇప్పటికైన సంబందిత అధికారులు, మద్యం షాపు యాజమానులపై చర్యలు తీసుకుంటారో లేదో వేచిచూద్దాం

### వైన్స్ షాపు యాజమానిపై చర్యలు తీసుకుంటాం..బిక్షపతి.గూడురు ఎక్సైజ్ సిఐ

బెల్ట్ షాపులను దాదాపుగా బంద్ చేయించాం.బెల్ట్ షాపు నడపడానికి ఎలాంటి అనుమతులు లేవు.సీసా పై 20రూపాయలు అదనంగా వసూలు చేయడం నేరమే.ప్రైవేటు వ్యక్తులతో బెల్ట్ షాపులపై దాడి చేసే అధికారం వైన్స్ షాపు నిర్వాహకులకు లేదు.వైన్స్ షాపు నిర్వాహకులు బెల్ట్ షాపుకు మద్యం తరలిస్తూ,మందు బాబులకు ఇబ్బందులకు గురి చేస్తే దర్యాప్తు చేసి తప్పకుండా చర్యలు తీసుకుంటాం

## నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



**గార్ల,మార్చి04(ప్రజా జ్యోతి):** గార్ల మండలం పరిధి లో గోపాలపురం లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం వరంలా మారిందని గోపాలపురం ఎంపీటీసీ ధనియాకుల రాజకుమారి అన్నారు. గార్ల మండల పరిధిలోని గోపాలపురం గ్రామపంచాయతీ లో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 36 లక్షల 14వేల రూపాయలతో నిర్మిస్తున్న మన ఊరు మనబడి ప్రహరీ గోడ కిచెన్ టాయిలెట్ సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం ధనియాకుల రాజకుమారి భూమి పూజ చేసి ప్రారంభించారు. అనంతరం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో ప్రారంభించిన నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు సబ్బండ వర్గాల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ప్రజా పాలన ద్వారా దరఖాస్తు చేసుకున్న ఆరు గ్యారంటీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం 5 లక్షల కవరేజి మహాలక్ష్మి కింద రూ.500కే గ్యాస్ సిలిండర్గృహజ్యోతి కింద 200 యూనిట్ల లోపు ఉచిత కరెంట్ ను ప్రారంభించిందని కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీలను నమ్మే ప్రజలు తమకు అధికారం ఇచ్చారని.. అందుకే ఆర్థిక ఇబ్బందులున్నా చిత్తశుద్ధితో ఒక్కో పథకం తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి . అమలు చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏఈ శ్రీనివాస్ స్పెషల్ ఆఫీసర్ వేణుగోపాల్ రెడ్డి కార్యదర్శి సరస్వతి వీరయ్య మేస్త్రి హెచ్ఎం పద్మ పిఎస్ హెడ్మాస్టర్ రామచంద్రు గ్రామ పెద్దలు కొండలరావు ,ఉపేందర్, రుక్మా రావు, కొండల రావు, గోస్ నగేష్, శ్రీనివాస్, రామకృష్ణ, సుమంత్, హనుమంతరావు, ఎర్రబోయిన శీను, మీగడ శీను, మాధవరావు,బిక్షం, శంకర్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు




**గార్ల,మార్చి04(ప్రజా జ్యోతి):** గార్ల మండలంలోని ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్నటువంటి తొమ్మిదవ తరగతి విద్యార్థిని ,విద్యార్థులకు తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ,విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో కుంట హారిక ,పూనేం పూజిత, ఎస్.కె అనాజ్ మరియు నవ్య లకు ఆంగ్ల నిఘంటువులు అందజేశారు.ఈ కార్యక్రమంలో తెగ రాష్ట్ర కార్యదర్శి గంగావత్ శ్రీనివాస్ నాయక్, తెలంగాణ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మాలోత్ శివ నాయక్, డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ ,మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగావత్ భాస్కర్ నాయక్, తెగ ఖమ్మం జిల్లా అధ్యక్షులు బాదావత్ శ్రీను,పాఠశాల ప్రధానోపాధ్యాయులు పొట్ల నాగేశ్వరరావు, ఎస్ వెంకటేశ్వర్లు,సంఘు నాయకులు శ్రీనివాస్ , రాంచందర్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే కాంగ్రెస్ ధ్యేయం

- కాంగ్రెస్ మరిపెడ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి



**మరిపెడ మార్చి 4 (ప్రజా జ్యోతి ):** కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తోందని, అందులో భాగంగానే ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా. రాంచంద్రునాయక్ చొరవతో గ్రామాల్లో అంతర్గత రహదారులు వేస్తున్నట్లు కాంగ్రెస్ మరిపెడ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి అన్నారు. సోమవారం మరిపెడ మండలంలోని ఉల్లేపల్లి రెవిన్యూ పరిధిలోని లూనావత్ తండాలో కాంగ్రెస్ నాయకుడు లూనావత్ వెంకన్న ఆధ్వర్యంలో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్బంగా వెంకన్నమాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రునాయక్ చొరవతో ఎం ఆర్ ఎం జి ఎస్ నిధులు రూ.5లక్షలతో ఈ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలు పదేళ్లుగా అణచివేతకు గురై తట్టుకోలేక మార్పు కోరుకున్నారని అన్నారు. కాంగ్రెస్ అంటేనే నమ్మకం అని, కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని, అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే 4గ్యారంటీలను అమలు చేసిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రవాణ సౌకర్యం, వానా కాలంలో బురద రహదారులు ఉండకుండా అంతర్గత రహదారులు కూడా వెను వెంటనే నిర్మిస్తుందన్నారు.ప్రజలకు ఎల్లప్పడు అందుబాటులో ఉంటూ పని చేయటమే తమ లక్ష్యమన్నారు. భవిష్యత్ లో గ్రామస్తులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించేలా కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో లూనావత్ తండా కాంగ్రెస్ నాయకులు లూనావత్ వెంకన్న, లక్పతి, హట్టి నాయక్, బిక్షం బానోతు బిక్షం బానోతు శంకర్, బానోతు బిల్లు, రెడ్డి జత్రం,బద్రు,రవి,బానోతు సైదులు, లింగ కాంగ్రెస్ నాయకులు బొడ్డు వెంకన్న మద్దోజు, మురళి మాలోతు బిక్కు తదితరులు పాల్గొన్నారు.

## ఈశ మిరప సీడ్ తో రైతుకు అధిక దిగుబడులు




రీజినల్ మేనేజర్, నరేష్ కుమార్

**శాయంపేట మార్చి 4 ప్రజా జ్యోతి:** ఈశ అగ్రి సీడ్ హైదరాబాద్ వారి మిరప రకం ఈశ 5186 తో రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని తెలంగాణ రీజినల్ మేనేజర్ ఎన్ నరేష్ కుమార్, కంపెనీ డిస్ట్రిబ్యూటర్ భగవతి సీడ్స్, పెస్టిసైడ్స్ యజమాని అమ్మ జగన్ తెలిపారు. మండలంలోని పెద్దకోడేపాక గ్రామంలో సోమవారం రైతులతో క్షేత్ర పర్యటన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కొంతమంది రైతులు ఈశ 5186 రకం మిర్చి తోటను పెట్టి ఎకరానికి 40 క్వింటాళ్లు మిర్చి పండించినట్లు తెలిపారు. అన్ని రకాల అంటువ్యాధులను తట్టుకునే శక్తి ఈ సీడ్ కు ఉన్నట్లు తెలిపారు. ఏపుగా మొక్కలు పెరిగి, మిర్చి కాయలు అధికంగా కాస్తాయని స్పష్టం చేశారు. రైతులు ఒక్కసారి ఈ సీడును గనుక వాడి చూస్తే మర్చిపోలేరని తెలిపారు. వేరే మిర్చి నారుమల్లకు మా కంపెనీ నారుమల్లకు తేడా చూసుకోవచ్చని తెలిపారు. పెట్టుబడి తక్కువ, లాభాలు ఎక్కువ ఆర్జించవచ్చని స్పష్టం చేశారు. దాదాపుగా అన్ని గ్రామాలలో ఈశ 5186 రకం వాడుతున్నట్లు తెలిపారు. కారం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. కాయ సైజు పెద్దవిగా కాస్తాయని తెలిపారు. మార్కెట్లో మంచి రేటు కూడా ఉందని అన్నారు. కావలసిన రైతులు కామారెడ్డి పల్లి లోని సాయి చరణ్ హైబ్రిడ్ నర్సరీ నుండి ఈ రకం మిర్చి నారుమల్లను తీసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు కొమురయ్య, ఎల్లబోయిన స్వామి, నర్సరీ ప్రతినిధులు సుధాకర్, దాదాపు 400 మంది రైతులు పాల్గొన్నారు.

## మల్లారం చిన్న ఓదాల ఇసుక క్వారీ లో వసూళ్లు పర్వం

* ఇసుక నాణ్యతను బట్టి అధిక వసూలు
* అధికారులు కను సైగలో ఈ దందా
* ప్రభుత్వ ఆదాయానికి తూట్లు



**మలహర్ మార్చి 4 (ప్రజాజ్యోతి)** మండలంలోని మల్లారం వద్ద ఏర్పాటు చేసిన చిన్న ఓదాల ఇసుక క్వారీలో నాణ్యమైన ఇసుక లభిస్తుండటం వారికి వరంగా మారింది. దీంతో ఈ క్వారీ లోని ఇసుక రిచ్ గా మారింది. ఇసుక నాణ్యత ని బట్టి అక్రమ వసూళ్లు చేస్తున్నారు. సగటున రోజుకు పదుల సంఖ్య లో లారీలు క్వారీ కి వస్తుండగా ఇసుక నాణ్యత ని బట్టి ఒక్కో లారీ కి వెయ్యి నుండి ఐదు వేల వరకు వసూలు చేస్తున్నట్లు లారీ డ్రైవర్ లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లారీ లో దొడ్డు రకం ఇసుక లోడ్ చేయాలంటే వెయ్యి రూపాయలు, సన్న రకం ఇసుక లోడ్ చేయాలంటే ఐదు వేల రూపాయలు ముట్ట చెప్పాల్సి వస్తుందని అడిగితే గంటల తరబడి లోడ్ చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు అని లారీ డ్రైవర్ లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో డబ్బులు ఇస్తున్నాం అని వారు తెలిపారు. ఇదంతా అధికారుల కళ్లముందే జరుగుతున్న మామూళ్ల మత్తులో అధికారులు అటు వైపు కన్నెత్తి చూడటం లేదు. క్వారీ లో ఎటువంటి అక్రమాలు జరగకుండా చూడవలసిన టిఎస్ఎండిసి అధికారులు క్వారీ యాజమాన్యాల కు వత్తాసు పలుకుతూ వారి అక్రమ సంపాదనలో బాగ స్వాములు అవుతున్నారనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. మండలంలోని మల్లారం వద్ద ఏర్పాటు చేసిన పెద్దపల్లి జిల్లా చిన్న ఓదాల ఇసుక క్వారీలో ఇసుక క్వారీ యాజమాన్యం అక్రమ వసూళ్లకు తెర లేపి లక్షల్లో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. నిత్యం వందలాది లారీల్లో ఇసుక అధిక లోడ్ తో వెళ్లడంతో మల్లారం ఆరె వాగు పై బ్రిడ్జి శితిలావస్తకు చేరింది. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని వాహన దారులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.మానేరు లో నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరుపుతుండటం తో భూ గర్భ జలాలు అడుగంటిపోయి బోర్లు ఎండిపోతున్నాయి అని , నిరంతరాయంగా నడుస్తున్న లారీలతో దుమ్ము దూలి లేస్తుండటం తో పంటలు దెబ్బతినడం తో పాటు ప్రజలు శ్వాస కోశ సంబంధ వ్యాధుల బారిన పడుతున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## పేదలందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

* తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య

**జనగామ, మార్చి 04(ప్రజాజ్యోతి);** పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జనగామ జిల్లా ఆఫీసులో గంగాపురం మహేందర్ అధ్యక్షతన జిల్లా విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగయ్య పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ భూములను పేదలకు పంచాలని, పేదల గుడిసెలు వేసుకున్న చోట పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం ప్రకారం పక్కా ఇల్లు కట్టించాలని, ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలం ఇచ్చి ప్రభుత్వం పక్కా ఇల్లు కట్టించాలని వారన్నారు. భూమిలేని నిరుపేదలకు సంవత్సరానికి 12,000 రూపాయలు ఇస్తూ ఐదు లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ ఇచ్చి ఉపాధిహామీ వందరోజుల పని దినాన్ని 200 పెంచుతూ రోజువారి వేతనం ఎలాంటి కొలతలు లేకుండా 800 రూపాయలకు పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు సింగారపు రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు పోత్కనూరి ఉపేందర్, పోలాస కిష్టయ్య, గోసంగి శంకరయ్య, సంఖ్య రామ్, నాగేష, మమత, సుధా, రజిత, యాకన్న,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కోదాడకు చేరుకున్న అయోధ్య రామ మందిరం తలంబ్రాలు

### తలంబ్రాలను ఊరేగింపు చేసిన భక్తులు

కోదాడ టౌన్ మార్చి 4 ( ప్రజా జ్యోతి)
అయోధ్య రామ మందిరం తలంబ్రాలు ఆదివారం కోదాడకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా కోదాడ పట్టణంలోని 18వ వార్డు లో



ఏటుకూరి ఝాన్సీ ఆధ్వర్యంలో రామ మందిరం తలంబ్రాలను పట్టణంలో ఊరేగింపు చేశారు. గడపగడపకు తలంబ్రాలను పంపిణీ చేశారు. తలంబ్రాలను అందుకున్న భక్తులు ఆధ్యాత్మిక సంద్రంలో మునిగి పోయారు. తలంబ్రాలను కళ్ళకు అద్దుకొని అయోధ్య రాముల వారి కృపతో అష్ట ఐశ్వర్యాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కర్రి శివ సుబ్బారావు, నాగుబండి నళిని, పందిరి రఘు, ఉపగండ్ల శ్రీనివాస్ సరోజ, శివ చటర్జీ, సత్యవతి నారాయణ నాయక్, నల్లూరి రవి, నండూరి సత్యనారాయణరాజు, వెంకట్ రెడ్డి, హరితహారం లక్ష్మి,జీవన్ రెడ్డి ,రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభానికి నోచుకోని పల్లె దవాఖానాలు

పెన్ పహాడ్ మండలం మార్చి 4(ప్రజా జ్యోతి):
మండల పరిధిలోని వివిధ గ్రామాలలో గత ప్రభుత్వం వైద్య సేవలు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం కొరకు పల్లెల్లో పల్లెదవాఖాన




భవనాలు నిర్మించడం జరిగింది . నిర్మాణాలు పూర్తయి నెలలు గడుస్తున్న నేటి వరకు ప్రారంభోత్సవానికి నోచుకోవడం లేదు.వైద్య అధికారులు అద్దె భవనాలలో గ్రామపంచాయతీ కార్యాలయాలలో ప్రజలకు సేవలందిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి నూతన భవనాలను ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు. భవనాల ప్రాగణంలో పశువులు సంచరించడంతో అపరిశుభ్రంగా మారుతున్నాయి.భవనాన్ని త్వరగా ప్రారంభించేందుకు తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి

పెద్దవూర మార్చి 4( ప్రజా జ్యోతి ) మండలంలోని ,సంగారం గ్రామంలోని తరి ఈదమ్మ, సూరయ్య ల స్వగృహం నందు,నూతన వధూవరులు తరినరేందర్ లత(పుష్పలత)నుఆశీర్వదించిన, బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్



బుసిరెడ్డి,పాండురంగారెడ్డి పాండురంగారెడ్డితో పాటు,తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్య,మాజీ యంపిపి తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి, షేక్ ముస్తాఫ, గౌరు శ్రీనాధ్,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి, గడ్డం సజ్జన్,గజ్జల శివానంద రెడ్డి,ఇస్రం లింగస్వామి,అనుముల కోటేష్, పాతనబోయిన కోటేష్, మల్లికార్జునచారి,రమేష్ చారి బీరెల్లి శ్రీధర్ రెడ్డి,కొడుమూరు నారాయణ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన దరఖాస్తుల సవరణ

పెన్ పహాడ్ మండలం మార్చి 4(ప్రజా జ్యోతి):
మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన దరఖాస్తులు గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలపై సవరణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.విద్యుత్ అధికారులు ఈనెల మీటర్ రీడింగులు తీయడంతో కొన్ని గృహాలలో రెండువందల యూనిట్ల లోపు ఉన్నవారికి విద్యుత్తు బిల్లులు రావడంతో వివిధ గ్రామాల నుండి ప్రజలు సోమవారం ప్రజాపాలన కౌంటర్ వద్ద వారి యొక్క సమస్యలను అధికారులకు దరఖాస్తు చేసుకున్నారు. సోమవారం రోజున 225 దరఖాస్తులు వచ్చినట్లుగా మండల పర్యావేక్షణ అధికారి బాణాల శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన కు సంబంధించి గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలకు దరఖాస్తులలో ఏవైనా మార్పులు ఉన్నట్లయితే ఈ పథకానికి సంబంధించి ఎవరైనా దరఖాస్తు చేయకపోతే మళ్లీ కొత్తగా దరఖాస్తు చేసుకోవడానికి సంబంధించి ప్రజాపాలన సేవ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోని వారు అందరూ ఉపయోగించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ సంపత్ కుమార్,వలియా బేగం, టైపిస్టు శివ,తదితరులు పాల్గొన్నారు.



## నాగార్జునసాగర్ లో త్రాగునీరు కోసం ప్రజలు అవస్థలు

నాగార్జునసాగర్, మార్చి 04(ప్రజాజ్యోతి):
కృష్ణమ్మ చెంత ఉన్న ఈ ఏడాది దాహం కేకలు తప్పేలా లేవని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. వేసవి సమీపించక ముందే నందికొండలో నీటి కష్టాలు ప్రారంభమైయ్యాయి. నందికొండ మున్సిపాలిటీలో త్రాగునీటికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాగునీటిని సరఫరా చేసే ఫిల్టర్ హౌస్‌లో గత వారంరోజులుగా మోటర్లు చెడిపోవడంతో కాలనీలకు నీళ్లు రాకపోవడంతో స్థానిక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. తాగునీటితో పాటు కాలకృత్యాలు తీర్చుకొనేందుకు కనీస నీరు లేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దగ్గరే కృష్ణానది ఉన్నా కనీసం తాగునీరు కూడా రాకుంటే.. రానున్న రోజుల్లో ఎలా బతకాలని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. నాగార్జునసాగర్‌లో ఉన్న కాలనీలోని ఇళ్లకు కనీసం తాగునీరు సరఫరా చేయకుండా 150కిలో మీటర్ల దూరంలో ఉన్న హైదరాబాద్‌కు తాగునీటి కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి నీటిని తరలిస్తున్నారని వాపోయారు.బట్టలు ఉతుక్కోవడానికి స్నానం చేయడానికి నీరు లేక ఓ పక్క అవస్థలు పడుతుంటే మరోపక్క దాహం తీర్చుకోవడానికి బిందెడు నీళ్లు కూడా అందడం లేదని మహిళలు యువతీ యువకులు వృద్ధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిసార్లు అధికారులకు విన్నవించుకున్న చీమ కుట్టినట్లు కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఏ కష్టాలు వచ్చినా ఎలాంటి ఇబ్బందులు కలిగిన వెంటనే తమ దృష్టికి తెస్తే పరిష్కారం చేస్తామని తప్పుడు సలహాలు ఇవ్వడం తప్ప చేసిందేమీ లేదన్నారు. వారం రోజుల నుంచి మంచినీటి కష్టాలతో కన్నీరు కారుస్తున్న దయ తలిచే వారు లేరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పాలకులు స్పందించి నీటి కష్టాలను తీర్చాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

**-ముందుచూపుతో త్రాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేయాలి-లక్ష్మీ**

నందికొండ పట్టణవాసులకు తరచూ తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. వారం రోజులుగా నిలిచిన నీటి సరఫరా వారం రోజులుగా కుళాయిల ద్వారా నీటి సరఫరా నిలిచిపోయింది. వేసవి తీవ్రతతో పాటు నీటి ఎద్దడి పెరగడంతో వారం రోజుల నుంచి



మున్సిపాలిటీలో నీళ్లు రావడం లేదు. తాగునీటి సరఫరా పునరుద్ధరణలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలి.

**నందికొండ పాలక సంస్థ నీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపాలి-నాగమ్మ**

నందికొండ పట్టణ వాసులకు నీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.నందికొండ పట్టణ వాసులు సాయంత్రం నుంచి ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నారు. వచ్చే కొద్దిపాటి నీటిని డ్రమ్ములు,డబ్బాల్లో నిల్వ చేసుకుని పొదుపుగా వాడుకుంటున్నామన్నారు. నీరు చాలక భారమైన తప్పనిసరి పరిస్థితుల్లో మంచి నీటిని కొనుగోలు చేయాల్సిన పరిస్థితి వస్తుందంటున్నారు.

## వాడపల్లి నర్సింహా స్వామి దేవస్థానం నూతన పాలకమండలి ఎన్నిక

### హాజరైన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

దామరచర్ల, మార్చి 04, ( ప్రజా జ్యోతి ):
మండలంలో ప్రసిద్ధిగాంచిన వాడపల్లి సంగమ క్షేత్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నూతన పాలకమండలి ని



సోమవారం ఎన్నుకున్నట్లు ఈవో మృత్యుంజయ శాస్త్రి తెలిపారు. నూతన కమిటీకి చైర్మన్ గా పొదిలి శ్రీనివాసులు, ధర్మకర్తలుగా దేవుళ్ళ నాగయ్య, బాణావత్ అరుణ, అలుగుల దుర్గారావు, చిట్టిపోలు వెంకట సర్వయ్య,కాతోజు శ్రీధర్, ఎక్స్ అసోసియేషన్ మెంబర్ గా మాగంటి గురుమూర్తి, పూజారిగా నువ్వుకూరి రామానుజాచార్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
అనంతరం నూతన కమిటీ ప్రమాణ స్వీకారానికి స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్ ) ముఖ్యఅతిథిగా హాజరై ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నూతన కమిటీచూడాలన్నారు.ఆలయ అభివృద్ధికి చేపట్టాల్సిన



కార్యక్రమాలను ముందుగా అంచనా వేస్తే ప్రభుత్వంతో మాట్లాడి నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, మీనాక్షి అగస్తేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన కమిటీని ఎమ్మెల్యే బిఎల్ఆర్ ను కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు ఎల్ వి సత్యనారాయణ, దేవుండ్ల సుబ్బయ్య, నాగు నాయక్, శివాలయం చైర్మన్ కొందుటి సిద్దయ్య, వీరయ్య, ఆనంద్, బాలు, రాంరెడ్డి, గాలం వెంకన్న తదితరులున్నారు.

## 53వ జాతీయ భద్రత వారోత్సవాలు నినాదాలతో మార్మోగిన డక్కన్ సిమెంట్ కర్మాగారం

పాలక వీడు, మార్చి4( ప్రజా జ్యోతి ):
సూర్యాపేట జిల్లా పాలక వీడు మండలం భవానిపురం



సున్నపురాయి గని డక్కన్ సిమెంట్ లిమిటెడ్ కర్మాగారంలో 53వ జాతీయ భద్రత ఉత్సవాలను సోమవారం నాడు సంస్థ వైస్ ప్రెసిడెంట్ వర్క్స్, సేఫ్టీ కమిటీ ప్రెసిడెంట్ ఎం. శ్రీనివాసరాజు, సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ ఎస్. నాగమల్లేశ్వరరావు, సేఫ్టీ కమిటీ జనరల్ సెక్రెటరీ పీ. యస్ రావు సంయుక్తంగా జెండా ఎగరవేసి కంపెనీ కార్మికులు స్టాఫ్ సెక్యూరిటీ సిబ్బందితో కలిసి సంయుక్తంగా జాతీయ గీతాలాపనా, భద్రత శపదం చేసి వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ వైస్ ప్రెసిడెంట్ ఎన్ శ్రీనివాస్ రాజ్, సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ ఎస్ నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ.. 2024 సంవత్సరపు జాతీయ భద్రత నినాదం అయినా ఉత్తమమైన పర్యావరణం సాంఘిక,




పాలన కొరకు భద్రత నాయకత్వం పై దృష్టి పెట్టటం గురించి వివరిస్తూ కర్మాగార పని ప్రదేశాలలో రహదారులపై అందరూ క్రమశిక్షణతో భద్రత నియమాలతో పాటిస్తూ తమను, ఎదుటివారిని సురక్షితంగా ఉండాలని, జాగ్రత్తలు పాటిస్తూ తమ కుటుంబాలకు, సమాజానికి భద్రత కూడిన వాతావరణ ఏర్పరిచేలా తమ జీవన విధానాలు ఉండాలని తెలియజేశారు. ఇట్టి 53వ జాతీయ భద్రత వారోత్సవాలలో పాల్గొన్న అందరికీ డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ యాజమాన్యం వారి తరుపున స్వీట్లు పంపిణీ చేశారు.

## పోలీస్ గ్రీవేన్స్ డే లో పలు ఫిర్యాదుల పరిశీలన

### పోలీస్ అధికారులు బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలి

### అడిషనల్ ఎస్పి రాములు నాయక్

నల్లగొండ మార్చి 04(ప్రజాజ్యోతి): ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 41 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో



మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సోమవారం వచ్చిన పిర్యాదులు భూ సమస్యలు, వృద్దులు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజావాణి లో ప్రజా సమస్యల పట్ల అధిక ప్రాధాన్యత ఇస్తూ బాదితుల ప్రతి సమస్య కు స్పందిస్తూ పరిస్కరించే విదంగా కృషి చేయాలని ఆదేశాలతో, ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో ఫ్రెండ్లీ పోలీసింగ్ విదానాన్ని అమలు పరుస్తూ వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తూ తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## యాదాద్రి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు డీవీఆర్ వెంచర్ బాధితుల ధర్నా

భువనగిరి,మార్చ్ 4(ప్రజాజ్యోతి)
యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు డివిఆర్ రియల్ స్టేట్ వెంచర్ బాధితులు ధర్నా కార్యక్రమం నిర్వహించారు.వారికి మద్ధతుగా పాల్గొన్న యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు సంతోష్ నాయక్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,భువనగిరి మండలంలోని వడపర్తి గ్రామంలో డివిఆర్ వెంచర్ ఉన్నది.121 మంది బాధితులు వడపర్తి రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 503, 507,509 510, 521,522,523,524 530,532, మొదలగు



సర్వేనంబర్ లలో మొత్తం,14.20 ఎకరాల భూమి లో ప్లాట్ ని చేసి డి వి ఆర్ రియల్ ఎస్టేట్ కంపెనీ యజమాని వెంకటేశ్వర్లు హైదరాబాద్ వారి నుండి వడపర్తి గ్రామ రెవెన్యూ పరిధిలో,ప్లాట్లనుఅమ్మగా దానిని వారు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నారు వెంకటేశ్వర ద్వారా మాకు రిజిస్ట్రేషన్ అయిన భూములను,ఈదులకంటి దయాకర్ రెడ్డి తండ్రి రంగారెడ్డి మర్యల గ్రామస్తుడు అక్రమంగా దొంగ పట్టా చేయించుకున్నాడు, భూమికి రైతుబంధు కూడా పొందుతున్నాడు,అతను దొంగ పట్టా పొందిన పాస్ బుక్ సర్వేనెంబర్ %u%30050030689 మేము అతను పట్టా చేసుకున్న విషయం మాకు తెలియదు, మేము ప్లాట్ వద్దకి వెళ్లి చూడగా అక్కడ మా ప్లాట్ యొక్క హద్దు రాళ్ళను కూల్చి, మా ప్లాట్ చుట్టూ ఫైన్సింగ్ వేసి ఉన్నదని అన్నారు.ప్లాట్ దగ్గరకి వెళ్ళిని వ్వకుండా దయాకర్ రెడ్డి తన అనుచరులతో,తమ మీదికి దాడులకు దిగుతున్నాడని వాపోయారు.కావున జిల్లా అధికారులు పోలీస్ శాఖ వారు స్పందించి అతడిపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని బాధితులు వేడుకున్నారు.ఈ కార్యక్రమం లో బాధితులుపెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎస్సై వెంకట్ రెడ్డిని సన్మానించిన నాగారంబంగ్లా గ్రామస్తులు

నాగారం, మార్చి 04,ప్రజా జ్యోతి:
నాగారం మండలంకు నూతన%శీ%గా ఇటీవల వచ్చిన ఎస్సై వెంకట్ రెడ్డి ని సోమవారం నాగారం మండల పోలీస్ స్టేషన్లో



నాగారం బంగ్లా గ్రామస్తులు మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాతో పుష్పగుచ్ఛం అందజేశి సన్మానించారు. సన్మానించిన వారిలో కన్నెబోయిన అవిలయ్య, కన్నెబోయిన హరీష్, శ్రీకాంత్, శంకర్, రవి, పూర్ణ చారి ,లింగస్వామి ,అనిల్ కరుణాచారి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ దినోత్సవం సందర్భంగా కళాశాల విద్యార్థులకు పోటీలు

### ముఖ్య అతిధిగా హాజరైన సిడీపీఓ స్వరాజ్యం

భువనగిరి,మార్చ్ 4 ప్రజాజ్యోతి
యాదాద్రి జిల్లా మహిళా శిశు వికలాంగుల,వయోవృద్ధుల శాఖ నుండి,జిల్లా మహిళా సాధికరత కేంద్రం వారు భువనగిరి,ప్రాజెక్ట్




లోభువనగిరి శ్రీ లక్ష్మీ నర్సింహ డిగ్రీ,పీజీ కళాశాల లో అంతర్జాతీయ, మహిళా దినోత్సవలలో బాగంగా,3వరోజు కళాశాల విద్యార్థులకు జిల్లా మహిళా మరియు,శిశు వికలాంగుల వయో వృద్ధుల శాఖ లోని జిల్లా మహిళా సాధికారత బృందం ఆటలపోటి లు,డ్రాయింగ్, మరియు వ్యాస రచన పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో భువనగిరి సీడీపీవో స్వరాజ్యం,జిల్లా మహిళా సదికారత బృందం హర్ష, నికిత,సూపర్‌వైజర్ లు పద్మ, నర్మద,కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ పాల్గొన్నారు.

## కారు ఢీకొని వ్యక్తి మృతి

యాదాద్రి జిల్లా, మార్చి 04 (ప్రజా జ్యోతి)
కారు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన తుర్కపల్లి మండలం తిరుమలపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన



వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నాగపూరి సత్తయ్య (55) సోమవారం ఉదయం గ్రామం నుండి రోడ్డుపైన గల కొత్త ఇండ్లలకు టీవీఎస్ వాహనంపై వెళ్తుండగా జగదేవపూర్ నుండి భువనగిరికి వెళ్తున్న కారు టీవీఎస్ వాహనమును ఢీకొట్టడంతో నాగపురి సత్తయ్య అక్కడికక్కడే మృతి చెందాడు .సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తక్యుద్దీన్ తెలిపారు.

## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్

యాదాద్రి జిల్లా, మార్చి 04(ప్రజా జ్యోతి)
తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం



ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి మధుసూదన్ రెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షుడు ఏలగల రాజయ్య ,ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి ఎంపీటీసీ మోహన్ బాబు గ్రామ శాఖ అధ్యక్షుడు బాలు యాదవ్, తుర్కపల్లి మాజీ సర్పంచ్ సోమోల వెంకటేష్ ,ములకలపల్లి మాజీ సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప, యాదగిరిగుట్ట రూరల్ సిఐ కొండలరావు, తుర్కపల్లి ఎస్సై తక్యుద్దీన్ ఆలయ కమిటీ నిర్వాహకులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మహిళా ఉపాధ్యాయురాలకు ఘనంగా సన్మానం



**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 04 :** ఈనెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలోని మహిళా ఉపాధ్యాయురాలకు సన్మాన కార్యక్రమాన్ని నిజామాబాద్ పిఆర్టియు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. రెంజల్ మండలంలోని ముగ్గురు ఉపాధ్యాయురాలకు పూలమాల, శాలువాతో శోభారాణి (దండిగుట్ట) ఓ. జ్యోతి (టీఎస్ మోడల్ స్కూల్) నాజ్ ఫాతిమా (నీలా) లకు సన్మానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు జిల్లా గౌరవ అధ్యక్షులు ఇత్తెపు శంకర్, రెంజల్ మండల అధ్యక్షులు సోమలింగం గౌడ్ ప్రధాన కార్యదర్శి సాయ రెడ్డి,మండల అసోసియేట్ అధ్యక్షులు రఫిక్ ఉల్ అజీమ్ తహెర్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కిషోర్ కుమార్,మండల ఉపాధ్యాయులు సుష్మ, అయేషా సుల్తానా పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో చేరిన తాజా మాజీ సర్పంచులు



**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 04 :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి 6 గ్యారంటీల పథకాలను ప్రజలకు అందిస్తున్న సందర్భంగా మాజీ మంత్రి, బోధన్ శాసనసభ్యులు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి సమక్షంలో తాజా మాజీ సర్పంచులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం రెంజల్ మండలంలోని తాజా మాజీ సర్పంచ్లు శనిగరం సాయా రెడ్డి, గణేష్ నాయక్, జాదవ్ సునీత బాబు నాయక్ లు నిజామాబాదులోని ఎమ్మెల్యే స్వగృహం లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చని అందించి, కాంగ్రెస్ పార్టీ కండువను సర్పంచ్లకు వేసి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. చేరిన వారిలో బాబు నాయక్, కృష్ణారావు, రవీందర్, నాయకులు తదితరులు ఉన్నారు.

## ప్రజాపాలన సేవా కేంద్రం ఏర్పాటు



**రుద్రూర్, మార్చ్ 4 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజాపాలన సేవా కేంద్రాన్ని మండల అభివృద్ధి అధికారి సురేష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దరఖాస్తుదారులకు సలహాలు, సూచనలు అందజేసి అర్హులైన వారికి అభయ హస్తం పథకం వర్తింప చేయడానికి ఈ కేంద్రాలు పని చేస్తాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సాయిలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

### కాలభైరవ స్వామి
## ప్రాంగణంలో సిసిరోడ్డు పనులు ప్రారంభం



**కామారెడ్డి జిల్లా రామారెడ్డి ప్రజా జ్యోతి మార్చ్ 04** కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సహకారంతో రామారెడ్డి మండల జడ్పిటిసి నారెడ్డి మోహన్ రెడ్డి జడ్పీ నిధులతో రామారెడ్డి మండల కేంద్రంలో గల శ్రీ కాలభైరవ స్వామి దేవస్థానం నందు సిసి రోడ్డు పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామారెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాయి ప్రసాద్, గొల్లపల్లి లక్ష్మా గౌడ్, పరమేశ్వర్, నామాల లింబాద్రి, తూర్పు నరసయ్య , రాజు , కామారెడ్డి రవి,కాంగ్రెస్ కార్యకర్తలు, ఆలయ ఈవో ప్రభు గుప్తా, అసిస్టెంట్ సురేందర్,ఆలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది. అంబాయి ప్రసాద్ మాట్లాడుతూ మదన్ మోహన్ సహకారంతో రామారెడ్డి మండల జడ్పిటిసి నారెడ్డి మోహన్ రెడ్డి జడ్పీ నిధులతో దక్షిణ కాశీ పుణ్యక్షేత్రమైన శ్రీ కాలభైరవ స్వామి దేవస్థానం నందు సిసి రోడ్డు పనులు ప్రారంభించడం ఉభయ గ్రామాల ప్రజల కు ఆనందంగా ఉందని అన్నారు.

## ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి
### – జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 4.** ఎంతో బాధ, ఆవేదనతో వివిధ ప్రాంతాల నుండి వచ్చే ఫిర్యాదీదారులను ప్రేమ, ఆప్యాయతతో పలకరించి వారి సమస్యలను సావధానంగా విని పరిష్కరించాలని, లేదా పరిష్కార మార్గాలు చూపాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులకు సూచించారు. సోమవారం ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ తో కలిసి 72 వినతులను స్వీకరించారు. ఇందులో భూ సమస్యలకు సంబంచించి 35 ఇళ్లకు సంబంధించి 7, పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించి 13 వినతులు వచ్చాయి. అదేవిధంగా ఉద్యోగాల కోసం 5, పోలిసు,మునిసిపాలిటీ శాఖలకు సంబంధించి 3 చొప్పున, గిరిజన సంక్షేమం, మద్య నిషేధం, డీఆర్డీ ఓ,లీడ్ బ్యాంక్ లకు సంబంధించి ఒక్కొక వినతిని స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ కొలతలు, ధరణి,భూ సమస్యలకు సంబంధించి అధికంగా వినతులు వస్తున్నాయని, మండల , డివిజన్ స్థాయిలో పరిష్కారమయ్యే వాటికి తక్షణమే పరిష్కరించాలని, వాజ్యానికి సంబంధించిన సమస్యలుంటే కోర్టును ఆశ్రయించాలని, లేదా పరిష్కార మార్గాలు చూపాలని అంతేగాని తరచూ అదే సమస్యలకు ప్రజావాణికి వచ్చేలా చేయరాదని హితవు చెప్పారు. పిల్లలు తమ సంరక్షణ చూడడంలేదని, బ్యాంకు లోన్ మంజూరు చేయాలని, స్కూటీ కావాలని దివ్యంగులు వినతిపత్రాలు సమర్పించగా తగు చర్యకై జిల్లా మహిళా శిశు సంక్షేమాధికారి బావయ్యకు, చేపల పెంపకం కోసం పాంపాండ్ ఏర్పాటుకు ఋణం మంజూరు చేయాలని వచ్చిన వినతిని మత్స్య శాఖ సహాయ సంచాలకులు వరదారెడ్డి కి తగు చర్యకై అందజేశారు. ఇంకా వ్యవసాయ, మార్కెటింగ్, , మెప్మా, పంచాయతీ రాజ్, మధ్య నిషేధం, మునిసిపాలిటీ తదితర శాఖలకు సంబంధించి వచ్చిన వినతులను ఆయా శాఖాధికారులకు అందజేస్తూ సత్వరమే తగు చర్యలు తీసుకోవలసినదిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ చందర్ నాయక్, జిల్లా అధికారులు, రాజారామ్, దయానంద్, శ్రీనివాస్, సింహ రావు, సురేందర్ కుమార్, శ్రీధర్ రెడ్డి, భార్గవ్ సుధీర్, కలెక్టరేట్ ఏ.ఓ. మసూరి అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

### కళ్యాణలక్ష్మీ చెక్కులను
## పంపిణీ చేసిన మున్సిపల్ వైస్ చైర్మన్



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి టౌన్ మార్చి 4.** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డం ఇందు ప్రియా చంద్రశేఖర్ రెడ్డి, ఈ సందర్భంగా మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పేదింటి ఆడపడుచులకు వరమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## సీసీరోడ్లు ప్రారంభించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు



**మాచారెడ్డి ప్రజా జ్యోతి మార్చి 4.** మండలం సోమారంపేట్ గ్రామంలో 10 లక్షల రూపాయలు సిసి రోడ్డు కోసం మంజూరు చేసిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ. ప్రజ ప్రభుత్వం వచ్చి కనీసం మూడు నెలలు కాకముందే సోమారంపేట్ గ్రామానికి నిధులు మంజూరు చేసిన షబ్బీర్ అలీ కి ప్రత్యేక ధన్యవాదములు తెలపడం జరిగింది. సోమవారం ఎల్లమ్మ దేవస్థానానికి సీసీ రోడ్డు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మాలోత్ నౌసిలాల్ నాయక్, సోమారంపేట్ గ్రామ అధ్యక్షులు బాధవత్ మోజ్య నాయక్, నారగౌడ్, బన్సీలాల్, టీపీసీసీ ఎన్ఐఆర్ సెల్ దుబాయ్ కోఆర్డినేటర్ బాలరాజు, ఎల్లమ్మ గుడి చైర్మన్ గంగారాం నాయక్, చంద్రు, మండల్ ఎస్టి సెల్ ప్రధాన కార్యదర్శి గుగులోత్ మోహన్ నాయక్, రమేష్, లింగం, నాగరాజు,ఎల్లయ్య, నర్సయ్య,రమేష్ రెడ్డి, రవీందర్, లక్ష్మన్ నరేష్, రవి, జవహర్లల్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేసిన జడ్పీటీసీ సభ్యుడు



**మాచారెడ్డి ప్రజాజ్యోతి మార్చి 4.** మండలం లో గజ్యా నాయక్ తాండ చౌరస్తాలో కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన జడ్పిటిసి మినుకూరి రామ్ రెడ్డి, ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్వేత, డిప్యూటీ తాసిల్దార్, ఆర్ ఐ, మరియు మండల ప్రజా ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

## ఆశ్రమ ఉన్నత పాఠశాలకు 5వ తరగతి ప్రవేశాల ఎంపిక
### – గిరిజన అభివృద్ధి అధికారి రజిత

**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 4.** 2024–25 విద్యా సంవత్సరం లో బోయినపల్లి లోని ఆశ్రమ ఉన్నత పాఠశాలనందు 5వ తరగతిలో ప్రవేశానికై జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఎంపిక పరీక్షలు నిర్వహించబడుతున్నాయని ఇంచార్జి జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రజిత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 9 నుండి 11 సంవత్సరాల లోపు వయస్సు గల విద్యార్థిని, విద్యార్థులు అర్హులని ఆమె తెలిపారు. జిల్లా స్థాయిలో మార్చి 6 న ఇందిరా గాంధీ స్టేడియం నందు ఎంపిక పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, ఇక్కడ ఎంపికైన వారు మార్చి 21 న హైదరాబాద్ లోని హకీంపేట స్పోర్ట్స్ స్కూల్ లో నిర్వహించే ఎంపిక పరీక్షలకు హాజరు కావలసి ఉంటుందని అన్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఎంపిక కొరకు విద్యార్థుల ఎత్తు, బరువు, 30 మీటర్ల ఫ్లైయింగ్ జంప్ స్టాండింగ్ బ్రాడ్ జంప్, మెడిసిన్ బాల్ పుట్, షటిల్ రన్ , ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, వర్టికల్ జంప్, 800 మీటర్ల పరుగు పందెం, వయస్సు నిర్ధారణ పరీక్షలు జరుగుతాయని ఆమె పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థిని,విద్యార్థులు ఈ నెల 6 న జిల్లా స్థాయిలో జరిగే ఎంపిక పరీక్షకు వయస్సు, స్టడీ సర్టిఫికెట్, జనన ధ్రువీకరణ, 4 వ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ, రెండు పాస్ పోర్టు సైజు ఫోటోలతో హాజరు కావాలని, వివరాలకు కలెక్టరేట్ లోని జిల్లా గిరిజన సంక్షేమాధికారిని సంప్రదించవలసినదిగా రజిత సూచించారు.

# 'వెనిజులా విప్లవ వేగుచుక్క' హ్యూగో చావెజ్
### – మార్చ్5 హ్యూగో చావెజ్ వర్ధంతి – జేజేసీపీ బాబురావు రిసెర్చ్ స్కాలర్



**కామారెడ్డి జిల్లా క్రైమ్ ప్రతినిధిమార్చ్06 ప్రజా జ్యోతి** ప్రపంచంలో సంభవించిన విప్లవోద్యమ పరిణామాల్లో హ్యూగో చావెజ్ నేతృత్వంలో కొనసాగిన 'వెనిజులా విప్లవ ప్రయోగం' విప్లవాలకు 'దశ – దిశ'ను నిర్దేశించింది. ఆయన అమెరికన్ సామ్రాజ్యవాదాన్ని అడుగడుగున ప్రతిఘటించి విప్లవ చోదక శక్తిగా ప్రభవించి ప్రత్యామ్నాయ సారధిగా ప్రభవించారు. లాటిన్ అమెరికాలో సైమన్ బొలివర్, ఫెడల్ కాస్ట్రో, చేగువేరాల తర్వాత విప్లవోద్యమ స్ఫూర్తిని రగిలించిన విప్లవ వీరుడు హ్యూగో చావెజ్. ఆయన అందించిన స్ఫూర్తితో నేడు ఆయా లాటిన్ అమెరికా దేశాలు సామ్యవాద సంక్షేమ రాజ్యాలుగా నిత్యనూతనంగా వెలుగొందుతున్నాయి. సామాన్య మధ్య తరగతి ఉపాధ్యాయ కుటుంబంలో ఇలెనా ప్రియాస్ డి చావెజ్, హ్యూగో డి లాస్ రేయాస్ చావెజ్ అనే దంపతులకు 1954, జూలై 28 నాడు హ్యూగో చావెజ్ జన్మించారు. ఆయన సైనిక అకాడెమీలో చేరి 1975 లో పట్టభద్రులయ్యారు. చావెజ్ గెరిల్లా నిరోధక కార్యకలాపాల నిమిత్తం నియమింపబడడమే కాకుండా అధ్యాపకులుగా విధులు నిర్వహించి సైనిక విద్యార్థుల్లో నూతనోత్సాహాన్ని నింపి కొత్తతరం సైనికులను మరియు అధికారులను తీర్చిదిద్దారు. పేద వర్గాల నుంచి వచ్చిన సైనికాధికారుల ప్రజాస్వామిక ఆకాంక్షలకు ప్రతిరూపంగా 1987 డిసెంబర్ 17 నాడు 'బోలివర్ విప్లవోద్యమం – 200' ని చావెజ్ స్థాపించి విశేషంగా కృషి చేశారు. 1989, ఫిబ్రవరి 27 న ప్రభుత్వం ధరలు పెంచడంతో ప్రజలు ప్రతిఘటించడంతో మార్చి 4 నాటికి 400 మంది మృత్యువాత పడిన 'కరాకాజో దమనకాండ'కి చలించిన హ్యూగో చావెజ్ బృంద సభ్యులు ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని కూలదోసి 'ప్రజాస్వామ్య పునరుద్ధరణ'కు పిడికిలి బిగించారు. 'విప్లవాన్ని సమర్థిస్తూ ముందుకు వచ్చిన వారంతా ఆకలితో ఉన్నవారేనని, విప్లవక్రమం సాధించకుండా వెనిజులా ఎదుర్కొంటున్న సంక్షోభం నుండి బయటపడదు' అని చావెజ్ గ్రహించి విప్లవ లక్ష్యాలను సాధించడానికి సైన్యాన్ని ఒక వాహకంగా ఎంచుకొని ముందుకు సాగారు.ప్రజాస్వామిక కార్యాచరణ (ఎ.డి) పార్టీ మరియు ప్రజాస్వామిక రాజకీయ ఎన్నికల సంఘటనా మండలి ( కోపి) పార్టీలు ప్రజా విశ్వసనీయతను కోల్పోవుతున్న నేపథ్యంలో 'ఎన్నికల పంథా'ను ఎంచుకోవడం మేలు అని ఉద్యమ నాయకత్వం భావించింది. చావెజ్ తో పాటు ఇతర విప్లవ ఉద్యమ నాయకులు దేశమంతా పర్యటించి ఆయా సముదాయాలతో చర్చలు జరిపి 'రిపబ్లిక్ ఉద్యమాన్ని' స్థాపించి దానికి రాజకీయ వేదికను కల్పించారు. 1997, ఏప్రిల్ 19 నాడు జరిగిన బొలివేరియన్ – 200 మహాసభల సందర్భంగా 'పార్లమెంటరీ రాజకీయాల్లో పాల్గొనాలి' అనే నిర్ణయాన్ని చావెజ్ బృంద సభ్యులు తీసుకున్నారు. తదుపరి 1998 డిసెంబర్ లో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో చావెజ్ 56 శాతం ఓట్లు తెచ్చుకొని విజయం సాధించి అధ్యక్షుడుగా ఎన్నిక కావడంతో వెనిజులాలో విప్లవక్రమం మొదలైనది. అధ్యక్షుడుగా విజయం సాధించిన చావెజ్ వెనిజులా రిపబ్లిక్ గా ఉన్న దేశం పేరును 'బొలివియన్ రిపబ్లిక్ ఆఫ్ వెనిజులా'గా ఆధునీకరించారు. విద్య, వైద్యం, ఉపాధి, గృహావసతి, మరియు ఆహార వసతి లను ప్రజలందరికీ మౌలిక హక్కులుగా రాజ్యాంగంలో పొందుపరిచారు. మళ్ళీ 2000 జూలై నెలలో జరిగిన ఎన్నికల్లో చావెజ్ అనుకూల శక్తులు విజయం సాధించడంతో చావెజ్ తిరిగి రెండవసారి అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. 2001 నవంబర్ లో ప్రజోపయోగభూసంస్కరణలు, చమురు వనరుల స్వాధీనం, సూక్ష్మ వనరుల స్వాధీనం తదితర కీలకాంశాల ఉత్తర్వులను పార్లమెంట్ లో నెగ్గించుకున్నారు చావెజ్. యూనివర్సిటీ స్థాయి వరకు ఉచిత విద్యావకాశాలు కల్పింపజేశారు. ప్రధాన పదవులు అన్నింటిలోనూ విప్లవ చైతన్యం గల అధికారులను నియమించి చమురు, బంగారు గనులు మొదలైన ప్రకృతిపరమైన సహజ వనరులను అన్నింటినీ ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకువచ్చి ఆయన ప్రజలకు అంకితం చేశారు. చావెజ్ ను 2002, ఏప్రిల్ 11 న సైనికావాసాల నడుమ టియునా కోటలో 20 మందితో కూడిన సైనిక ముఠా నిర్బంధిననూ కొందరు అధికారుల చొరవ, ప్రజాబలం అయిననూ సురక్షితంగా రక్షించగలిగింది. 2002, ఏప్రిల్ 11 సైనిక ముఠా తిరుగుబాటుతో అన్యాయంగా గద్దెదింపబడిన చావెజ్ కేవలం 48 గంటల్లోనే తిరిగి అధికారాన్ని హస్తగతం చేసుకోవడం ప్రపంచ చరిత్రలోనే అరుదైన సంఘటనగా నిలిచింది. 2005 లో చావెజ్ మొదటిసారిగా '21 వ శతాబ్ది సోషలిజం' అన్ని నినదించిననూ తాను 'మార్క్సిస్ట్' అని, 'కమ్యూనిస్ట్' అని చెప్పుకోలేదు. ఆయనపై సైమన్ బొలివర్ ప్రభావం అత్యధికంగా ఉండడంతో తానొక 'బొలివేరియన్' నని, ఒక 'విప్లవకారుడు' నని మాత్రమే ఆయన ప్రస్తావించుకున్నారు. వెనిజులా దేశ సౌభాగ్యం కోసం 'బొలివేరియన్ మార్గం' సరిపోతుందని ఆయన విశ్వసించారు. 2006 డిసెంబర్ లో జరిగిన ఎన్నికల్లో చావెజ్ 63 శాతం ఓట్లు తెచ్చుకొని తిరిగి మూడవసారి అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. ఈ క్రమంలోనే వామపక్ష శక్తులన్నింటినీ ఒకే తాటిపైకి తీసుకువచ్చి 'యునైటెడ్ సోషలిస్ట్ పార్టీ ఆఫ్ వెనిజులా' ని చావెజ్ స్థాపించారు. అలాగే మరోసారి 2012 లో జరిగిన ఎన్నికల్లో ప్రతిపక్షాల కుట్రలు, మీడియా విష ప్రచారాలు అన్నింటిని చావెజ్ అవలీలగా అధిగమించి 53 శాతం ఓట్లు సాధించి తిరిగి నాల్గవసారి అధ్యక్షుడుగా ఎన్నిక కాబడి విజయధంకా మ్రోగించారు. చావెజ్ నాలుగు పర్యాయాలు అధ్యక్షుడుగా కొనసాగిననూ ఆయన తనెప్పుడు అధ్యక్షుడుగా భావించుకోలేదు. ఆయన అతి నిరాడంబర జీవితాన్ని గడిపారు. చావెజ్ వెనిజులా స్థితిగతులను సునిశితంగా అధ్యయనం చేసి సరైన విప్లవ క్రమాన్ని అనుసరించడంలో కృతకృత్యులై విజయాన్ని సాధించారు. ప్రపంచీకరణ విధానాలకు ప్రత్యామ్నాయ బాటను చూపి ఆచరించి తన పద్నాలుగు ఏళ్ల పాలనను జనరంజకంగా తీర్చిదిద్దిన 'బొలివేరియన్ సోషలిస్ట్' గా చావెజ్ చరిత్ర పుటల్లో నిలిచిపోయారు. వెనిజులాలో అమెరికన్ వలసవాద ఆధిపత్యాన్ని అంతమొందించి పేద ప్రజల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తూ ప్రత్యామ్నాయ నేతగా ప్రజా హృదయాలను గెలుచుకున్న హ్యూగో చావెజ్ ని కాన్సర్ వ్యాధి కబళించడంతో 2013, మార్చి 5 న తుదిశ్వాస విడిచారు. నేడు చావెజ్ లేని వెనిజులా, చావెజ్ లేని లాటిన్ అమెరికా, చావెజ్ లేని ప్రపంచాన్ని ఊహించుకోవడం ఎంత మాత్రం సాధ్యం కాదు. చావెజ్ మరణించిననూ, తరాలు అంతరించిననూ ఆయన చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రజా హృదయాలలో మెదలాడుతూనే ఉంటాయి. ఆఖరి క్షణం వరకు జనహితం కోసం కృషి చేసిన చావెజ్ ప్రపంచ చరిత్రలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకొని ఆదర్శ నేతగా కీర్తి పతాకాలు అందుకొని జయకేతనంతో ప్రభవించారు. హ్యూగో చావెజ్ కాన్సర్ వ్యాధితో కనుమూసిననూ ఆయన నేడు ప్రజా హృదయాలలో చిరస్మరణీయంగా 'వెనిజులా విప్లవ వేగుచుక్క'గా వెలుగొందుతూనే ఉన్నారు.

## సుంకేట్ గ్రామానికి అంతర్గత రోడ్ల నిర్మాణానికి నిధుల వరద
### సుంకేట్ గ్రామంలో సీసీరోడ్డు పనులు ప్రారంభం



**మోర్తాడ్ మార్చ్ 04ప్రజా జ్యోతి ప్రతినిధి** నిజాంబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండల కేంద్రంలోని సుంకేట్ గ్రామంలో సోమవారం రోజున సి.సి. రోడ్డు పనులను ప్రారంభమయ్యాయి. బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ కృషి వల్ల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ . నుండి సుంకేట్ గ్రామానికి అంతర్గత రోడ్ల నిర్మాణానికి 15 లక్షల రూపాయలతో సి.సి. రోడ్లు మంజూరైనట్లు మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు తెలిపారు. సుంకేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తీగల సంతోష్. సాయి రెడ్డి. సుధీర్. ఆకుల రాజేశ్వర్. ఏనుగు రాజేశ్వర్. ఏనుగు మల్లేష్. బద్దం రఘుపతి రెడ్డి. గోధూర్ నర్సయ్య. మోర్తాడ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా సునీల్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఆర్.అండ్.బి. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి అట్టి సి.సి. రోడ్ల నిర్మాణానికి 15 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. సుంకేట్ గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు తరపున తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కు. ముత్యాల సునీల్ కుమార్ కు ధన్యవాదాలు తెలిపారు. మోర్తాడ్ తాసిల్దార్ కార్యాలయం ఎంపీడీవో తిరుమల భూమి పూజ చేసి కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు. అంతర్గత రోడ్ల పనులను అధికారులు, సుంకేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు. సుంకేట్ వి.డి.సి. సిబ్బంది మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**అల్లాదుర్గం మార్చ్ 04 (ప్రజాజ్యోతి):** అల్లాదుర్గం ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న కల్యాణ లక్ష్మి షాది ముబారక్ ఆర్థిక సాయం కింద మంజూరైన చెక్కులను సోమవారం అల్లాదుర్గం ఎంపిపి అనిల్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శేషారెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బలరాం, తాసిల్దార్ సతీష్ కుమార్, లబ్ధిదారులకు అందజేశారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ దరఖాస్తు చేసుకుని మంజూరైన 101 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎంపీటీసీ విట్టల్ రెడ్డి. శ్రీశైలం. సదానందం, మధు, అభిలాష్ రెడ్డి, నాగరాజు, విట్టల్, రవి తదితరులు ఉన్నారు.

## భూపాల్‌రెడ్డికి ఎంపీ టికెట్ ఇవ్వాలి

మండల బి ఆర్ఎస్ అధ్యక్షులు మురళి పంతులు



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;** జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఏ డు నియోజకవర్గాలలో ప్రతి మారుమూల గ్రామాలలో పట్టున్న నా యకుడు మహారెడ్డి భూపాల్ రెడ్డి జహీరాబాద్ పార్లమెంటు టికెట్ ఇవ్వాలని మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మురళి పంతులు అన్నారు ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడిగా ఆపదలో ఉన్న ప్రతి కార్యకర్తకు తోడుగా ఉండి యువత లో క్రేజ్, మాస్ ఫాలోయింగ్ యూత్ ఫాలోయింగ్ ఉన్న అత్యంత ప్రజాదరణ గల బలమైన అభ్యర్థి గా పేరుగాంచిన మహా రెడ్డి భూపాల్ రెడ్డికి జహీరా బాద్ పార్లమెంట్ టికెట్ ఇస్తే ఘన విజయం సాధిస్తారని ఆయన అన్నారు సామాజిక సేవా కార్యక్రమాలుఎన్నో చేసి అన్ని విధాలుగా అన్ని వేళలా అందరికీ అందుబాటులో ఉన్న భూపాల్ రెడ్డి కి జహీరాబాద్ పార్లమెంట్ టిక్కెట్ ఇస్తే బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తకు అందుబాటులో ఉండి ఇప్పటికి ప్రజాక్షేత్రంలో ఉంటున్న అయినకు మేము అందరం సమన్వయం తో కలిసి కష్టపడి గెలిపించుకుంటాము అని పార్టీ అధిష్టానన్ని కోరుతున్నాం అని తెలిపారు.

## బాలికల రెసిడెన్సియల్ జూనియర్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు

*సీనియర్ సివిల్ జడ్జి సూరి కృష్ణ



**జహీరాబాద్, మార్చ్ 04( ప్రజా జ్యోతి న్యూస్ )** మార్చ్ 8న నిర్వహించే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పునస్కరించుకుని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ జహీరాబాద్ వారి ఆధ్వర్యంలో హోతి (కె) బాలికల రెసిడెన్సియల్ జూనియర్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సును సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ సూరి కృష్ణ నిర్వహించి విద్యార్థులకు మహిళల భద్రత, మహిళల హక్కులు, మహిళా రక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు. న్యాయ మూర్తి మాట్లాడుతూ... మహిళలు పురుషులకు ధీటుగా అన్నిరంగాల్లో రాణించాలని అన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలు ఆర్థికంగా ఎదగాల్సిన అవసరం ఎంతయినా ఉన్నదని తెలియజేసారు. విద్యార్థినిలు చదువుపై శ్రద్ధ వహించి ఉన్నత లక్షాలను అధిరోహించాలని, ఆర్థికంగా నిలబడాలని సూచించారు. కార్యక్రమంలో పోక్సో చట్టం, సమాచార హక్కు చట్టం, బాలకార్మిక నిర్మూలన చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, జువైనెల్ జస్టిస్ యాక్ట్, ఉచిత న్యాయసేవా సహాయంపై విద్యార్థు లకు తెలియజేసారు. బాల్య వివాహ బాధితులు, బాల కార్మికులు ఎక్కడైనా ఉన్నట్లు గుర్తిస్తే పాఠశాల ప్రధానో పాధ్యాయులకు గాని, స్థానిక తహసీల్దార్ లేదా స్థానిక పోలీస్ అధికారికి లేదా మండల లీగల్ సర్వీసెస్ కార్యాలయంలో గాని లేదా 1098 కి ఫోన్ ద్వారా తెలుపవచ్చని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యాంగా ఉంచ బడతాయని తెలియజేసారు. ఏ సమాచారం గురించి తెలుసుకో వాలనుకున్న మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయంను సంప్రదించ వచ్చని తెలిపారు. కార్యక్రమంలో బార్ వైస్ ప్రెసిడెంట్ మానెన్న, సీనియర్ న్యాయవాదులు పాండురంగా రెడ్డి, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్లు, కళాశాల ప్రధానో పాధ్యాయులు విజయ, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పాత కక్షలతో ఇరు వర్గాల ఘర్షణ బగ్గుమన్న ఖాజాపూర్

* ఈ ఘర్షణలో పదిమందికి పైగా గాయాలు

**సిర్గాపూర్ మార్చి 04 (ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని ఖాజాపూర్ గ్రామంలో ఆదివారం నాడు రాత్రి ఇరువర్గాల ఘర్షణలో ఏడుగురికి గాయాలైనట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామానికి చెందిన రాసాలం, గైని అనే రెండు కుటుంబాల మధ్య పాత కక్షలు చలరేగడంతో కట్టేలు, రాళ్లతో దాడులు చేసుకున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఇరువు వర్గాల ఘర్షణలో రాసాలం ధన్రాజ్, హన్మంతు, సాయిలు, ఆకాష్, బషప్ప, గైని అశోక్, గైని మశ్చందర్ తదితరులకు గాయాలైనట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ ఘర్షణలో తీవ్ర గాయాలైన వారికి నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటన తెలుసుకున్న సిర్గాపూర్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ఇరువర్గాలపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. ఈ సంఘటనకు సంబందించిన పూర్తి సమాచారం ఇంక తెలియాల్సి ఉంది.

# దుర్గమ్మ సన్నిధిలో భక్తుల నిలువు దోపిడి

* కొబ్బరికాయ ధర రూ. 50
* జీవాల కట్టింగ్‌కు రూ. 400
* నుండి రూ. 800 వరకు
* ఏడుపాయల లో ఏరులై పారుతున్న మద్యం అమ్మకాలు
* అంతా పాలక వర్గం కనుసన్నాహల్లోనే జరుగుతున్న వైనం








**ప్రతినిధి మెదక్ ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్దిచెందిన ఏడుపాయల వనదుర్గ మాతా దేవస్థానంలో నిలువుదోపిడి చేస్తున్నారు.భక్తులకు సౌఖర్యం కల్పించాల్సిన పాలక వర్గం అందుకు భిన్నంగా వ్యవహారిస్తుంది.ఒక్కో కొబ్బరి కాయను రూ. 50 విక్రయిస్తూ భక్తులను నిలువు దోపిడి చేస్తున్నారు. కొబ్బరి కాయతో పాటు రూ. 5 విలువ చేసే అగర్‌బత్తీలు, పసుపు, కుంకుమ, చిన్నపాటి నెయ్యి దీపం కలిపి దర్జాగా రూ. 50 కి విక్రయిస్తున్నారు. వీటి మొత్తం కలిపితే బయట మార్కెట్లో ధర రూ. 25 లభిస్తోంది. కానీ అమ్మవారి దేవ స్థానంలో మాత్రం రూ. 50 విక్రయిస్తున్నారు. ఈ లెక్కన ఒక్కో కొబ్బరి కాయకు అదనంగా రూ. 25 తీసుకుంటున్నారు. మెదక్ జిల్లాలో ఏడుపాయల వన దుర్గామాతను దర్శించుకునేందుకు తెలంగాణతో పాటు, మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌తో పాటు వివిద రాష్ట్రాల నుండి ప్రతి ఏటా లక్షలాది మంది భక్తులు వస్తుంటారు. ప్రతి ఏటా మహాశివరాత్రికి మూడు రోజుల పాటు ఉత్సవాలు జరుగుతుంటాయి. ఈ నెల 8 నుండి 10వ, తేది వరకు జరిగే ఉత్సవాలకు 10 లక్షల నుండి 15 లక్షల మంది భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు. ఇక్కడ కొబ్బరి కాయ నుండి మొదలుకుని అన్నింటి ధరలు రెండింతలు ఎక్కువగా వసూళ్లు చేస్తున్నారు. ఒక్కో జీవం గొర్రె, మేక కటింగ్‌కు రూ. 400 నుండి దాని బరువును బట్టి రూ. 800 వరకు వసూళ్లు చేస్తున్నారు. అంతే కాకుండా ఇక్కడ 300 పైచిలుకు దుకాణాలు వెలిశాయి. వీటిలో 70 శాతం షాపుల్లో మద్యం విక్రయిస్తుంటారు. ఒక్కో బాటిల్‌కు రూ. 50 నుండి రూ. 100 వరకు అదనంగా వసూళ్లు చేసి విక్రయాలు చేస్తున్నారు. అర్ధరాత్రి అపరాత్రి అయినా మద్యం దొరుకుతుంది. ఈ తతంగామంతా పాలక వర్గానికి తెలిసే జరుగుతుందని ఇక్కడికి వచ్చే భక్తులు చెబుతున్నారు.

### మద్యం సేవించి తరుచూ మృత్యువాత పడుతున్నారు.

ఏడు పాయల దేవస్థానంలో విచ్చల విడిగా మధ్యాన్ని విక్రయిస్తుండటంతో దూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు మధ్యం సేవించి స్నానాలు చేసేందుకు ఘనాపూర్ ఆనకట్ట(ప్రాజెక్టులోకి ) దిగి నీట మునిగి ప్రతి ఏటా ముగ్గురు, నలుగురు మృత్యువాత పడుతున్నారు. అయినా ఇక్కడ మధ్యం అమ్మకాలపై అధికారులు దృష్టి సారించక పోవటం దురదృష్టం. ఈ విషయంపై ఇప్పటికైనా ఉన్నతాధి కారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### పాలకపక్షం నిర్ణయించిన ధర

ఏడుపాయల్లో కొబ్బరి కాయ ధర రూ. 50 విక్రయిస్తున్న మాట వాస్తవమే. ఇది పాలక వర్గం నిర్ణయించిన ధరకు విక్రయాలు జరుగుతున్నాయి. ఇక్కడ కమిటీ ఆదేశాల మేరకే విక్రయాలు జరుగుతుంటాయని ఏడుపాయల దేవస్థానం ఈవో మోహన్‌రెడ్డి అంటున్నారు.

## మానవత్వం లేని బిఆర్ఎస్ ఎమ్మెల్యే

* బీజేపీ మహిళా మోర్చ అసెంబ్లీ కన్వీనర్ జ్యోతి పండాల్



**జహీరాబాద్, మార్చ్ 04( ప్రజా జ్యోతి న్యూస్ )** దిడిగి గ్రామానికి చెందిన ఒక కుటుంబం రోడ్ ఏక్సిడెంట్ కి గురై కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న పాప ఆపరేషన్ కి 15 లక్షల రూపాయలు అవసరమొచ్చి మన సౌమ్యుడైన ఎమ్మెల్యేకి ఒక వ్యక్తి ఫోన్ చేసి సహాయం చేయమంటే ఇప్పుడు సహాయం చేయడం కాదు. ఆపరేషన్ అయిన తరువాత డాక్యుమెంట్స్ తెస్తే సీఎం రిలీఫ్ ఫండ్ కింద చేయిస్తా అని అనడం చాలా బాధాకరం. మన ఎమ్మెల్యేకి ఆ వ్యక్తి అంటున్న మాటలు అర్థం కాలేదు అనుకుంటా అందుకే నేను ఈ స్టేట్మెంట్ ద్వారా ఎలా సహాయం చేయాలో తెలియజేయా లని అనుకుంటున్నాను. సహాయం చేయాలన్న మనసు ఉంటే మార్గ ముంటది. పైగా మీ లాంటి పెద్దలకి చాలా సులువైన విషయం. మీకు డబ్బుల సహాయం చేసే స్థోమత లేక పోతే మీరు హెల్త్ మినిస్టర్ కి ఫోన్ చేసి సహాయం చేయవచ్చు, లేదా మీరే హాస్పిటల్ కి ఫోన్ చేసి బిల్ అంత కాకుండా అతి తక్కువలో ఆపరేషన్ అయ్యేలా చూడండి అని హాస్పిటల్ సిబ్బంతో కూడా మాట్లాడ వచ్చు, లేదా మన జహీరాబాద్ లో చుట్టూ పక్కల కంపెనీ వాళ్లకి ఫోన్ చేసి తక్షణ సహాయం కింద సీ ఎస్ ఆర్ ఫండ్స్ రూపం లో సహాయం చేయవచ్చు, మీకు మరి అంత పెద్ద మనసు ఉంటే మీరే ఆ కరచు బరించి ఆపరేషన్ తర్వాత సీ ఎం రిలీఫ్ ఫండ్ క్లెయిమ్ చేసుకొని మీరే తీసుకోండి. అంతే గానీ ఆపరేషన్ తర్వాత రా ఫండ్ ఇపిస్త అంటే అక్కడ ప్రాణాలు పోతాయి ప్రైవేట్ హాస్పిటల్లో ఒక్క రూపాయి కట్టంది ఆపరేషన్ కాదు కదా ఒక్క మందు గోలి కూడా ఇవ్వరు. అతను ఆపరేషన్ తర్వాత సహాయం కావాలంటే మీ దగ్గరకి ఎందుకు వస్తాడు కాంగ్రెస్ వాల దగ్గరికి వెళ్లి సీ ఎం రిలీఫ్ ఫండ్ తెచ్చుకుంటాడు. మీరు ఎం అభివృద్ధి చేయక పోయిన ప్రజలు మీకు ఓటు వేస్తే ఇదా మీరు ప్రజలకి చేసే సేవ. మీకు హాస్పిటల్ పేరు పలకడం రావడం లేదు సీ ఎం రిలీఫ్ ఫండ్ అనడం రావడం లేదు. మీరు ఎమ్మెల్యే ఎలా అయ్యారో దేవుడికి తెలియాలి ప్రజలకే తెలియాలి. ఈ భూ ప్రపంచం మీద మీలాంటి వ్యక్తి దొరకడని ప్రజలు మిమల్ని గెలిపించారు. అందుకు మీరు వాళ్లకి తగిన శాస్తి చేస్తున్నారు. ప్రపంచంలో ఎక్కడ కూడా మీ లాంటి ఎమ్మెల్యే నీ నేను ఎప్పుడు చూడలేదు నాకు తెలిసి ఇక ముందు కూడా చూడక పోవచ్చు.

## ఏడుపాయల వన దుర్గ భవాని జాతర విజయ వంతం చేద్దాం

* ఆధ్యాత్మికం ఉట్టిపడేలా వన దుర్గమ్మ వారి జాతర నిర్వహించాలి .
* వన దుర్గ భవాని అమ్మవారు మహిమాన్వితం
* వన దుర్గ భవాని అమ్మవారి సేవలో తరించాలి
* మెదక్ ఎమ్ ఎల్ ఎ డా: మైనం పల్లీ రోహిత్ రావు



**మెదక్ ప్రతినిధి ప్రజాజ్యోతి:** ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ఏడు పాయల జాతర ఏర్పాట్లు చేయాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో ఏడుపాయల వన దుర్గ భవాని మాత జాతర పై మెదక్ ఎమ్మెల్యే డా: మైనం పల్లీ రోహిత్ రావు అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే డా మైనం పల్లీ రోహిత్ రావు మాట్లాడుతూ ఎంతో మహిమాన్వితం తో ఏడుపాయల వన దుర్గ భవాని జాతర నిర్వహించాలని, ఆధ్యాత్మికత ఉట్టిపడేలా జాతర ఏర్పాట్లు చేయాలని, ఏడుపాయల వనదుర్గ భవాని అమ్మవారి సేవలో తరించాలని, ఏడుపాయల అమ్మవారికి,మెదక్ ప్రజలకు సేవ చేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని, అధికారులు భక్తులకు ఎలాంటి లోటు పాట్లు లేకుండా జాతర విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు.జాతర నిర్వహణలో. త్రాగు నీరు, మరుగుదొడ్లు, అదనపు స్నాన ఘట్టాలు, బ్యాటరీ ట్యాప్స్, అంతర్గత రోడ్లు, వైద్యం, వసతి, పారిశుద్ధ్యం, నిరంతర విద్యుత్ సరఫరా, రహదారుల అభివృద్ధి , క్యూలైన్ తదితర ఏర్పాట్లు మరియు ప్రతి ఏడాది భక్తుల తాకిడి పెరుగుతూనే వుంది. ఈ ఏడాది 07 లక్షల మంది దుర్గ భవాని మాతను దర్శించుకొనున్నట్లు ప్రాథమిక అంచనా వేశారని అన్నారుభక్తుల తాకిడికి అనుగుణంగా జిల్లా పాలన యంత్రాంగం ఏర్పాట్లలో నిమగ్నమైందని చెప్పారుతెలంగాణలో మెదక్ జిల్లాలో ప్రముఖ ప్రసిద్ధిగాంచిన ఏడుపాయల జాతర ఏడాదికి ఒకసారి 03రోజుల పాటు జరుగుతుంది. ఈ జాతరకు రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి సైతం భక్తులు తండోపతండాలాగు తరలి వస్తారని అన్నారు.ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులతో శాఖల వారీగా మాట్లాడారు. పారిశుద్ధ్యంలో ఐదుగురు సెక్టర్ ఆఫీసర్లను, 100 డస్ట్ బిన్ లు, ఒక షిఫ్ట్ లో 300 మంది పనిలో నిమగ్నం అయ్యేటట్లుగా ఏర్పాట్లు చేస్తున్నామని ,పనిలో నిమగ్నమయ సిబ్బందికి ప్రత్యేక డ్రెస్ కోడ్ లు ప్రత్యేక పాగింగ్ ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు ఎమ్మెల్యే కు వివరించారు. దర్శన కోసం ప్రత్యేకంగా బ్యారికేడ్లు , పార్కింగ్, విఐపి పార్కింగ్ ,చెక్ డాం దగ్గర, భక్తుల క్యూ లైన్ ల కోసం పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.ప్రత్యేకంగా గజ ఈతగాళ్లను ఏర్పాటు చేస్తున్నామని 130 మంది గజ ఈతగాళ్లు ఉండేటట్లు రెండు షిఫ్ట్ లో పనిచేసేటట్టు నియామకం చేస్తున్నట్లు వివరించారు. భద్రత కోసం ప్రత్యేకంగా ఎన్ సీసీ ,పోలీస్ ,ఎన్ ఎస్ ఎస్ టీమ్ లు,100 సిసి కెమెరాలు నాలుగు అంబులెన్సులు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. వికలాంగులు వృద్ధుల కోసం ప్రత్యేకంగా 20 వీల్ చైర్లు ఏర్పాటు చేశామన్నారు.

### జాతర కోసం ప్రత్యేకంగా వైద్య శాఖను అలర్ట్ చేశారు.

ఇందులో భాగంగా 250 మంది వైద్య సిబ్బందిని ,నాలుగు అం బులెన్స్లు, శానిటైజర్లు మాస్కులు 10 మెడికల్ క్యాంపులు ఫాగింగ్ ఏర్పాటు,మందులు ,టాబ్లెట్స్ ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్, పాముకాటు మందులు అందుబాటులో ఉన్నాయని అధికారులు వివరించారు.ప్రత్యేకంగా రవాణా సదుపాయం గురించి మాట్లాడుతూ అనేక రూట్లో వివిధ జిల్లాల నుంచి హైదరాబాదు లాంటి ప్రత్యేక నగరాల నుంచి భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున మొత్తం వనదుర్గ భవాని దేవస్థానానికి 1507 ప్రత్యేక బస్సులు 8 మినీ బస్సులు ఏర్పాటు చేస్తున్నామన్నట్లు అధికారులు ఎమ్మెల్యే కు తెలియజేశారు.

దొంగతనాలు ,జేబు దొంగల నివారణ కోసం ప్రత్యేకంగా మఫ్టీ పోలీసులు ,మహిళల రక్షణ కోసం షీ టీంలు ఎక్సైజ్ లో లోటుపాట్లను తెలియజేయడం కోసం ఎక్సైజ్ టీంలు ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువగా అమ్మేటువంటి పదార్థాలపై నిఘా పెంచాలని ఎమ్మెల్యే రోహిత్ రావు అధికారులకు తెలియజేశారు. జాతరలో నిరంతరాయంగా విద్యుత్ సౌకర్యం కల్పించాలని కనురెప్ప మీటే సమయంలో కూడా విద్యుత్ పోకుండా చర్యలు తీసుకోవాలని అనేక రకాలుగా రక్షణ కల్పించాలని అధికారులను సూచించారు.వన దుర్గ భవాని జాతరలో ఈసారి వినూత్నంగా ఉండడం కోసం అడవి జంతువులు,క్రూర మృగాతో భక్తులను భయభ్రాంతులను రక్షణ కోసం ఫైర్ క్రాకర్స్ ను నిర్వహించాలని కొత్తగా ఏర్పాటు చేయాలని సూచించారు. గతం కంటే భిన్నంగా గతం కంటే వినూత్నంగా గతం కంటే నూతనంగా అమ్మవారి యొక్క దర్శన ఏర్పాట్లు చేయాలని టికెట్ కౌంటర్లు పెంచాలని ప్రసాదం కౌంటర్లు పెంచాలని టికెట్ కౌంటర్లు అయిదు, ప్రసాదం కౌంటర్ 25 గా పెంచాలని ,ఫైన్ బోర్డులు, సైన్ బోర్డులు ,రూట్ మ్యాప్‌లు ఏర్పాటు చేయాలని , భక్తులకు తాగునీటి సరఫరాలో ఇబ్బంది కలగకుండా ఉండాలని ప్రత్యేకంగా నీటి కులాయిలు ఏర్పాటు చేయాలని నీటి కులాయిలను శుభ్రం చేయాలని కలుషిత నీటిని వెంట వెంటనే తొలగించాలని ఎమ్మెల్యే అధికారులకు తెలిపారు. భక్తి ,సామాజిక విలువలు, సంస్కృతి, పెంపొందిచేటట్లుగా అనేక రకాల సామాజిక కార్యక్రమాలు,సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని భక్తిని ఉట్టిపడే విధంగా అన్ని రకాల కార్యక్రమాలు నిర్వహించాలని ఎమ్మెల్యే అధికారులకు తెలిపారు. అదరపు కలెక్టర్ వేంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ జాతర సందర్భంలో భక్తులు రద్దీ ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున దానికి అనుగుణంగా అధికారులు ఏర్పాటు చేయాలని ఏర్పాట్లలో ఎలాంటి పొరపాట్లు ఉండకుండా చర్యలు తీసుకొని ఏ ఒక్క భక్తుని కూడా ఇబ్బందు లేకుండా చేయాలని వివరించారు. అదరపు కలెక్టర్ రమేష్ మాట్లాడుతూ వన దుర్గా భవాని కొంగు బంగారం అని కోరికలు తీర్చే తల్లి అని రాష్ట్రం నలుమూల నుండి భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున దృష్టిలో ఉంచుకొని అన్ని రకాల కార్యక్రమాలు నిర్వహించి జాతరను విజయవంతం చేయాలని ప్రత్యేకంగా దేవాలయాన్ని అలంకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీఓ రమాదేవి,జిల్లా అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

## ఉజ్జంపాడ్ గ్రామ పంచాయితీ భవనం కొరకు భూమి పూజ



**సిర్గాపూర్ మర్చి 04(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని ఉజ్జంపాడ్గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం కొరకు భూమి పూజ చేశారు.డిపిఓ 20 గుంటల గ్రామ ఖండం భూమిలో టికెపిని నిర్మించారు.గ్రామ సర్పంచ్ శోభావతి శేరికార్ మాట్లాడుతూ ఇప్పుడు అదే క్రీడా ప్రాంగనంలో బిఆర్ఎస్ కడుతుంటే అడ్డు తగలిన అధికారులు ఇప్పుడు డిపిఓ కలెక్టర్ గారి ఆదేశాలను ధిక్కరిస్తు ఎమ్మెల్యే గారే కట్టామని చెప్పారని కోతే నర్సింహారెడ్డి, పండరి పటేల్, విశ్వనాథ్ శేరికార్, మాదిగ హన్మంతుతో చెప్పారని అన్నారు.

## కీర్తి శేషుల కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేత



**సిర్గాపూర్ మార్చి 04(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పల్ గ్రామానికి చెందిన కీర్తి శేషులు కుమ్మరి కిష్టయ్య కూతుళ్లు సావిత్రి, శ్రీవాణిని కడ్పల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్ పెద్దల సమక్షంలో నిత్యావసర సరుకులు అందజేశారు. పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్‌ను కడ్పల్ గ్రామం తరపున మాజీ ఎంపీటీసీ పరమేశ్వర్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.నరసింహారెడ్డి, వి.శ్రీనివాస్ రెడ్డి, జి.విజయ్ రాజ్, సిహెచ్. వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## వెంటనే రైతు రుణమాఫీ చేయాలి

**మనోహరాబాద్, మార్చ్ 04 ( ప్రజా జ్యోతి )** నెరవేర్చలేని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలిసోమవారం, విలేకరుల సమావేశంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పురం మహేష్, వ్యాఖ్యానించారు.రానున్న లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ బిజెపి మధ్య పోటీ తప్ప కాంగ్రెస్ తో బిఆర్ఎస్ కు పోటీ కాదు అని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు పై దుష్ప్రచారం మాని.కుంగిన పిల్లర్ల కు మరమ్మత్తులు చేపట్టి కాళేశ్వరం ప్రాజెక్టుతో రాష్ట్రాని కి మేలు జరిగే విధంగా చర్యలు చేపట్టాలి. రెండు లక్షల రుణమాఫీ పథకం వెంటనే అమలు చేసి రైతుల రుణాలు రద్దు చేయాలి అన్నారు.కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ పార్టీ పై తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై విమర్శలు చేయడం మానాలని అని బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పురం మహేష్, డిమాండ్ చేశారు.సాగునీరు అందక రైతన్నలు ఆందోళనలో వున్నా పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతసేపు కాళేశ్వరం కూలింది అని ప్రచారం చేయడమే ప్రధాన పనిగా పెట్టుకుంది.ఆరు గ్యారెంటీలు అమలు చేయాలంటే తెల్ల రేషన్ కార్డు ఉన్నవారే ప్రధానం అన్న సీఎం రేవంత్ రెడ్డి,వెంటనే అర్హులైన వారందరికీ తెల్లా రేషన్ కార్డులు పంపిణీ చేయాలి.తెల్ల లేషని కార్డు లేనివారికి 6 గ్యారంటీల పథకాలు అమలు అందని ద్రాక్షగా మారింది 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ వినియోగదారులకు తీవ్రంగా నష్టం జరిగింది.

## ప్రజా సంక్షేమమే వారధిగా అధికారులు పనిచేయాలి

* అధికారులు కరెంట్ సమస్య రానీయకుండా చూడాలి
* ఎమ్మెల్యే డా మైనం పల్లీ రోహిత్ రావు.




**మెదక్ ప్రతినిధి ప్రజాజ్యోతి :** స్థానిక మండల పరిషత్ సర్వ సభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.శాఖల వారీగా అభివృద్ధి సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు మాట్లాడుతూ మండల సర్వసభ్య సమావేశం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని క్షేత్రస్థాయిలో లోటుపాట్లను సరిదిద్దుకొని అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ చేసేందుకే ఈ కార్యక్రమాన్ని ప్రతి మూడు నెలలకు ఒకసారి మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసి సమస్యలను స్వయంగా తెలుసుకోవడం జరుగుతుందని చెప్పారు. విద్యుత్ సమస్యలపై ప్రజా ప్రతినిధులు లేవనెత్తే అంశాన్ని స్థానిక శాసనసభ్యులు పరిగణలోకి తీసుకుని అధికారులు సమన్వయపరుస్తూ కరెంటు సమస్యలపై స్పందించి అధికారులు పరిష్కార దిశగా కృషి చేయాలని, కరెంట్ సమస్య రాకుండా చూడాలని, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. ప్రజలకు త్రాగునీరు అందించాలని, పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని తను అభివృద్ధి ,ప్రజల పక్షమే అన్నారు.ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ రఘు, ఎంపీపీ యమున జయరామ్ రెడ్డి, వైస్ ఎంపీపీ మార్గం ఆంజనేయులు, పి ఎస్ ఎస్ సి చైర్మన్ హనుమంత్ రెడ్డి, సీతారామయ్య విద్యుత్ పంచాయతీ రాజ్ ,ఆర్డబ్ల్యూఎస్ స్త్రీ శిశు సంక్షేమ, సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణంలో ఉన్న పోలియో చుక్కలు తప్పనిసరి

- చిన్నారుల బంగారు భవితకు రెండు చుక్కలు
- ఏఎన్ఎం మాధవి

తాండూర్ మార్చి 4 ప్రజా జ్యోతి :
చిన్నారుల బంగారు భవిష్యత్తుకు రెండు పోలియో చుక్కలు చాలని ఏఎన్ఎం మాధవి ప్రయాణికులకు అవగాహన కల్పించారు. సోమవారం రోజు తాండూర్ బస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల పంపిణీ



యూనిట్లో ప్రయాణికులకు అవగాహన కల్పిస్తు అప్పుడే పుట్టిన శిశువు మొదలుకొని ఆరు సంవత్సరాల వయసులోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలని అవగాహన కల్పిస్తున్నారు. ఆదివారం రోజు పలు గ్రామాలలో ప్రారంభించిన పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని మరో రెండు రోజుల పాటు ప్రయాణంలో ఉన్న చిన్నారులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లలో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పోలియో చుక్కల పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. సోమవారం రోజు తాండూర్ బస్ స్టేషన్ లో 40 మందికి పైగా పోలియో చుక్కలు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ట్రైనింగ్ సిబ్బంది ఉన్నారు.

## ఆరు అద్దె బస్సులను రద్దు చేసిన డిపో మేనేజర్

- ఇన్సూరెన్స్ ఉంటేనే అనుమతి
- ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది రానివ్వం

తాండూర్ మార్చ్ 4 ప్రజా జ్యోతి:
తాండూర్ బస్ డిపోకు చెందిన ఆరు అద్దె బస్సులకు ఇన్సూరెన్స్ సౌకర్యం లేకపోవడంతో గత 15 రోజులుగా డిపోకే పరిమితమయ్యాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో అత్యధికంగా మహిళాలు ఆర్టిసి ప్రయాణాన్ని ఎంచుకుంటున్నారు. దీంతో సోమవారం రోజు సమయనికి బస్సులు లేకపోవడంతో తాండూర్ డిపోలో



ప్రయాణికుల రద్దీ బాగా పెరిగింది. ఇదే విషయమై తాండూర్ బస్సు డిపో మేనేజర్ సమతా రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన విలేకరితో మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకునేందుకు బస్సుల సంఖ్య పెంచడంతోపాటు ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకున్నామన్నారు. తాండూర్ డిపోకు చెందిన 35 అద్దె బస్సులలో ఆరు అద్దె బస్సులకు ఇన్సూరెన్స్ సౌకర్యం లేకపోవడంతో గత 15 రోజులుగా డిపోలో నిలిపివేశామని చెప్పారు. ఇన్సూరెన్స్ లేని అద్దె బస్సులను రద్దు చేస్తు సంబంధిత రూట్లలో నడిపేందుకు అనుమతి నిరాకరించామన్నారు. ఇన్సూరెన్స్ లేని ఆరు అద్దె బస్సులను టర్మినేట్ చేస్తూ ఉన్నతాధికారులకు నివేదిక సైతం సమర్పించమన్నారు. తదుపరి ఉన్నతాధికారుల ఆదేశానుసారం చర్యలు ఉంటాయన్నారు.

## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

- ఎస్ డబ్ల్యు ఓ, ఇంచార్జ్ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి ఎన్.మల్లేశం

వికారాబాద్ ప్రతినిధి మార్చ్ 04(ప్రజా జ్యోతి):
హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట్ తో పాటు రామంతపూర్ లో 2024-25 సంవత్సరంనకు ఒకటవ 1వ తరగతి ప్రవేశాల కొరకు గిరిజన బాల బాలికల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇంచార్జ్ జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి ఎన్.మల్లేశం తెలిపారు.



(లంబాడ) 4, ఎరుకల,చెంచు 1, ఇతర గిరిజన తెగలు 1 మొత్తం 06, (%ూ% బాలురు -03, %ూ% బాలికలు -03) ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. అభ్యర్థులు వికారాబాద్ జిల్లా వాస్తవ్యులై ఉండి,తల్లి దండ్రుల వార్షికాదాయం గ్రామీన ప్రాంతాలలో రూ.1.5 లక్షలు, పట్టణ ప్రాంతాలలో రూ. 2 లక్షల లోపు ఉండాలని చెప్పారు.
ఒక కుటుంబం నుండి ఒక విద్యార్థికి మాత్రమే హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ క్రింద అవకాశము కల్పించబడునని దరఖాస్తులు జిల్లా గిరిజన అభివృద్ధి కార్యలయం,గది నం:ఎస్-03 సెకండ్ ఫ్లోర్ ,కలెక్టర్ కార్యాలయ ఆవరణ,వికారాబాద్ నందు తేది.04.03.2024నుండి లభించునని తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులను చివరి మార్చి 11న సాయంత్రం 5 గంటలలోపు పంపించాలని తరువాత వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవని చెప్పారు. అభ్యర్థి పుట్టిన తేది: 01.06.2017 నుండి 31.05.2018 మద్య కాలములో జన్మించిన వారు అర్హులని అన్నారు. మరిన్ని వివరాలకు 990859848 ఫోన్ నెంబర్లు సంప్రదించాలని సూచించారు.

## హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ - ప్రైమ్ వాలీబాల్ లీగ్

హైదరాబాద్, మార్చి 04 (ప్రజా జ్యోతి) :
రూపే ప్రైమ్ వాలీబాల్ లీగ్ మూడో సీజన్‌లో హైదరాబాద్ బ్లాక్ హాక్స్‌పై



జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియం చెన్నై లో సోమవారం ఏ-23 ఆధ్వర్యంలో బెంగళూరు టార్పెడోస్ మ్యాచ్ లో 15-6, 15-11, 15-12 తేడాతో విజయం సాధించిందని రూపే ప్రైమ్ వాలీబాల్ లీగ్ ప్రతినిధులు సోమవారం నగరంలో విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా సేతు టిఆర్ ఎంపికైనట్లు వారు తెలిపారు.

## గ్రామ పంచాయతీల భవనాల నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలి

- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి

వికారాబాద్ ప్రతినిధి, మార్చ్ 04(ప్రజా జ్యోతి):
జిల్లాలో గ్రామా పంచాయతి బిల్డింగ్ నిర్మాణ పనులు పూర్తి చేసి గ్రామా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశించారు. సోమ వారం ఉదయం టెలి కాన్ఫరెన్సు ద్వారా జిల్లాలో జరిగే అభివృద్ధి నిర్మాణ పనులలో గ్రామా పంచాయతి బిల్డింగ్ లేకుండ గ్రామా పంచాయతి ఉ ఒడకూడదని, నిర్మాణ పనులలో జాప్యం జరుగకుండా ప్రతి రోజు జరగాల్సిన పనులకు ఎన్ని మిల్లర్లు, ఎంత మంది లేబర్ ఉంటె పనులు త్వరగా పూర్తి చేయవచ్చు అనే విదంగా ముందుకెళ్ళాలని సూచించారు. అంచనా ప్రకారము పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. బొమ్రాష్ పెట్ , కోడంగల్ మండలాల లో సి సి రోడ్ల నిర్మాణ పనులు ఎక్కడ కూడా ఆగ



కుండ పనులు జరగాలని, ప్రతి గ్రామ పంచాయతి బిల్డింగ్స్, స్కూల్స్ కాంపౌండ్ వాల్స్, కిచెన్ షేడ్స్ నిర్మాణ పనులు ఏవైతే ముందే ప్రారంభించి పూర్తి కాని పనులను సత్వరమే పూర్తి చేసి, పూర్తి అయిన వాటికీ తప్పని సరిగా ఎఫ్ టి ఓ జనరేట్ చేయాలనీ అధికారులకు ఆదేశించారు. జిల్లాలో సిసి రోడ్లకు మంజూరైన నిదులతో అంచనాలను రూపొందించుకొంటూ సి సి రోడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయలని అధికారులకు ఆదేశించారు. సంబంధిత కాంట్రాక్టరల తో మాట్లాడి లేబర్ ను సమీకరించి పనులు పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. టెలి కాన్ఫరెన్సు లో పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు డి ఇ లు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ధరణి పెండింగ్ దరఖాస్తులను ఈ నెల 9 వరకు పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

వికారాబాద్ ప్రతినిధి మార్చి 04(ప్రజా జ్యోతి):
నిర్ణీత గడువు లోపు ధరణి పోర్టల్ లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించేందుకు ఈ నెల 9 వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్ ద్వారా పూర్తి చేసేందుకు చర్యలు



తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా మండల తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ధరణి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి కి సంబంధించి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను ఆర్ ఎస్ ఆర్ ప్రకారం సత్వరమే పరిష్కరించాలని అన్నారు. రి సర్వే సెటిల్మెంట్ రిజిస్టర్ ప్రకారం సర్వే నెంబర్ వారిగా గ్రామా పంచాయతి బోర్డ్ పై డిస్ప్లే చేయాలన్నారు. ఎన్ని దరకాస్తులు పెండింగ్ ఉన్నవి, ఇప్పటి వరకు ఎన్ని పూర్తి చేశారు. రీ సర్వే సెటిల్మెంట్ రిజిస్టర్ ప్రకారం చెక్ చేసుకోవాలని, ఆన్ లైన్ లో ఉండే పహని ప్రకారం చెక్ చేసి రిజెక్ట్ చేయాల్సి వస్తే కచ్చితమైన కారణాలు ఉండాలన్నారు. గడువు లోపల పెండింగ్ ఉన్న సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైతే ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి ఆన్లైన్ లోనే కాకుండా ఫైల్స్ రూపంలో కూడా నిర్వహించాలని తహసీల్దార్లను ఆదేశించారు. చాల జాగ్రత్తగా వేగవంతంగా ఈ స్పెషల్ డ్రైవ్ ను పూర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మినారాయణ , ధరణి ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

**ప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియట్ పరీక్షలు:**
ప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను



నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి తెలిపారు. సోమ వారం జిల్లా లో పరిగి మండలం విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని ఆయన తనిఖీ చేసారు. కేంద్రంలో సీసీ కెమెరాలు, వసతులు, పరీక్షా నిర్వహణ తీరును ఆరా తీశారు. ఈ సందర్బంగా పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నామని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ కు అధికారులు వివరించారు. విద్యార్థులు మాస్ కాపీయింగ్ కు పాల్పడకుండా ఇన్విజిలేటర్లు కఠినంగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష కేంద్రంలోకి విద్యార్థులు సెల్ ఫోన్లు తీసుకురాకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. పరీక్షా కేంద్రంలో మొత్తం 267 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా, 261 మంది విద్యార్థులు పరీక్ష కు హాజరయ్యారని, 06 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు సంబంధిత అధికారులు కలెక్టర్ కు తెలియజేశారు. ఏం ఆర్ ఓ ఆనంద రావు , కళాశాల ప్రిన్సిపల్ అంజయ్య చీఫ్ సుపరింతెన్డేంట్ మక్బూల్ , డి ఓ లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

# ఈనెల 6న పాలమూరుకు రేవంత్ రెడ్డి

### సీఎం రేవంత్ రెడ్డి సభను జయప్రదం చేయండి

### అనుకున్న ప్రకారమే ప్రజలకు అన్ని వరాలు అందిస్తాం

### మీడియా సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ వెల్లడి

కొత్తూరు మార్చి 04 (ప్రజా జ్యోతి)
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనెల 6న పాలమూరుకు రానున్నారు.. జిల్లా కేంద్రంలో బహిరంగసభ



నిర్వహించేందుకు సన్నాహా లు జరుగుతున్నాయనీ సీఎం రేవంత్ రెడ్డి సభను పెద్ద ఎత్తున ప్రజలు జయప్రదం చేసి పాలమూరు ముద్దుబిడ్డను ఆశీర్వదించాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. గత పది ఏళ్లుగా ప్రజలు సరైన ప్రజారంజక పాలన అందక ఇబ్బందులు ఎదుర్కొన్నారని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను కళ్లారా చూసిన సీఎం రేవంత్ రెడ్డి అనేక పోరాటాలు నిర్వహించి అన్ని వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అన్ని సంక్షేమాలు అమలు చేయాలనీ ప్రజల పరిస్థితిలకు అనుగుణంగా 6 గ్యారంటీలను ప్రవేశపెట్టి అందులో నాలుగు గారెంటీలు పూర్తి చేయడం జరుగుతుందని, మరికొద్ది రోజుల్లో ఆరు గ్యారెంటిలు కూడా పూర్తి చేస్తామని అన్నారు. పరిపాలనాపరంగా ఇబ్బందులు ఎదురవడం సహజమేనని వాటిని అధికమించి ముందుకు సాగుతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. తమ ప్రియతమ నేత రాహుల్ గాంధీ చేపట్టిన న్యాయ యాత్రకు బాసటగా పాలమూరు జిల్లాలో కూడా కాంగ్రెస్ గళం వినిపిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అన్యాయాలు దుర్మార్గాలపై నిలదీసే దమ్ము ధైర్యం కాంగ్రెస్ పార్టీకే ఉందని ఈ సందర్భంగా చెప్పారు. కేంద్రంలో దుర్మార్గమైన పాలనను అంతమొందించాలని శంకర్ పిలుపునిచ్చారు. ఈ మీడియా సమావేశంలో మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, రఘు, చెంది తిరుపతి రెడ్డి, చెన్నయ్య, బాలరాజ్ గౌడ్, రాజు, చంద్రశేఖర్, శ్రీకాంత్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, కృష్ణారెడ్డి, ముబారక్, మెహబూబ్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాలమూరు సభకు సంబంధించిన వాల్ పోస్టర్ ను ఎమ్మెల్యే శంకర్ తదితర శ్రేణులు విడుదల చేశారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

### చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి

శేరిలింగంపల్లి,మార్చి04(ప్రజాజ్యోతి):
మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని చేవెళ్ల భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. హొటల్ దసపల్లాలో శేరిలింగంపల్లి కమ్యూనిటీకి చెందిన రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఆర్‌డబ్ల్యూఏ)



సభ్యులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చేవెళ్ల బీజేపీ అభ్యర్థిగా కొండా విశ్వేశ్వర్ రెడ్డిని పరిచయం చేశారు. ఈ వేదిక స్థానిక సమస్యలను అర్థం చేసుకోవడం, పరిష్కరించడంపై దృష్టి పెట్టింది. ఈ సందర్భంగా ఇంటరాక్టివ్ సెషన్ జరిగింది. ఈ సెషన్‌లో కొండా విశ్వేశ్వర్ రెడ్డి సంఘం కోసం తన విజన్‌ను ఆవిష్కరించారు. గేటెడ్ కమ్యూనిటీలకు దగ్గరగా కమ్యూనిటీ పాఠశాలలు,క్లీనర్ లేక్స్, మెరుగైన వాకింగ్ ట్రాక్‌లు,మెరుగైన విద్యుత్, నీటి వనరుల నిర్వహణపై మాట్లాడారు. ఈ చర్చలో బీజేపీ ప్రధాన సూత్రాలను వివరించారు. వ్యక్తిగతంగా సభ్యులతో సంబంధం లేకుండా పార్టీని ఎలా నడిపిస్తాయో కూడా తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆర్థిక విధానాలు,పురపాలక పాలనపై వాటి ప్రభావంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ పట్టణ వాసుల అవసరాలను తీర్చడంలో తనకున్న నిబద్ధతను తెలియజేశారు. మెరుగైన పట్టణ భవిష్యత్తే తన లక్ష్యమన్నారు. అందుకోసం మేనిఫెస్టోను వచ్చే వారంలోపు విడుదల చేస్తానన్నారు. విద్యుత్ మీటరింగ్, నిర్వహణ వ్యూహాలు, ఖర్చులు ఎలా తగ్గించాలో వివరించారు. నీటి నిర్వహణ విధానాలపై తాను విస్తృతమైన పరిశోధనలు చేశానని, ఆచరణాత్మక పరిష్కారాలను అమలు చేయడానికి జలవనరుల శాఖతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పారు.

## రబీ సీజన్ ప్యాడి పర్చేజెస్ కు ప్రణాళికలు తయారు చేయాలి

- అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

వికారాబాద్ ప్రతినిధి,మార్చ్ 04(ప్రజా జ్యోతి):
రబి సీజన్ కి సంబంధించిన 2023-2024 కి సంబంధించి ముందస్తు ప్రణాళిక తయారు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యానాయక్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం తన ఛాంబర్ లో డి ఎం సివిల్ సప్లై, డి ఎస్ ఓ,వ్యవసాయ శాఖ, లీడ్ బ్యాంక్ మేనేజర్,డిఆర్డిఓ జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో 7,700



ఎకరాలలో వరి ధాన్యం పండించారని, ఇందులో 119350 ఎం ఐ ఎస్ వరి ధాన్యము ప్యాడిపర్చెస్ సెంటర్లో కి వస్తుందని అంచనా వేయడం జరిగిందని అన్నారు. అందరు అధికారులు సమన్వయము తో చర్చించి 126 ప్యాడి ప్రోక్యూర్ మెంట్ సెంటర్లను ఓపెన్ చేయాలని అధికారులకు ఆదేశించారు. సెంటర్ లలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలని, సరిపడు గన్ని బ్యాగులు ఏర్పాటు చేసుకోవాలని, పిపిసిలలో కావలసిన అన్ని రకముల ఎక్విప్మెంట్ ఏర్పాటు చేసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా వారు పండించిన దాన్యమునకు ఎం ఎస్ పి రేటు ఎం ఎస్ పి వచ్చే విధంగా అన్ని చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. మద్దతు ధర గ్రేడ్ ఏ రకము రూ. 2203, కామన్ రకము రూ.2083 ఉంటుందని అన్నారు. అనంతరం ఖరీఫ్ 2023 -24 సి ఎమ్ ఆర్ డెలివరీ గురించి రైస్ మిలర్లతో సమావేశం నిర్వహించారు. అందరూ రైస్ మిల్లర్లు ఖరీఫ్నకు సంబంధించి సి ఎం ఆర్ రైసును వెంటనే ఎఫ్ సి ఐ కు డెలివరీ చేయవలసింది గా మిల్లర్లను ఆదేశించారు. సమావేశం లో డి ఎస్ ఓ రాజేశ్వర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పెంజర్ల లో ఘనంగా ఎల్లమ్మ బోనాలు

**హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మామిడి సిద్ధార్థ రెడ్డి**

కొత్తూరు మార్చి 04 (ప్రజా జ్యోతి)
కొత్తూరు మండలం పరిధిలోని పెంజర్ల గ్రామంలో రేణుకా ఎల్లమ్మ బోనాల వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడి సిద్ధార్థ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాన్ని పచ్చటి



తోరణాలు,పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. మధ్యాహ్నం మహిళలు పట్టు వస్త్రాలు ధరించి బోనం కుండలను అలంకరించి ర్యాలీగా అలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ర్యాలీలో శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, యువతీయువకుల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో మంద కుమార్,మంద శ్రీను, శ్రీకాంతరెడ్డి చిన్న,పోచమ్మ శంకర్,కృష్ణ,బి రమేష్,బాలరాజ్,కుమార్, మలేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పురస్కారాల ఎంపికకు ధరఖాస్తు చేసుకోండి

**'ఆల్ దిబెస్ట్ ఆర్ట్స్ అకాడమి' వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ డాక్టర్ ఇఎస్ఎస్ నారాయణ మాస్టర్**

హైదరాబాద్, మార్చి 04 (ప్రజా జ్యోతి) :
క్రోధి నామ తెలుగు సం. ఉగాది పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని తెలుగు రాష్ట్రాలలోని, జిల్లాలో మారుమూల పల్లెలో, పట్టణాలలో మట్టిలో మాణిక్యల్లాగా దాగివున్న కవుల, కళాకారుల, రచయితల, విద్యావంతుల, ఉపాధ్యాయుల, మేధావుల, వైద్యుల, సమాజ సేవకుల, ఆద్యాత్మిక, యోగ గురువుల, కార్మికుల, కర్షకుల, క్రీడాకారుల, ప్రతిభను, సేవలను గుర్తించి వారికి 'శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది-2024 పురస్కారాన్ని' ఇచ్చి ఘనంగా సత్కరించి వారి ప్రతిభను, సేవలను ప్రోత్సాహించాలనే సదుద్దేశ్యంతో ప్రముఖ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ 'ఆల్ దిబెస్ట్ ఆర్ట్స్ అకాడమి' హైదరాబాద్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 07 ఆదివారం హైదరాబాద్ లో 19వ సం. 'ఉగాది పురస్కారాల' ప్రదానోత్సవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు ఆల్ దిబెస్ట్ ఆర్ట్స్ అకాడమి వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ డాక్టర్ ఇఎస్ఎస్ నారాయణ మాస్టర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందుకుగాను సమాజ సేవ, పర్యావరణ పరిరక్షణ, వృద్ధుల, వికాలంగుల, విద్యా, వైద్యం, సాహిత్యం, సంగీతం, నృత్యం, కళలు, క్రీడలు, కరాటే, ఆధ్యాత్మికం, వ్యవసాయం, ఉపాధి కల్పన, నాటకరంగం, టివి, సినీరంగాలలో సేవలందిస్తున్నవారు, ప్రతిభావంతులు పురస్కారాల ఎంపిక కొరకు వారి సేవాలను, ప్రతిభను, గురించి తెలియచేసే సర్టిఫికెట్స్, ఫోటోలు, పత్రికల క్లిప్పింగ్స్, గతంలో పొందిన పురస్కారాల సర్టిఫికెట్స్ ఫోటోలు, జిరాక్స్ కాపీలతో పాటు 4 పాస్పోర్టు సైజు ఫోటోలను ధరఖాస్తుకు జతచేసి మార్చి 15 లోపు తమ ఆఫీను అడ్రస్ 'ఆల్ దిబెస్ట్ ఆర్ట్స్ అకాడమి' డోర్ నెం.1-20-164, గోకుల్ నగర్, వెంకటాపురం, పోస్టు: తిరుమలగిరి, సికింద్రాబాద్-15 నకు పంపాలని కోరారు. ఇతర పూర్తి వివరాలకు ఫోన్ : 9652347207 నెంబర్ లో సంప్రదించాలన్నారు.



## చేవెళ్ల ట్రాఫిక్ సిఐగా బాధ్యతలు చేపట్టిన వెంకటేష్

చేవెళ్ల మార్చి 04(ప్రజా జ్యోతి):
చేవెళ్ల ట్రాఫిక్ సిఐ గా వెంకటేష్ సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. చేవెళ్ల ట్రాఫిక్ సిఐ గా విధులు నిర్వహించిన సైదులు గోల్కొండ పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళ్లగా చందానగర్ పోలీస్ స్టేషన్లో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న వెంకటేష్ చేవెళ్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిఐగా వచ్చారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని సూచించారు.



# నిరుపేదలకు అండగా 'గృహజ్యోతి'

– అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

– పక్కాగా ఆరు గ్యారెంటీల అమలు – ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్





**జగిత్యాల ప్రతినిధి, మార్చి 4 (ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో నిరుపేదలకు అండగా 'గృహజ్యోతి' నిలుస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పక్కాగా ఆరు గ్యారెంటీల అమలు చేస్తామని ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం జగిత్యాల పట్టణంలోని బుడుగజంగాల కాలనీలో ఉచిత విద్యుత్ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించి జీరో బిల్లులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటి పథకాలను దశల వారీగా ప్రారంభించి అర్హులైన నిరుపేద కుటుంబాలకు మంజూరు చేస్తూ ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని పది లక్షలకు పెంచడం జరిగిందని వివరించారు. 200 యూనిట్లలోపు వినియోగిస్తున్న నిరుపేద కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తూ ఆ డబ్బును ప్రభుత్వమే చెల్లించడం జరుగుతుందని తెలిపారు. రానున్న కాలంలో ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన పేదలకు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. బుడగ జంగాల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం శాసన మండలి సభ్యులు టి.జీవన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతీ ఆడబిడ్డకు ఏదో ఒక సంక్షేమ పథకం అందించడం జరుగుతున్నదని అన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం గత రెండు మాసాల నుండి విద్యుత్ ఎక్కువగా వినియోగం జరుగుతున్నదని తెలిపారు. వ్యవసాయ రంగానికి అంతరాయం కలుగకుండా విద్యుత్ ను సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశ పెడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై కూలంకషంగా అధికారులు, మంత్రి మండలితో చర్చించి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 200 యూనిట్ల కన్నా ఎక్కువ విద్యుత్ వినియోగం జరిగినట్లయితే జీరో బిల్లు రాదని తప్పనిసరిగా బిల్లులు చెల్లించవలసి వస్తుందని, పొదుపుగా విద్యుత్ వినియోగం చేసుకోవాలని సూచించారు. రూ.500లకే ఉచిత గ్యాస్ సిలిండర్ సరఫరా చేయడం జరుగుతుందని, ఒక్కో కుటుంబానికి సంవత్సరానికి 6 వేల రూపాయలు చెల్లించడం అదే విధంగా విద్యుత్ వినియోగంలో సంవత్సరానికి 12 వేల రూపాయలు వెరసి మొత్తం కుటుంబానికి 18 వేల రూపాయలు లబ్ది చేకూరుతున్నదని అన్నారు. సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లి వచ్చిన సుమారు 80 లక్షల మంది మహిళలు ఆర్టిసిలో ఉచిత ప్రయాణం కల్పించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వందే నాని ఆయన అభివర్ణించారు. గృహలక్ష్మీ కార్యక్రమం కింద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ.6 లక్షల చొప్పున త్వరలో చెల్లించడం జరుగుతుందని తెలిపారు. సంక్షేమ పథకాలకు నిరంతర దరఖాస్తుల స్వీకరణ – జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ప్రజాపాలన కార్యక్రమం కింద దరఖాస్తు చేసుకొని వారు జిల్లా వ్యాప్తంగా మండల పరిషత్, మున్సిపల్ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన 36 సేవ కేంద్రాలలో తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చని, రేషన్ కార్డు లేని వారికి త్వరలో కొత్త కార్డుల జారీకి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చేపట్టడం జరుగుతుందని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తుల స్వీకరణ నిరంతరం కొనసాగుతుందని, ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ సాంకేతిక కారణాల వల్ల లబ్దిచేకూరని వారు ఆయా కేంద్రాలకు వెళ్లి డాక్యుమెంట్లు సమర్పించాలని సూచించారు. ఉచితంగా వచ్చే విద్యుత్, గ్యాస్ సిలిండర్లను పొదుపుగా వాడుకోవాలని కలెక్టర్ అన్నారు. గృహజ్యోతి కార్యక్రమం కింద అర్హులైన లబ్దిదారులకు రూ. 5 లక్షల వరకు ఇళ్ళ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని, ఎస్సీ, ఎస్టీ లబ్దిదారులకు మరో లక్ష రూపాయలు అదనంగా చెల్లించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం మహిళల కోసం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి, జగిత్యాల ఆర్డిఓ మధుసుధన్, విద్యుత్ శాఖ ఎస్ఈ, కాలనీ వాసులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ లెక్చరర్ ఉద్యోగానికి అర్హత సాధించిన సీహెచ్ సాయి శిల్ప



**మెట్‌పల్లి ప్రతినిధి మార్చ్ 4 ( ప్రజా జ్యోతి) :** గురుకులం రిక్రూట్మెంట్లో రాష్ట్రస్థాయిలో మెరిట్ లిస్టులో రెండవ స్థానం నిలిచి డిగ్రీ లెక్చరర్ ఉద్యోగానికి మెట్ పల్లి పట్టణం తొమ్మిదవ వార్డుకు చెందిన సిహెచ్ శిల్పాను సోమవారం పలువురు వార్డు ప్రజలు అభినందించారు. గతంలో కూడా ఎస్ జి టి ఇంగ్లీష్ మీడియం అండ్ తెలుగు మీడియంలో ఆర్మీ పబ్లిక్ స్కూల్లో పిఆర్టి అలాగే కే యుసిసి హ్యాండ్ ఓ యు సిఈటిపిజి ఇంగ్లీషులో కూడా రాష్ట్రస్థాయి మొదటి రెండవ స్థానాలు సాధించారు.

## జాతీయ కరాటే పోటీల్లో ఐపీఎస్ పాఠశాల విద్యార్థి ప్రతిభ




**సుల్తానాబాద్, మార్చ్ 04( ప్రజా జ్యోతి ):** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థి జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించాడు. ఈ నెల 03వ తేదీ ఆదివారం మంచిర్యాల జిల్లా మందమర్రి లో 7వ జాతీయ స్థాయి ఓపెన్ కరాటే,కుంగ్ ఫు చాంపియన్ షిప్ పోటీల్లో జి హర్షవర్ధన్ కట, కుమ్మిత్ విభాగంలో బంగారు పతకాలు సాధించాడు. ఐపీఎస్ పాఠశాల డైరెక్టర్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ స్వీయ రక్షణకు,ఆత్మ రక్షణకు కరాటే అవసరమన్నారు.

## యదేచ్ఛగా భూకబ్జాలు.. భూమి విషయంలో తప్పుదోవ పట్టిస్తున్న భూకబ్జాదారులు

– తమ భూమి తమకి ఇప్పించాలని బాధితుల వేడుకోలు



**గన్నేరువరం మార్చి 4 (ప్రజా జ్యోతి) :** ఎంతో విలువ చేసే భూమి నీ దర్జాగా కబ్జా చేసుకోవడమే కాకుండా ఆ భూమిని ఎలాగైనా దక్కించుకోవాలంటూ కొందరు భూకబ్జాదారులు విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. ఆ భూమి ప్రభుత్వం ఇచ్చిందని దర్జాగా వేరే వారి భూమిని కబ్జా చేసుకుని భూమిని సొంతం చేసుకోవాలని చూస్తూ పలు కోర్టులలో న్యాయవాదులను తప్పుదోవ పట్టిస్తూ అసైన్డ్ భూములను దక్కించుకోవడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు.

**వివరాల్లోకి వెళితే..**

కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం గునుకుల కొండాపూర్ గ్రామానికి చెందిన తాళ్లపల్లి రాజారామ్ తండ్రి రామచంద్రం నిరుపేద కుటుంబానికి చెందిన వారు అతనికి 284/ జి అనే సర్వే నెంబర్ గల నాలుగు ఎకరాల 20 గుంటల భూమిని అప్పటి ప్రభుత్వం 1969 లో పంపిణీ చేసింది. ఇందులో భాగంగా తాళ్లపల్లి రాజారాం పేరుమీద 1969 నుండి మొదలుకొని 2010- 11 వరకు పహాని పుస్తకంలో ఉన్నాడు. ఏ నేపథ్యంలో ఆన్లైన్ అయిన తర్వాత 2010- 2011 నుండి ఇప్పటివరకు అతని పేరు మీద ధరణిలో ఉన్నాడు. ఇదిలా ఉంటే కొన్ని రోజులు రాజారాం పలు రకాల పంటలను పండించుకుంటూ జీవనం కొనసాగించాడు. విధివశాత్తు ఈ ప్రాంతంలో కరువు తాండవించడంతో రాజారామ్ కొన్ని రోజులు తన పంటను పండించుకోకపోవడంతో అది గమనించిన ఆ పక్కనే ఉన్న కొందరు భూకబ్జాదారులు. ఈ భూమి మీద కన్నేసి ముగ్గురు వ్యక్తుల రూపంలో అనగా చింతల వీరయ్య,చింతల చంద్రయ్య,చింతల కొమురయ్య లు 284/ జి అనే సదరు భూమిని కబ్జా చేసుకుని యదేచ్ఛగా సాగు కొనసాగిస్తున్నారు. 1979లో వీళ్లు కరీంనగర్ సబ్ కోర్టులో అక్కడ లేని రాజారాం స్థానంలో వేరే వ్యక్తిని పెట్టి అక్రమంగా కోర్టు డిగ్రీ తీసుకున్న చింతల వారు, తప్పుడు డిగ్రీలు పొందినారు. 1970 లోనే దొంగ డిగ్రీ పొందిన చింతల వాళ్లు ఎమ్మార్వో కార్యాలయానికి వెళ్లి ఎందుకు పహానిలోకి ఎక్కలేదని, ఎందుకు పాస్బుక్ ను తీసుకోలేదని, రాజారాం కుటుంబ సభ్యులు ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా గత ముఖ్యమంత్రి కేసీఆర్ 2014లో ధరణి పోర్టల్ లో ఏమైనా మార్పులు చేర్పులు మార్చుకునేది ఉంటే మార్చుకోవాలని సౌకర్యాలు కల్పించినప్పటికీ ధరణిలో ఎందుకు మార్పు చేసుకోలేదని తాళ్లపల్లి వారసులు పేర్కొంటున్నారు. తాళ్లపల్లి రాజారామ్ అను వ్యక్తి పేరు మీద పహానిలో ధరణిలో ఉన్నాడు కాబట్టి ఇట్టి విషయాన్ని గ్రహించిన భూకబ్జాదారులు అనేక విధాలుగా జాప్యం చేస్తూ కొన్ని రోజులుగా అక్రమంగా రాజారాం భూమిని దున్నుకుంటున్నారు. ఇందులో భాగంగా రాజారాం కుటుంబీకులు విరాసత్ చేసుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారని తెలుసుకున్న చింతల వారు తప్పుడు ధృవపత్రాలతో ఇటు అధికారులను అటు కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్నట్లు వారు ఆరోపిస్తున్నారు.

**– అసైన్డ్ భూములు ఆక్రమించిన.. కొనుక్కున్న**

అసైన్డ్ భూములను ఆక్రమిస్తే ఆరేళ్లు జైలు శిక్షకు గురి కావలసి ఉంటుంది. సదరు భూమిని ఎవరు కొనరాదు,అమ్మరాదు కేవలం లబ్ధిదారు వారసులే అనుభవించే హక్కు ఉంటుంది. ఆ భూమిని అమ్మ రాదని పిఓటీ చట్టం 1970లో స్పష్టం చేసింది. భూములను ఎవరైనా ఆక్రమించిన కొనుగోలు చేసిన ఆరు నెలల జైలు శిక్ష తప్పదని అసైన్డ్ భూముల బదులాయింపు నివేదిక చట్టం పి ఓ టి 1977 స్పష్టం చేస్తున్నది. ఒకవేళ ఎవరైనా అసైన్డ్ భూములను కొన్నట్లు తెలిస్తే కోర్టుకు తెలిసిన ఎవరైతే అక్రమాలు కొనసాగిస్తే శిక్షార్హాహం అవుతుంది. ఇందుకు కోర్టు గరిష్ఠంగా ఆరు నెలల వరకు జైలు శిక్ష లేదా రెండు వేల రూపాయలు వరకు జరిమానా లేదా రెండు శిక్షలు కలిపి ఒకేసారి వేయవచ్చు

**– హైకోర్టు నుండి తప్పుడు డిగ్రీ తీసుకువచ్చి మోసం చేస్తున్న భూకబ్జాదారులు**

తాళ్లపల్లి రాజారాం కు చెందిన 284/జి అనే అసైన్డ్ భూమిపై వారసులు పోరు కొనసాగిస్తున్న తరుణంలో మళ్లీ 1979 లో కరీంనగర్ సబ్ కోర్ట్ లో తెచ్చుకున్న తప్పుడు కోర్ట్ డిగ్రీ తరహాలో మళ్లీ నేడు హైకోర్టు నుండి అదే తప్పుడు సలహా డిగ్రీ తీసుకువచ్చి అటు జిల్లా కలెక్టర్ ని ఇటు ప్రజలను అలాగే ఈ భూమిలో ఉన్న కొందరు భూ బాధితులను రాజకీయ అండదండలతో బెదిరిస్తూ అధికారం సైతం తమ గుప్పెట్లో ఉంచుకున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉంటే అప్పటి కలెక్టర్, సబ్ కలెక్టర్లు కూడా టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండగా భయపడి తప్పుకున్నట్లు తెలిసింది. ఇది ఇలా ఉంటే గన్నేరువరం ఎం ఆర్ ఓ కార్యాలయంలో గతంలో బదిలీ అయిన ఓ ఎమ్మార్వో అధికారి అండదండలతో ఇంకా ఈ తతంగం జరుపుతున్నట్లు తెలిసింది.

**– మాభూమిని మాకు ఇప్పించండి సారు**
**– తాళ్లపల్లి రాజారామ్ వారసులు**
**– తాళ్లపల్లి రాజా గౌడ్ -తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్**

అయ్యా కలెక్టర్, అయ్యా సబ్ కలెక్టర్, అయ్యా ఎమ్మార్వో.. గన్నేరువరం మండలం గునుకుల కొండాపూర్ లో గల 284/ జి అనే భూమి తాళ్లపల్లి రాజారాంకు చెందిన భూమిని అతని కుమారులమైన మాకు విరాసత్ చేయమని మేము కలెక్టర్ లాగిన్ కు పెట్టుకుంటే అప్పటి కలెక్టర్ గారు మా మీద ఎం పగ పెట్టుకున్నారో తెలియదు కానీ,విరసత్ చేయకుండా పోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి న్యాయం ఏంటి, అన్యాయం ఏంటి, అన్ని గమనించి ఈ సత్యమైన కాంగ్రెస్ పాలనలో సత్యంగా పనిచేస్తారని అధికారులను కోరుకుంటున్నాం. ఇదిలా ఉంటే అప్పుడు ఈ ప్రాంతమంతా కరువు ప్రబలించి ప్రజలు ఇబ్బందులకు గురైన సందర్భంలో మా కుటుంబం కూడా ఇబ్బందులకు గురై వేరే పట్టణానికి వలస వెళ్లి రావడం జరిగింది. ఇందులో భాగంగా మా తండ్రిగారు అనారోగ్యంతో మృతి చెందగా మా తల్లిగారి ఇటీవలే ఈ భూమిపై బెంగపెట్టుకొని మృతి చెందారు కావున ఇప్పుడు ఈ ప్రాంతంలో నీళ్లు, కాలువలు చెరువులు నిండి భూములు సస్యశ్యామలవుతున్నాయి. మా భూమిని మాకు విరాసత్ చేసి పాసుబుక్కుని ఇచ్చినట్లయితే మా భూమిని మేము సాగు చేసుకుంటామని ఈ సందర్భంగా సవినయంగా వేడుకుంటున్నాం. మా భూమిని కబ్జా చేసిన వారిని మా భూమి నుంచి తొలగించాలని మిమ్ములను సవినయంగా వేడుకుంటున్నాం.

## జూనియర్ లెక్చరర్ ఉద్యోగానికి దళిత బిడ్డ ఎంపిక

– జేఎల్, పీజీటీ, టీజీటీ ఉద్యోగాలను సాధించిన రవీందర్

– అభినందనలు తెలుపుతున్న బంధువులు, సన్నిహితులు



**హుజూరాబాద్/ ప్రజా జ్యోతి :** ప్రభుత్వ కొలువు ప్రతీ ఒక్కరి కల. ప్రభుత్వంలో భాగస్వామ్యం కావడంతో పాటు సమాజంలో గౌరవమర్యాదలతో కూడిన ఉద్యోగం, అందుకే ఈ కొలువు సాధించడానికి చాలా మంది ఉద్యోగార్థులు పోటీ పడతారు. అయితే క్రమశిక్షణతో నిరంతరం కష్టపడితే ఎవరికైనా విజయం దక్కుతుందని నిరూపించాడు పేదింటి దళిత బిడ్డ మెట్టుపల్లి రవీందర్. అలుపెరగని విక్రమార్కుడిలా ముందుకు సాగుతూ గురుకుల ల విద్యాసంస్థలో జేఎల్. పీజీటీ, టీజీటీ రాష్ట్ర స్థాయిలో టాప్ 10 ర్యాంకు సాధించి ఉద్యోగాలను పొందాడు. మెట్టుపల్లి మొగిలి కనకలక్ష్మి దంపతుల చిన్న కుమారుడు రవీందర్ పాఠశాల విద్యాభ్యాసాన్ని కమలాపూర్ మండలం అంబాల ప్రభుత్వ పాఠశాలలో, ఇంటర్ విద్యను వరంగల్ ఏవివి కళాశాలలో, వరంగల్లోని ఎల్బి కళాశాలలో డిగ్రీ, పీజీ, హుజూరాబాద్ జనార్ధన్ రెడ్డి కళాశాలలో అంబేద్కర్ యూనివర్సిటీలో ఎంఎస్సీ సైకాలజీ, ఎంఏ (పొలిటికల్ సైన్స్), ఎంఏ (హిస్టరీ) విద్యను అభ్యసించారు. పీజీ డిప్లొమా ఇన్ సైకలాజికల్ కౌన్సిలింగ్లో చదివి ఎంఏ పొలిటికల్ సైన్స్లో గవర్నర్ తమిళసై సౌందరరాజన్ చేతుల మీదుగా రెండు బంగారు పతకాలను సైతం అందుకుంటున్నాడు. ప్రస్తుతం హుజూరాబాద్ కోర్టులో సీనియర్ న్యాయవాదిగా పని చేస్తున్న రవీందర్ గురుకుల విద్యాసంస్థలో జేఎల్, పీజీటీ, టీజీటీ ఉద్యోగాలను సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులు. గ్రామస్తులు, పలువురు న్యాయవాదులు అభినందిస్తున్నారు. ఉద్యోగం సాధించాలనే స్వయం కృషి, పట్టుదల ముందు పేదరికం అడ్డుకాదని రవీందర్ నిరూపించాడని కొనియాడుతున్నారు.

## మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా ఏబూసీ శ్రీనివాస్

● నియామక పత్రం అందజేసిన రాష్ట్ర అధ్యక్షుడు



**జమ్మికుంట, మార్చి4( ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణానికి చెందిన సీనియర్ రిపోర్టర్ ఏబూసి శ్రీనివాస్ ను ఇటీవల హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నియమించారు. ఆదివారం సాయంత్రం కరీంనగర్ లో ఉమ్మడి జిల్లా మున్నూరు కాపు జర్నలిస్టుల సమావేశం జిల్లా అధ్యక్షుడు వేల్పుల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ విచ్చేసి నియామక పత్రాన్ని ఏ బూసి శ్రీనివాస్ కు అందజేశారు. ఎన్జీవో ఎస్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు విట్టల్, మున్నూరు కాపు ఉద్యోగస్తుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాల శ్రీనివాస్ లు, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బండి పద్మ శాలువాతో రాష్ట్ర కార్యదర్శిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏబూసి శ్రీనివాస్ మాట్లాడుతూ తన నియమానికి అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ కు ,జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వేల్పుల శ్రీనివాస్, వెంకటరమణ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మున్నూరు కాపు జర్నలిస్టుల ఐక్యతకు, సమస్యల పరిష్కారం కొరకు నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు రాజు, శరత్, జగిత్యాల జిల్లా రమేష్,చందు, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## 'పీఎం కిసాన్' లబ్ధిదారులు ఈకేవైసీ తప్పనిసరి



**కథలాపూర్, మార్చి 4(ప్రజాజ్యోతి):** రైతులకు పెట్టుబడి సాయం అందించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పుస్తకాన్ని అమలు చేస్తోందని ఏ.ఈ.ఓ వైష్ణవి అన్నారు. సోమవారం మండలంలోని బొమ్మెన గ్రామంలో రైతులకు పీఎం కిసాన్ గూర్చి అవగాహన కల్పించారు. 2019 ఫిబ్రవరి 19 నాటికి పట్టా పాస్ పుస్తకం కలిగిన రైతులకు పీఎం కిసాన్ పథకానికి అర్హులని తెలిపారు. లబ్ధి పొందుతున్న రైతులు తప్పనిసరిగా ఈ కేవైసి చేయించుకోవలన్నారు. మండలవ్యాప్తంగా 57 మంది రైతులు ఈ చేయించుకోలేరని వెల్లడించారు. అర్హులైన రైతులు తప్పనిసరిగా ఈకేవైసి చేయించుకోవాలని సూచించారు. దీంతో పాటు ఇప్పపెల్లి గ్రామంలో ఏ.ఈ.ఓ శేఖర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.

## ఏఐసీసీ ఓబీసీ జాతీయ కో-ఆర్డినేటర్ రుద్ర సంతోష్ జన్మదిన వేడుకలను



**గంభీరావుపేట మార్చి 4 (ప్రజా జ్యోతి):** ఏఐసిసి ఓబిసి జాతీయ కోఆర్డినేటర్ ఇటీవల నియమించడం పట్ల అభిమానులు హర్షం కరీంనగర్ ఎంపీ టిక్కెట్ ఆశిస్తున్న రుద్ర సంతోష్ తాజా పరిణామాలతో జిల్లాలో వేడెక్కిన రాజకీయాలు గంభరావుపేట మండల కేంద్రంలో ఏఐసిసి ఓబిసి జాతీయ కోఆర్డినేటర్ రుద్ర సంతోష్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. వారి నియామకం హర్షణీయం అన్నారు. ఈ మేరకు ఏఐసిసి ఆర్గనైజషన్ సెక్రటరీ కెసి వేణుగోపాల్ గత నెలలో ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఢిల్లీ స్థాయిలో జరిగిన 18 రాష్ట్రాల జాతీయ సదస్సులో రుద్ర సంతోష్ కుమార్ ఇచ్చిన ప్రెజెంటేషన్ కు, పని తీరుకు మెచ్చిన ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, ఏఐసిసి కోఆర్డినేటర్ కొప్పుల రాజు, ఏఐసిసి ఆర్గనైజషన్ సెక్రటరీ కేసి వేణుగోపాల్ రుద్ర సంతోష్ కు ఈ అవకాశం కల్పించినట్లు సమాచారం. రుద్ర సంతోష్ కుమార్ గత తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఏఐసిసి వార్ రూమ్ తెలంగాణ నుండి ఇంచార్జిగా వ్యవహరించారు. రుద్ర సంతోష్ కుమార్ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నుండి కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా టికెట్ ఆశిస్తుండగా, ఏఐసిసి ఓబిసి జాతీయ కోఆర్డినేటర్ అవకాశం రావడంతో రాబోవు పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ఒక్క సారిగా జిల్లాలో పరిణామాలు మళ్ళీ వేడెక్కాయి. బిసిలకు హక్కుల కోసం, బిసి గణన కోసం పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీ అంకితభావంతో పనిచేసే రుద్ర సంతోష్ కుమార్ కు ఏఐసిసి ఓబిసి జాతీయ కోఆర్డినే టర్ అవకాశం రావడంపై, వారి అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు, బిసి నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వారి అభిమానులు సురేష్ మోహన్ మహిపాల్ రాజు సురేష్ మహేష్ భాస్కర్ సతీష్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

– స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ



**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి -04:** ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ, అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ ప్రజల అర్జీలను స్వీకరించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఎలిగేడు మండలం దూళికట్ట గ్రామ పంచాయతీ సర్పంచ్ జి.కావేరి మన ఊరు మన బడి కార్యక్రమం క్రింద చేపట్టిన పనులకు ఉన్న పెండింగ్ బిల్లులు ఎంబి రికార్డులు నమోదు చేసి త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని దరఖాస్తు చేసుకోగా, జిల్లా విద్యాశాఖ అధికారికి, నీటిపారుదల శాఖకు రాస్తూ వెంటనే ఎంబి రికార్డుల్లో నమోదు చేసి బిల్లులు రూపొందించాలని అదనపు కలెక్టర్ సూచించారు.రామగిరి మండలం చందనా పూర్ గ్రామ పంచాయతీకి చెందిన కే. ఓదేలు సింగరేణి కంపెనీ చందనాపూర్ లోని ఎస్.సి. కాలనీని ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ లిస్ట్ లో తనకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్ది న్యాయం చేసి నష్టపరిహారాన్ని ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మంథని రెవెన్యూ డివిజన్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రెస్ క్లబ్ కార్యాలయ ప్రారంభోత్సవ వేడుకలు

ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర కీలకం:ఎస్ఐ మధుబాబు

ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధి పత్రికలు: ఎంపీడీఓ లకావత్ రాజు

జర్నలిజం మౌలిక సూత్రాలకు అనుగుణంగా మీడియా పని చేయాలి: సీనియర్ పాత్రికేయులు పల్లా కొండలరావు

బోనకల్,మార్చి4, ప్రజా జ్యోతి: మండల కేంద్రంలో డిసిసిబి బ్యాంక్ ఫస్ట్ ఫ్లోర్ నందు నూతనంగా ఏర్పాటు చేయబడిన బోనకల్




ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని సోమవారం ఎంపీడీఓ లకావత్ రాజు,ఎస్ఐ కడగండ్ల మధుబాబు ముఖ్య అతిథిలుగా పాల్గొని ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి అతిథులుగా పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్,సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చింతల చెరువు కోటేశ్వరరావు, టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు,సీనియర్ పాత్రికేయులు పల్లా కొండలరావు,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు,మాజీ జెడ్పిటిసి బానోత్ కొండా,సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు,టిడిపి మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ,సిపిఐ పార్టీ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, వైఎస్ఆర్టిపి మండల అధ్యక్షుడు షేక్ మౌలాలి, డిసిసిబి బ్యాంక్ మేనేజర్ లు పాల్గొన్నారు. అనంతరం ఎస్ఐ,ఎంపీడీఓలు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి జర్నలిజం అని,జర్నలిస్టులు వాస్తవాలను వెల్లడించాలని నిష్పక్షపాతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. మండలంలో పనిచేసే జర్నలిస్టులకు తమవంతు సహాయ సహకారాలు ఎల్ల వేళలా ఉంటాయని తెలిపారు.తదుపరి పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు ప్రజల దృష్టికి ప్రజల అవసరాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చేది జర్నలిస్టులు అని కొనియాడారు.తదుపరి సీనియర్ పాత్రికేయులు పల్లా కొండలరావు మాట్లాడుతూ జర్నలిజం అంటే అవినీతి,అన్యాయాన్ని వెలికితీసే వాచ్ డాగ్ అని అభివర్ణించారు.జర్నలిజం మౌలిక సూత్రాలకు అనుగుణంగా మీడియా పని చేయాలని అన్నారు. ప్రజలకూ ప్రభుత్వానికి వారధిలా పనిచేస్తు ప్రజల మన్నలను పొందాలని సూచించారు. పరిశోధనాత్మక జర్నలిజం మాయమవుతోందని, ప్రజల సమస్యలకు చోటు లేకుండా పోతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు మాట్లాడుతూ ప్రింట్ మీడియా ప్రతినిధులు వాస్తవాలను ప్రజలకు అందించి ప్రజల మన్నలను పొందాలని ఆకాంక్షించారు. జర్నలిజం కత్తిమీద సాములాంటిదని జర్నలిస్టులు ప్రజల పక్షాన ఉంటూ ప్రభుత్వానికి,ప్రజలకు వారధిగా నిలవాలని మాజీ జెడ్పీటీసీ భానోత్ కొండా అన్నారు.సీనియర్ కాంగ్రెస్ పార్టీ మండల



నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు నూతనంగా ఏర్పడిన బోనకల్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజా సమస్యల కోసం పనిచేయాలని సూచించారు.టిడిపి మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు,ప్రభుత్వాలకు మధ్య వారధి పత్రికలని,మారుతున్న కాలానికి అనుగుణంగా డిజిటల్ పత్రిక సేవలు అమోఘమని కొనియాడారు.ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం వద్దకు,ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకువెళుతూ ప్రజల మన్నలను పొందాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు అన్నారు.చిన్న పెద్ద పత్రికలంటూ ఏమీ తేడా లేవని నిజాన్ని నిగ్గు తేల్చే వారే నిజమైన పాత్రికేయులని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఎంగిరి అన్నారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేగల వేలాద్రి మాట్లాడుతూ మండల కేంద్రంలో మొట్టమొదటిసారిగా ప్రెస్ క్లబ్ కార్యాలయం ప్రారంభించడం శుభ పరిణామం అని రానున్న రోజుల్లో ప్రజా సమస్యలే మా గళంగా ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా పని చేస్తూ పత్రికా రంగంలో నూతన ఒరవడిని తీసుకొస్తామని అన్నారు.

రావినూతల మాజీ సర్పంచ్ షేక్ వజీర్,వైఎస్ఆర్టీపీ మండల అధ్యక్షుడు షేక్ మౌలాలి,ఏసూపోగు హేమూన్,శ్రీపాటీ నాగరాజు, కేవీపీస్ నాయకులు ఎసుపోగు బాబు,రైతు సంఘం నాయకులు బంధం శ్రీనివాసరావు,ఎస్టి సెల్ నాయకులు భూక్య శ్రీనివాసరావు, ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు శ్రీనివాస్ రాథోడ్ కార్యదర్శి భూక్యా శ్రీను,ఉపాధ్యక్షులు మందా సత్యనందం, యార్లగడ్డ శ్రీనివాసరావు,వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ బడే, ట్రెజరీ షేక్ బాజీ షరీఫ్,సహాయ కార్యదర్శి యంగళ గౌతం,ఆర్గనైజింగ్ సెక్రటరీ మర్సకట్ల సంజీవరావు,సభ్యులు యంగల అమరయ్య షేక్ పెంటు సాహెబ్ షేక్,మదర్ సాహెబ్,మాగీ ముఖేష్,నాగటి రాజశేఖర్,తగరం రమేష్,దారెల్లి రాకేష్, కొణతాపల్లి నాగేశ్వరరావు,వివి బ్రహ్మంజనేయులు ఉన్నారు.

## మార్చి 8న అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినోత్సవం జరుపుకోవాలి

భద్రాచలం, మార్చి 4, ప్రజాజ్యోతి: మహిళలపై జరుగుతున్న అమానవీయ దాడులకు రాజ్య హింసకు వ్యతిరేకంగా మార్చి 8వ తారీఖును అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినోత్సవంగా జరుపుకోవాలని మావోయిస్టు పార్టీ భద్రాద్రి కొత్తగూడెం అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ కార్యదర్శి ఆజాద్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం సోషల్ మీడియా వేదికగా లేఖ విడుదల చేశారు. ఈ లేఖలో పితృస్వామ్యం నుండి, ఆ వ్యవస్థను కాపాడుతున్న దోపిడీ వర్గాల నుండి విముక్తి పొందడంలో మహిళలు సంఘటితమవ్వాలని అన్నారు. అర్ధవలస భూస్వామ్య సమాజంగా ఉన్న దేశంలో మహిళలు భూస్వామ్య వర్గాల దోపిడీకి పీడనకు గురవుతున్నారని, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న మహిళా కార్మికులకు సామ్రాజ్యవాదులు తక్కువ వేతనాలు ఇస్తూ ఆర్థిక దోపిడీకి పాల్పడుతూ లైంగిక అత్యాచారాలకు గురిచేస్తున్నారని అన్నారు. పితృస్వామిక అణచివేతకు, కుటుంబ హింసకు, లైంగిక దోపిడీకి వ్యతిరేకంగా, హిందుత్వ కార్పొరేట్ దోపిడీకి వ్యతిరేకంగా మహిళలు పోరాడాలని పిలుపునిచ్చారు. మహిళలపై జరుగుతున్న అన్ని రకాల అత్యాచారాలకు, హత్యలకు వ్యతిరేకంగా పోరాడాలని, స్త్రీ పురుష సమానత్వాన్ని సాధించుకోవాలని, స్త్రీల విముక్తికై పోరుబాటలో నడవాలని పిలుపునిచ్చారు.

## చిన్నారులను వైకల్యం నుంచి కాపాడుకుందాం

**చిన్నారుల ఆరోగ్యంతోనే సమాజం ఆరోగ్యంగా మారుతుంది.. డాక్టర్ రాందాస్**

**వినాయకపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం**

**మండలవ్యాప్తంగా ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేసిన వైద్య సిబ్బంది**

అశ్వారావుపేట, మార్చి 04, ప్రజాజ్యోతి: చిన్నారుల ఆరోగ్యంతోనే సమాజం ఆరోగ్యంగా మారుతుందని వారికి పోలియో చుక్కలు అందించడం ద్వారా శారీరక వైకల్యం నుంచి కాపాడుకుందామని వినాయకపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ రాందాస్ అన్నారు. ఆదివారం వివిధ కారణాల ద్వారా పోలియో చుక్కలు అందని చిన్నారులకు అందించేందుకు సోమవారం క్షేత్రస్థాయిలో గృహ సందర్శనం చేస్తున్న వైద్యసిబ్బంది పనితీరును



ఆయన పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతల్లిదండ్రులు బాధ్యతగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని, తద్వారా పోలియో రహిత సమాజాన్ని నిర్మించడం సాధ్యమవుతుందన్నారు. రెండు చుక్కలతో నిండు జీవితాన్ని కాపాడుకోవచ్చని అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## భూములు కోల్పోయిన కుటుంబాలకు ఉద్యోగం కల్పించాలి

మణుగూరు రూరల్, మార్చి 4, ప్రజాజ్యోతి మణుగూరు సింగరేణి ఓపెన్ కాస్టో భాగంగా భూములు కోల్పోతున్న రామానుజవరం రెవెన్యూ రైతులకు నష్టపరిహారంతో సహా కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కర్నె రవి అన్నారు. సోమవారం ఆయన సింగరేణి మణుగూరు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రజాభిప్రాయ సేకరణ గ్రామ సభలో




పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ, సింగరేణి ఓపెన్ కాస్ట్ లో భాగంగా మణుగూరు మండలం రామానుజవరం రెవెన్యూ పరిధిలో రైతులు 813 ఎకరాలు కోల్పోతున్నారని , వారందరికీ సరైన నష్టపరిహారం కుటుంబంలో ఒకరికి భద్రాద్రి పవర్ ప్లాంట్ లో ఏవిధమైన ఉద్యోగం కల్పించారు అదే విధంగా సింగరేణి సంస్థ లో తప్పకుండా ఉద్యోగ అవకాశము కల్పించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఎట్టి పరిస్థితుల్లో రైతులు భూములు ఇచ్చే పరిస్థితి ఉండదన్నారు. ఉద్యోగం ఇచ్చే విషయంలో అధికారులు స్పష్టత ఇవ్వాలని కోరారు.

## కమలాపురంలో ఘనంగా వెంకటరెడ్డి వర్ధంతి.

కారేపల్లి, మార్చి4, ప్రజా జ్యోతి రాంరెడ్డి వెంకట్ రెడ్డి చరిత్ర గుర్తుంచుకోదగిన నాయకుడని కమలాపురం కాంగ్రెస్ నాయకులు అన్నారు. మాజీ మంత్రి రాంరెడ్డి వెంకట్ రెడ్డి 8వ వర్ధంతిని సోమవారం సింగరేణి మండల పరిధిలోని కమలాపురం గ్రామ



కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గమిడి నరసింహారావు ఆధ్వర్యంలో నాయకులు రాంరెడ్డి వెంకటరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం భారీగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాంరెడ్డి వెంకట్ రెడ్డి ఎమ్మెల్యేగా, మంత్రిగా ఈ ప్రాంతానికి ఎనలేని సేవలు అందించారన్నారు. నమ్ముకున్న కార్యకర్తను తన భుజాలపై మోసే విధంగా రాంరెడ్డి నాయకత్వం ఉండేది అన్నారు. అభివృద్ధిని, సంక్షేమాన్ని ఆ సమయంలోనే పరుగులు పెట్టించి కాంగ్రెస్ పార్టీని బలోపేతం దిశగా పనిచేశారన్నారు. నేడు ఈ ప్రాంతంలో కాంగ్రెస్ బలంగా ఉందంటే రాంరెడ్డి వెంకట్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన బలమైన పునాదులే కారణమన్నారు. ఎనిమిది సంవత్సరాలు గడిచినా రాంరెడ్డి వెంకట్ రెడ్డి ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. సూర్యచంద్రులు ఉన్నంతవరకు వెంకట్ రెడ్డి పాలనను, ప్రజలపై చూపించిన అభిమానం, ఆప్యాయతలను, నమ్ముకున్న కార్యకర్త కోసం ఎంతవరకైనా వెళ్లే పోరాట పటిమను ఈ ప్రాంత ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై కాంగ్రెస్ నాయకులు రేపాల సతీష్, వడ్డే సంపత్, వడ్డే ఉదయ్ కుమార్, వడ్డే కిషోర్, గ్రామ కాంగ్రెస్ నాయకులు వడ్డే అనంతరామయ్య, వడ్డే సీతారామయ్య, వడ్డే కోటేశ్వరరావు, నాగళ్ళ బాబు, గుత్తా గంగయ్య, వడ్డే వెంకటేశ్వర్లు, వడ్డే రంగారావు, తేజావత్ బాబురావు, గుగులోతు శ్రీనునాయక్, సట్టు వీరభద్రం, వాంకుడోత్ గోపాల్ నాయక్, గుగులోతు రాజేందర్, ఆవుల శేఖర్, ఆవుల వెంకటేశ్వర్లు, తాతా సైదయ్య, కోలేటి రాంప్రసాద్, కోదుమూరి చంద్రశేఖర్, కోదుమూరి కృష్ణమాచారి, తెలుగుదేశం పార్టీ నాయకులు దూదిపాళ్ళ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవినీతి అరికట్టాలి

మణుగూరు, మార్చి 4, ప్రజాజ్యోతి మణుగూరు: ప్రభుత్వ డిగ్రీ కళాశాల మణుగూరులో నిర్లక్ష్యం పరాకాష్టకు చేరి అవినీతి లంచా అవతారాలకు కేంద్రంగా మారిన వైనం ఒక దళిత విద్యార్థిని విద్యకు దూరం చేస్తున్న విధానం చూస్తే సమాజం ఎవగించుకునే అంశం. వివరాల్లోకెళితే ఒక దళిత విద్యార్థి బీకాంలో తన విద్యాభ్యాసం పూర్తి చేసి ఉన్నత విద్య కోసం టీసీ కోసం అప్లై చేసి ఎంత ప్రయత్నం చేసిన టిసి ఇవ్వడానికి అధికారులు సమయం కేటాయించకపోవడం విచిత్రం.

నిట్ట లోకేష్ బీకాం కంప్యూటర్స్ నందు 2023 న ఉత్తీర్ణత సాధించడం జరిగింది. అప్పట్నుండి అనేక పర్యాయాలు కళాశాల ఆఫీసు నందు సంబంధిత సెక్షన్ చూస్తున్న ఎండి దిలావర్ హుస్సేన్ అనే రికార్డు అసిస్టెంట్ ను సంప్రదించగా అనేక కారణాలు చెబుతూ రెండు రోజులు మూడు రోజులు సమయం పెడుతూ కొద్ది నెలలుగా తిప్పుకోవడం జరుగుతుంది. ఈ విషయాన్ని సంబంధిత కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి శ్రీనివాస్ దృష్టికి తీసుకువచ్చిన ఫలితం శూన్యం. గత మూడు రోజులుగా లోకేష్ దిలావర్ హుస్సేన్ ను ప్రాధేయపడుతూ అనేక ప్రయత్నాలు చేసినా కళాశాలలో కళాశాల అటెండ్ నమోదు చేసుకుంటూ బిజీగా ఉన్నా రేపు రా అంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. అసలు సంబంధిత రికార్డు అసిస్టెంట్ అటెండెన్స్ నమోదు చేసి తన వ్యక్తిగత పనుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్ళటం నిత్యం అలవాటుగా మారింది. అంతేకాకుండా కనీసం రెండు నుండి మూడు వేలు డబ్బు సంబంధిత రికార్డు అసిస్టెంట్ కు చెల్లిస్తేనే టిసి ఇస్తారట లేకపోతే టీసీ ఇవ్వరని తెలుసుకుని పత్రిక విలేకరులను సంప్రదించడం జరిగింది. గిరిజన ప్రాంతంలో గిరిజన విద్యార్థుల శ్రేయస్సుకోసం పని చేయాల్సిన కళాశాలలో అవినీతి రాజ్యమేలుతూ అనేక రకాల ఆరోపణలను ఎదుర్కొంటున్న ఎటువంటి మార్పు రాకపోవడం



విచిత్రం. అనేక కష్టాలతో సాధించుకున్న కళాశాల కావడంతో అనేకమందికి విషయం తెలిసిన కళాశాల ఏమన్నా ఇబ్బందులకు గురి అయితే గిరిజన విద్యార్థులు నష్టపోతారని ఆలోచనతో చూసి చూడనట్టు వ్యవహరించడం జరుగుతుంది. ఇదే అదునుగా అవినీతి దందారాజ్యమేలుతూ గిరిజన విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతోంది ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే గిరిజన విద్యార్థులు విద్యకు దూరం కావాల్సిందే... మరి అధికారులు స్పందిస్తారో లేదో వేచి చూద్దాం.

## జర్నలిస్ట్ కప్ క్రికెట్ టోర్నీని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

పినపాక, మార్చి 4, ప్రజాజ్యోతి పినపాక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ కప్ 2023-24 క్రికెట్ టోర్నమెంట్ ను స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం



ప్రారంభించారు. గోపాలరావుపేటలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నీకి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఆరోగ్యానికి చాలా దోహదపడతాయని, అప్పుడప్పుడు అధికారులు పాత్రికేయులు ఇలాంటి చక్కటి వాతావరణంలో క్రీడల్లో పాల్గొనడం శుభ పరిణామం అన్నారు. వార్తలు వెలికి తీసే ప్రయత్నంలో ఒత్తిడికి గురైన జర్నలిస్టులు ఇలాంటి క్రీడాలను ప్రోత్సహిస్తున్న జర్నలిస్టులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్న అన్ని టీంలకు అల్ ది బెస్ట్ చెప్పారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గృహజ్యోతి పథకాన్ని నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలి

విద్యుత్ ను వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలి

ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్

భద్రాచలం టౌన్, మార్చి 04, ప్రజాజ్యోతి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమల్లో భాగంగా నిరుపేదలైన కుటుంబాలకు అందించి వారికి ఆర్థిక ఇబ్బందులు లేకుండా చూడడానికి గృహజ్యోతి 200 యూనిట్ల లోపు జీరో కరెంట్ ను నిరుపేదలైన కుటుంబాలు సద్వినియోగం



చేసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు. సోమవారం భద్రాచలంలోని ఆదర్శనగర్ లో నిరుపేదలైన కుటుంబాలకు గృహజ్యోతి జీరో విద్యుత్ బిల్లును తీసి వినియోగదారులకు అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలైన కుటుంబాలకు గృహజ్యోతి 200 యూనిట్ల లోపు జీరో కరెంటు బిల్లు మినహాయింపు ఉంటుందని ప్రకటించినందున నిరుపేదలైన కుటుంబాలు ఇష్టానుసారముగా విద్యుత్తును వృధా చేయకుండా వారికి అవసరానికి సరిపడా మాత్రమే విద్యుత్తును వినియోగించుకోవాలని ఆయన అన్నారు. ప్రతి కుటుంబం తప్పనిసరిగా మంచిగా పని చేసే మీటర్లు ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వం ప్రకటించిన గృహ జ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకొని కరెంటును ఆదా చేసుకుంటూ అవసరమైనంతవరకే విద్యుత్తును వాడుకోవాలని ఆయన గృహిణులకు సూచించారు. అనంతరం ఇండ్లలోని మీటర్లను పరిశీలించి మీటర్లు సక్రమంగా నడిచే విధంగా సంబంధిత విద్యుత్ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని మీటర్లలో ఏమైనా లోపాలు ఉంటే వెంటనే మరమ్మత్తులు చేసి లేదా కొత్త మీటర్లను అమర్చి వాటిని ఏ విధంగా జాగ్రత్తపరుచుకోవాలో ఇంటి యజమానులకు తెలియజేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ ,ఏపీవో పవర్ మునీర్ పాష, విద్యుత్ శాఖ ఏడిఈ వేణు, ఏ ఈ రాజారావు, లైన్ ఇన్స్పెక్టర్ సర్వేశ్వరరావు, లైన్మెన్ త్రినాథ్ రెడ్డి, స్పాట్ బిల్లర్ సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను ఖండించండి

ఏఐకేఎంఎస్ సింగరేణి మండల కమిటీ.

కారేపల్లి,మార్చి 4,ప్రజా జ్యోతి: సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకే మెస్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం మిర్చి మార్కెట్ లో దోపిడి వ్యవస్థను నిర్మించాలని మార్కెట్కు వచ్చే రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని అధిక కమిషన్లను అరికట్టాలని రైతుల సమస్యలు పరిష్కరించాలని శాంతియుతంగా ధర్నా చేస్తున్న సిపిఐ ఎంఎల్



న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ ఆవు నూరి మదన్న అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ వి కోటేశ్వరరావు గారు ఎం రాజేంద్రప్రసాద్ బజ్జూరి వెంకటరామిరెడ్డి వై ప్రకాష్ శీలం సుదర్శన్ యం మురళి ఎస్ కే సుభాన్ వై జానకి ఉమామహేశ్వరరావు వి వి రావు తదితరుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ కారేపల్లి మండల కమిటీ సభ్యులు కోయల శ్రీనివాస్, కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, ఆలయం గురవయ్య, బి వీరు, కుర్ర శ్రీనివాస్, ఎం రామ్మూర్తి, డి రామ్మూర్తి, కోమల్ రాంజీ తదితరులు డిమాండ్ చేసారు.

## కాంట్రాక్ట్ పనులకు పంచాయతీ ట్రాక్టర్ వినియోగం

నాణ్యతలేని ఇసుకతో రహదారి పనులు.

అధ్వానంగా మారిన సిసి రహదారి నిర్మాణ పనులు.

నాణ్యతకు త్రిలోదకాలు. పర్యవేక్షణ కరువు.

కారేపల్లి, మార్చి 4, ప్రజా జ్యోతి : గ్రామపంచాయతీ లలో ఎక్కువ సంవత్సరాలు మన్నిక ఉండే విధంగా సిసి రహదారి పనులకు ప్రభుత్వాలు లక్షలాది రూపాయలు మంజూరు చేసి నాణ్యతగా ఉండాలని ఆదేశిస్తే దానికి భిన్నంగా నిర్మాణపు పనులు చేపట్టే కాంట్రాక్టర్ తన స్వలాభం కోసం నాణ్యతకు త్రిలోదకాలు ఇవ్వడంతో వేసిన రహదారి ఎన్ని రోజులు ఉంటుందనేది ప్రశ్నార్థకంగా మారింది, రహదారి నిర్మాణాల్లో సరైన పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్ల ఇష్ట రాజ్యాంగా మారింది. కాంట్రాక్టర్ ఇష్ట రీతిగా వ్యవహరించడంతో మండల పరిధిలోని



గుప్పెళ్ళగూడెం ఎస్సీ కాలనీలో నిర్మాణం పూర్తి చేసుకున్న సిసి రహదారి వేసిన కొద్ది రోజులకే అధ్వానంగా మారింది ఇదే రీతిలో మండలంలోని మరొక రహదారి ప్రత్యక్షం కావడానికి కాంట్రాక్టర్ తన పని తాను చేసుకోబోతున్నాడు. దీనికి సంబంధించి వివరాలు సింగరేణి మండలం దుబ్బ తండ గ్రామంలో సీసీ రహదారి నిర్మాణ పనులు జరుగుతున్నాయి వినియోగించే మెటీరియల్ ఇసుక క్వాలిటీ లేదు వాగులలో లభించే ఇసుక లాగా కనపడుతుంది దీనికి తోడు మెటీరియల్ మిక్సింగ్ లో సిమెంటు తక్కువ మోతాదులో వినియోగిస్తున్నారు. ఇకపోతే ప్రభుత్వ నిబంధనల ప్రకారం మిక్సర్ లో 10 సిమెంట్ బస్తాలు ఏడు కంకర, మూడు ఇసుక వేయాల్సి ఉండగా అలాంటిది ఏమి పట్టించుకోకపోవడంతో పాటు ఇష్టం వచ్చిన రీతిలో ఆరు బస్తాలు సిమెంటుకు అధిక మొత్తంలో ఇసుక కంకర కలిపి రహదారి నిర్మాణం చేస్తున్నారు. కాగా గ్రామ పంచాయతీ వాటర్ ట్యాంకర్ ను సంబంధిత కాంట్రాక్టర్ ట్యాంకర్ ను సంబంధిత నిర్మాణపు పనులలో వినియోగిస్తున్నాడు. ఈ విషయమై ఫోన్ ద్వారా కాంట్రాక్టర్ ను వివరాలు అడిగితే జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం పంచాయతీ వాటర్ ట్యాంకర్ ను వినియోగిస్తున్నామని తెలపడం గమనార్హం. అదేవిధంగా నిర్మాణ పనుల వద్ద సరైన పర్యవేక్షణ లేదనేది స్పష్టంగా అర్థం అవుతుంది రహదారి నిర్మాణ పనులలో నాణ్యతగా ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోకపోతే ప్రభుత్వ ధనం దుర్వినియోగం అయ్యే అవకాశం ఉంది. పంచాయతీ వాటర్ ట్యాంకర్ వినియోగంపై ప్రత్యేక అధికారిని వివరణ కోరగా కాంట్రాక్టు పనులకు వినియోగించకూడదని తెలిపారు. పనుల నాణ్యత విషయమై పంచాయతీరాజ్ ఏఈ వాసును వివరణ అడగ్గా నాణ్యతలేని ఇసుక అక్కడ ఉన్న మాట వాస్తవమేనని అది వినియోగించరాదని భద్రాచలం ఇసుక వాడాలని తెలిపినట్టు చెప్పారు. నిబంధనలకు అనుగుణంగా కాంక్రీట్ పనులు పూర్తి చేయకపోతే బిల్లులు నిలిపివేస్తామని తెలిపారు.

## కారేపల్లి పెద్దమ్మ తల్లి ఆలయ అధ్యక్షుడిగా తురక నారాయణ

కారేపల్లి, మార్చి4, ప్రజా జ్యోతి సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో కొలువై ఉన్న పెద్దమ్మతల్లి ఆలయ కమిటీ అధ్యక్షుడిగా తురక నారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం ఆలయంలో గ్రామంలోని ప్రజల సమక్షంలో సమావేశం నిర్వహించి, నూతన ఆలయ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తురక నారాయణ, ఉపాధ్యక్షుడిగా తురక రాంబాబు, కార్యదర్శిగా గొడుగు శ్రీనివాస్, కోశాధికారిగా పేర్ని వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శిగా తురక కోటేశ్వరరావు లతో పాటు 20 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. తమను ఆలయ కమిటీగా నియమించిన గ్రామ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు తురక నారాయణ మాట్లాడుతూ ఆలయాభివృద్ధికి నాశక్తివంచన లేకుండా భక్తుల, ప్రజలందరి సమన్వయంతో నా శక్తి వంచన లేకుండా తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.



